
కనకతార

1938

0-12-0



కీ. శే. ముత్తరాజు సుబ్బారావుగారి

కచ-దేవయాని

శ్రీకృష్ణతులాభారం రచించి ప్రఖ్యాతి గడించిన కీ॥శే॥ ముత్తరాజు సుబ్బారావుగారే ఈ కచదేవయాని అను పౌరాణిక నాటకమును రచించారు. అట్టి ప్రఖ్యాతియే మమ్మీ గ్రంథమును ఆంధ్రదేశమున కందజేయ ప్రోత్సహించింది. శ్రీ ముత్తరాజు సుబ్బారావుగారి కవిత్వ పటిమ, రచనానైపుణి, సరళసూక్తులు తులాభార నాటకమువల్ల వ్యక్తమౌతున్నవి. నాటకవస్తుసముదాయమును గురించి వ్రాయటం చర్వితచర్వణం.

దేవాసురసంగ్రామం— దేవాసురులకు మైత్రి మూషికమార్జాలమైత్రి సదృశం. మృతసంజీవనీ విద్యకై బృహస్పతి కుమారుడు, రాక్షసగురువగు శుక్రుని శుశ్రూష చేశాడు. అష్టకష్టాలు అనుభవించాడు. గురువాత్సల్యం సంపాదించాడు. సమస్తజ్ఞాన కోవిదుడయ్యాడు. కాని కృతసంకల్పుడు కాలేదు. దేవహితం చేకూరలేదు. గురువునకు శిష్యవాత్సల్యం అగ్గలమయ్యింది. అసురులకది కంటకంగావుంది. గురుపుత్రి, కచుడ్ని ప్రేమించింది. రాక్షసులు చేసిన ఘాతుక కృత్యాల్నుండి రక్షించింది. మృతసంజీవనీ విద్య కచుడికి చెప్పక తప్పిందికాదు శుక్రాచార్యునికి. అదికూడా లభించింది. ప్రయాణ సన్నద్ధుడయ్యాడు. దేవయాని ప్రత్యక్షమైంది. తనహృదయం వెల్లడించింది. నిలువున నీరైపోయాడు. ఆమె గురుపుత్రికావున సోదరి వాత్సల్యమునకు అన్యప్రేమను నిరసించాడు.

వలయువారు: వెల రు 0—12—0

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

శ్రీ మీనాక్షీసహిత సుందరేశ్వరాయనమః.

కనకతార

విద్వాన్

ములుగు చంద్రమౌళిశాస్త్రిగారు

రచియించినది.



పబ్లిషర్సు

కురుకూరి సుబ్బారావు అండ్ సన్

ప్రొప్రయిటర్సు, సరస్వతీ బుక్ డిపో,

బెజవాడ.

ఏడవకూర్పు 1000 ప్రతులు

ఉషా ముద్రాక్షరశాల, తేలప్రోలు.

1938

నాటక పాత్రములు



పురుషులు

సూత్రధారుడు
వీరసేనుడు—— కనకశేఖరుని తండ్రి
ధీమంతుడు—— వీరసేనుని మంత్రి
ప్రతాపుడు—— వీరసేనుని సేనాని
రుద్రదేవుడు—— ఒక రాజు
ధీవరమంత్రి—— రుద్రదేవుని మంత్రి
కనకశేఖరుడు——
భీష్ముడు——
కంచుకి——
ప్రాశ్నికుడు—— న్యాయవాది
శోధనకుడు—— న్యాయమును విమర్శించువాడు
యాకూబ్—— కూటసాక్షి
ధనగుప్తుడు—— కోమటి
పేరుసెట్టి—— నేరమును కనిపెట్టినవాడు
రామసింగు—— విటుడు
భీమదాసు—— ఒక గృహస్థుడు
మతిమంతుడు—— రుద్రదేవుని పెద్ద మంత్రి
కొందరు పౌరులు——

స్త్రీలు

నటి——
చారుమతి—— వీరసేనుని భార్య
తారావళి—— వీరసేనుని కూతురు
రాధ—— భీమదాసుని భార్య
రదనిక—— అంతఃపుర పరిచారిక

కనకతార

ప్రథమాంకము

రదనిక—(ప్రవేశించి) నేను పుట్టిననాటనుండియు నీ వీరసేనమహారాజు గారి యంతఃపుర పరిచారికలలో బేరువడి రాణివాసములకు దగ్గరబంధువులె మన్నింపబడుచు దలలోనాలుకవలె నుంటిని. ఇప్పుడు నాకు వార్ధక్యము సంభవించుటచేతను చారుమతీ దేవికి బుట్టినింటివారు పరిచారికల నరణముగా నొసగుట చేతను మున్నువోలె నంతఃపురమునకు బ్రవేశించుటకును వీలు గలుగదయ్యె. ఎల్లకాలము గాల మొక్కరీతిగా నుండదు గదా. ఎట్టివారికిని శరీరసత్వ ముడిగినవారల యెడ బని యుండదు. కనుకనే చారుమతీదేవి నన్ను కన్నెత్తి యైనను జూడ నొల్లదు. నే నామె కే యపకార మొనరించితినో తెలి యదు. పోనీ ఆమెకు నాయందభిమానము లేకున్న నేమి? నాకు వలసినదిధనముగదా. ఏవిధంబుననైన దుష్టబుద్ధిని నా మాయలో బడవేసి వలసినంత రొక్కము నార్జింపకుందునా? ఇప్పటి వా రెందరైనను నాకాలి గోటికైనను సరియగుదురా?

చ॥ తప మొనరింపవచ్చును నిదాఘదినంబులలోన నగ్ని మ
ధ్యపదమునందు జేరి గిరినైన బ్రయత్నమునన్ దృణంబుగా

నపుడె యొసర్పగానగు సహో ధనమున్ గణియించు టేరికే
కపటము బూనినన్ వలనుగాదుగదా ధరలోన నెప్పుడున్.

అందువలననే చాల దినములనుండి యనేక కష్టములకోర్చి ధన
మార్జించు నుపాయమును నా సహాధ్యాయిగా జేసికొంటిని. నా
మాయకు లొంగనివాడెవడు? ఈ దుష్టబుద్ధి యొకలెక్కయా.
కావుననే యిపుడీ చిత్తరువు నతిజాగ్రతతో సంపాదింప వలసి
వచ్చినది. యీ యింతిపై దుష్టబుద్ధి మరులుజెంది యున్నవాడు.
దుష్టబుద్ధి యెట్టికార్యము నొనర్చినను జారుమతీదేవి మనసు
మాత్రము చలించదు. (కొంచెమాలోచించి) ఏమయిననేమి?
నాకు కావలసినది ధనముగదా. కావున దుష్టబుద్ధికొరకై
పోవలయును. (అని పరిక్రమించును)

దుష్ట—(ప్రవేశించి తనలో దలయూచుచు) ఇదియా వీరి యాలోచ
నము. గురివెంద తన నల్పెరుంగనటుల దా మొనరించు గార్య
ముల ముచ్చటింపక యహరహంబు నా పైనేరములనే వెదకు
చుందురుగా! సహస్రభానుని తేజంబు సహింపలేక డాగియుండు
దివాంధమువలె మదీయ సాహసౌదార్యంబుల కోరువక పిరికి
వారై చాటున గొణగికొన నేమిలాభము. నేనేదయేని అకా
ర్యంబు సల్పిన నాయెదుటమాట్లాడరాదో (ఆలోచించి) ఏమీ
నే జేయునది యకార్యమా? ఇక సత్కార్యము లెట్టివి? పురు
షుడై యుదయించి నందులకు లోకోత్తరకార్యంబుల నొనర్ప
కున్న నేమిలాభము? అబలలవలె అస్వతంత్రము పౌరుషవంతు
నకు దగునా?

మ॥ తన యిష్టంబగు రీతి బూని బరకాంతాసంగతిన్ జెంది సౌ
ఖ్యవికాయంబుల నొందుటో ధనముకై యన్యంబు జింతింప కే
పని నేనిన్ బచరించుటో హితుల తోడ్పాటంది యెవ్వారినై
నను జెండాడుటొయొప్పు లేనియెడ జన్మంబేటికిన్ గాల్పనే.

ఇట్టి నాగుణంబు లీయాత్మశ్లాఘాపరాయణులందు దివిటీవెట్టి వెదకి నను గనుబడునా? వారి మత్ప్రసంగంబుల దలచినకొలది నాకు రోషంబావిర్భవించుచున్నది. ఇప్పుడు వారికడ కేగితినా వారి మెట్టవేదాంతములకు నాకు శిరోవేదన గలుగకమానదు. ఆవల రసాభాసంబగు. ఇపుడచటికి బోగూడదు. మరచితి. గురాత్ముం డగు వీరసేనుడు నన్ను బాధింప బ్రతాపధీమంతుల కాజ్ఞయిడె గదా. ప్రస్తుతము రానున్న యపకారమునకు బ్రతీకార మూహింప చెద. తోడబుట్టినవాడు గదా యని యుపేక్షించి యున్నందుల కీ తుచ్ఛుడు నన్నే యంత మొందింప దలపెట్టెను.

ఉ॥ ఏవిధి సంచరింప దనకే యుపకారము గల్గుకుంగునో
యావిధి సంచరింపదగునంద్రు సుఖంబును గోరువానికిన్
గావున మచ్ఛితాసిగొని కంఠములన్ దెగవ్రేయకున్నచో
గావరమెక్కి నాకు నపకారము జేయకపోరు శాత్రవుల్.

ఆహా! వీరసేనుడు,

శా॥ నాకున్ బెద్దగదాయటంచు మదిలోనన్ నమ్మి మచ్ఛాత్రవా
నీకంబున్ దరిజేరదీసికొని గుర్వీతుల్ బ్రసంగించు నా
భూకాంతున్ బరిమార్పకున్న ఖలుడై మూర్ఖోక్తులన్నమ్మి న
న్నే కారాగృహవాసుజేయ దలపూనెన్ నేటికిన్ దుచ్ఛుడై.

తే॥ అగ్రజుండైన బితయైన నమ్మయైన
నెవ్వరైనను దమ కపకృతినొనర్ప
దలతు రవ్వారి దండింప దగుచటంచ్రు
తనకుమాలిన ధర్మంబు ధరణిగలదె.

కావున నే నేకోదరులమని యైన విచారింపక మదీయప్రాణాపాయం బునకు సమకట్టిన తదనుయాయులను వీరసేనుని వధింపవలసినదే.

మ॥ హరుడో వెన్నుడో పద్మసంభవుడో దైత్యారాతియో లేక యా
శరజన్ముండో మదీయ కోపదహనజ్వాలం బడన్బోవు భూ

వరు ధీమంతు బ్రతాపునిక్ గరుణ బ్రోవన్ గంకణంబూని నే
డరుదేరన్వలెగాక యన్యులకు సాధ్యంబౌనె నన్నోర్వగన్?

(అంతటను గలయజూచి) ఏమగి? చిత్రపటమును గొనివత్తునని చెప్పిన రదనిక యింకను నాలస్యము చేయుచున్నది. కారణ మేమై యుండును?

రద— (గుష్టుని గాంచి) మహారాజా జయము జయము.

దుష్ట— (రదనికను జూచి) రదనికా సఫలప్రయత్నము గలదానవే గదా. ఏదీ చిత్తరువు?

రద— అయ్యా! ఇదే చూడుడు. చారుమతీ దేవి సోయగ మెల్ల చిత్రించుటకు దగిన సాధనములు లేమి నేదో యొక్క రీతిని వ్రాసి తెచ్చితిని. (అని యిచ్చును)

దుష్ట— (చిత్తరువు నందుకొని సంతోషముతో) రదనికా! నీ యీ యుపకారమున కేమి ప్రతి సేయుదను? తడవు కాలమునుండి యే లావణ్యవతికై తనుధనంబులు జీర్ణింప గష్టముల నొందు చుంటినో యా వరారోహ సౌందర్యము గాన్పించి నాకు గుతూహలము గలిగించితివి. (అని చేతి కడియ మిచ్చును)

రద— (కడియ మందుకొని కన్నుల కద్దుకొనును)

దుష్ట— రదనికా! నీకా గుబ్బెత రూపము లిఖించుటకు దగిన సాధనములు దొరుకలేదా? చారుమతి కింతకన్న నెక్కుడు చక్కదనము గలదా? నిజమేకదా! అయ్యో! నా దురదృష్ట మునకు నీవేమి చేయుదువు? (ఇంచుక నిదానించి) ఓసీ నీవీచిత్త రువు వ్రాయుటెంగు నేర్చుకొంటివి? నాజీవితకాలములో నిట్టు ఛాయాపటముల వ్రాయు నీవంటివారల జూడగలనా?

రద— మహారాజా! ముది మదిదప్పిన నేను సాధనములు లేమి కక్కురితి కెటులో వ్రాసిన యీపటమునకే యింతపొగడుచుం టిరి. మా యుపాధ్యాయచే వ్రాయబడిన పటముల గాంచిన నెంత విస్మయ మొందుదురోగదా!

గుప్త— నామాట వినిపించుకొనలేదా? అట్టి నేర్పుగల మహనీయురా లెవరో చెప్పి నా కుత్సాహము గలిగింపుము. ఆమెను దగ్గిరపడగినచో నా కన్నుల బవిత్రముగా జేసికొందును!

రద— (స్వగతము) మంచి మార్గమునే త్రొక్కుచున్నాడు. వీనికి జారుమతియందు మరింత మోహము కలిగించి నా దారిద్ర్య దేవత నిప్పుడే తొలగించుకొందును. (ప్రకాశముగా) రాజా! సంగీత సాహిత్యములు స్తనములుగాగ భరత శాస్త్రమెల్ల మెల్లని నడలుగాగ దనకన్న సౌందర్యవతులు ముజ్జగంబుల లేరని పొగడబడుచుండి తదితర కళలెల్ల నవయవములుగా నుండ (చిత్తరువునుజూచుచు) నీ హృదయమును దొంగిలించిన యీ మత్తకామినియే మా యుపాధ్యాయ.

గుప్త— (ఆశ్చర్యముతో) ఏమీ చారుమతియా మీ గురువు. ఎన్న డును చెప్పవైతివేమి. ఔరా! ఆకలికి కిన్ని విద్యలు వచ్చునా? నీ వాక్యములు మృషగాఁగదా. (పటము చేతితో గనిపించుచు)

క॥ కనక మెయగు నీ గాత్రము
కనక మెయగు నెలగినాసికయు సతినెటులే
గనక నిలువాగ నేర్చెది
గనుపించవె దాని నాదు కన్నులకింకన్.

తే॥ పడతి చెక్కులు విమల దర్పణములేమొ
కలికి పల్కులు తేనియల్ జిలుకునేమొ
యింతి గుబ్బలు పుత్తడి బాతులేమొ
చెలియ కన్నులు మారుని ములుకులేమొ.

రదనికా! నాకీయెలనాగ ననుభవించు మార్గముజూపుము. నీవుపూని నచో క్షణమాత్రంబున జారుమతిని గలయగలనను నమ్మకము నాకు గలదు. నీ వాలసింపకుము.

రద— చిత్తము మీ వంటివారు పనిపెట్టుట నా సుకృతమేగదా (స్వగతము) ఈతని కా సాధ్వియందింత మోహాతిరేకము గలి

గించినది నా బుద్ధిబలమేగదా! వీడు మోసగాడు. వీని ప్రేమ యెంతవరకు నిజమో తెలిసికొని వీని ప్రేళ్ళచే వీని కన్నులనే బొడచెదను. (ప్రకాశముగా) దేవా! నా సాధ్యముకొలది ప్రయత్నము చేసెదను. తరువాత మీయదృష్టము. దైవయోగ మొండు ముఖ్యముగదా! ఆమె నిశ్చలచిత్త. కలనేని యన్య పురుషుని తలంపదు. నేననేక విధంబుల బరీక్షించితిని. నాకు గురువుగాన లొంగ లేదు. మరియునొకసారి యత్నమొనర్చెదను.

దుష్ట— రదనికా! అట్లందువేల? నీమాటలకు నా ప్రాణము నిలచునా? కొండంతయాశతో నీ పలుకు విశ్వాసముంచి యుంటినే. యీ కార్యాచరణము నీ వలనగాక మరెవ్వరి వలన గాగలదు. నీవు తలంచిన నెట్లుగాదు.

రద— అఘటనఘటనా సమర్థుడగు పరమేశ్వరుడు దలంచినఁ గాని యీ పని నెరవేరదు. నాచే నైనదిగాన పటము గొని వచ్చితిని. కఠినశిలావిగ్రహమువలె జలింపని యామె డెంద మెవ్వారు భేదింపగలరు. ఇందేమయిన నుపాయమున్న నాకు సెలవిండు. దాని ననుసరించి వీలగునంత వరకు జూచెదను.

గుప్త— (స్వగతము) ఇది గొప్ప మాంత్రికురాలు. మనస్ఫూర్తిగ దలచినచో రంభనైన రప్పింపగలదు. కాని యీనాడేటికో బీదవారివలె బల్కుచున్నది. కానిమ్ము దీని మనసు గఱగింప లేకుందునా? (ఆలోచించి) ఆ తెలిసినది. నిన్నటి సాయంతన మున నన్ను బంధింప వలయునని గదా వీరసేనాదులు దల చినది. వారు పెట్టుకొనిన గడువు నేడే! అందులకు నేను చేయదలంచిన ప్రతిక్రియ యేది? వీరకేతుని సాయంబున వారలు నన్ను బంధించు లోపలనే గడతేర్చవలయునని—వీర సేనుని బంధించి పాతాళ గృహమున నుంచుటయు దక్కిన వారల సంహరించుటయు ననునది. తరువాత నయముననో భయముననో చారుమతి నా వశము గాకపోదు. ఈ విష

యము నించుక రదనికకుజెప్పి చారుమతి నెచ్చటికిని బారి
పోకుండునట్లు దాచియుండ నియమించెదను. (ప్రకాశముగా)
రదనికా! నీ యిష్టమువచ్చినట్లు కానిమ్ము. నే చేయునదేమి.
నేనీనాడు బ్రతికి నీకు గనబడినగదా పై యాలోచనము.

రద— ఏమి యిది. క్షణములో నింత దైన్యము చెందుచున్నావు.

దుష్ట— కుమ్మరసారెలాగున గాలచక్ర మొక్కపరి దిరుగుచుండ
దైన్యముగా కేల్లుండును.

రద— ఎట్లు.

దుష్ట— ఆ॥ తమ్ముగుర్ర యనుచు దయతోడ గలనైన
బిలువకున్నగాని పేర్మిసెడక
యన్న ననుసరించు చనయాబు దీనుని
వలె జరించుచున్న వాడనుగద.

రద— అవును నిజమే.

దుష్ట— అట్టి మా యన్న దుర్మార్గులగు గొందర దుర్బోధలవలన
నన్యాయముగ దండింప దలకొన్నవాడు.

రద— (ఆతురతతో) అదెట్లు.

దుష్ట— క॥ తనకరవాలము కెరగా
నొనరింప దలంచి యుగ్రుడోయన క్రోధా
రుణిత నయనుడగుచు నా
జ్ఞనొసంగె భటునకు రదనికా ననుబట్టన్.

రద— పాపము శమించుగాక. సోదరుడనియైన గనికరము లేక
యెంతపనిజేయ సాహసించెను. నీవు చారుమతి గోరితివని
తెలియలేనుగదా. దానికి బ్రతి నీవేమి చేయదలంచితివి.

దుష్ట— చేయుటకేమి గలను. అతనిది గదా యధికారము.

రద— అట్లని తన ప్రాణముల నోల్పోదురా. ఏదేని ప్రతిక్రియసల్పి
రానున్న బాధను దప్పించుకొనవలయునుగదా.

దుష్ట— నాకేమియు దోచుటలేదు.

రద— బాగుగా నాలోచించిన నెట్లు దోచకుండును.

దుష్ట— నాకు దోచిన విషయము దెల్పెదను. విని యుక్తాయుక్తము లెరింగింపుము. "తనకుమాలిన ధర్మంబు ధరణి గలదె" అన్నట్లు ప్రతివారికిని దమ ప్రాణము రక్షించుకొనుట ప్రధానముగదా! అందువలన నన్ను బాధింప సమకట్టిన వీరసేనుని బాధించి పాతాళగృహమున నుంచుటయు దక్కినవారల జంపుటయు నాయపకారము దొలంగజేయునని యెంచితిని.

రద— అట్లు జరిగెనేని నీ శత్రువుల పన్నాగంబు వ్యర్థమగుటయ గాక మఱి ప్రాథమికోద్దేశముకూడ ఫలించుననియా నీయభిప్రాయము.

దుష్ట— అవును.

రద— బాగుగా నాలోచించితివి. కాని యిందొక సందేహము బొడము చున్నది. ఏమందువా చిరకాలమునుండియు పౌరులను తన బిడ్డలనుపోల్కి రక్షించుచుండు వీరసేన మహారాజుగారిని బాధించినవో నెల్లవారును నీయందసూయ జెందుదురు.

దుష్ట— దాన నాకు నష్టమేమి.

రద— దాన నీకు రాబోవు కష్టము చెప్పనలవిగాదు. పౌరులందరును రాజుగారి సతికష్టముననైన విడదీతురు. ఆమీద మీ యన్న గారు నీపైన నిదివరకుగల గోపమున నేగాక తనను బాధించితి వను క్రోధమున గూడ నిన్ను జంపగలడు. దానికన్న వేరు కష్టమేముండును.

దుష్ట— అట్లయిన సమిత్రంబుగా వీరసేన మహారాజును యమ లోకంబున కంపి చారుమతితోగూడ రాజ్యలక్ష్మిని పాణిగ్రహణము జేయుదును.

రద— (స్వగతము) ఓహో! యీ దురాత్ముడు ప్రాణహత్యకుగూడ వెరవకయున్నాడు. పిడెంతకయిన సాహసుడే. వీని నీ ప్రయత్నమునుండి తప్పింప జూచెదను. (ప్రకాశముగా) బాబూ లోకమునందెవ్వరైన సోదరులయెడ గౌరవభావంబు

చూపుచున్న గాని నిష్కారణముగా చంపజూతురా? పోనీ క్షత్రియు
నకు దోషంబు లేదంటువా.

ఉ॥ పౌరుషశాలియైన నరపాలకు డాజినెదిర్చి భీకరా
కారమునన్ ద్విషత్ప్రకర కాననము న్నెగగూల్చ గావలెన్
నేరక యిట్టిధిన్ గడగి నిద్రగ గూరెడివారి జంపగా
శూరులు మెత్తురే యనుచు చూచి సహించునె మేలుగల్గునే.

తే॥ ధర్మమును దాన నాల్గు పాదముల నిల్పి
జగము నేలెడి తన యగ్రజన్ము జంపె
జెనటి యగుచును ద్రోలి పాపిష్ట చిత్తుడనుచు
జనులు నిను బ్రువ్వ దిట్టరె సంతతంబు.

కావున రణంబు జేసి శత్రువుల గూల్చుట శ్రేయంబగును. రాజ్య
లక్ష్మియు నిన్ను వరించగలదు. మరియు నీయశము హరిశ్చం
ద్రాదుల యశంబును గప్పి యనిద్యమై యలరార గలదు.

దుష్ట— కీర్తియేకాని యపకీర్తియేకాని రాజ్యముండనీ పోనీ ఏది
యెట్లైనను నా కపకారము జేయదలంచిన యా దుష్టుల
జంపుటకొండె వీరసేనుని బంధించుటకొండె కావలయును. యీ
రెండు పద్ధతులందు నీ కేది హితమో తెలుపుము.

రద— ఈ రెండు తెరంగులకన్న వేరొండూహించగూడదా.

దుష్ట— ఇదిగాక దేనివలనను నా యుద్దేశ్యము ఫలించదు.

రద— అట్లయినచో కాలచక్ర మొక్కతీరున నెల్లప్పుడును నడువదు
గదా! ఏనాటి కెట్లు నీబుద్ధి మారునో నీకును దెలియదు.
అందువలన మీ యన్నగారిని పాతాళ గృహమున బంధించి
యెవ్వరికిని దెలియకుండునట్లు జేయుట మంచిది.

దుష్ట— ఇదియే మంచియుపాయము.

రద— ఈపని యితరులకు దెలియ దగినది కాదు. రహస్యముగా
జేయవలయును.

దుష్ట— అవును. నిజమే.
రద— ఇందు నీకు సాయమెవరు? మంచి సమర్థులు గావలయునే!
దుష్ట— ఈ విషయ మింతవరకు వీరకేతునితో నాలోచించియే యుంచితిని
రద— మంచిపని చేసితివి. నీపంట బండినట్లు. కాని నన్ను మాత్రము మఱువవలదు.
దుష్ట— అట్లు జరుగునని కలనైన దలంపకుము. (నిష్క్రమించును)
రద— ఎంతలో నెంత జరుగవలసి వచ్చెను? ఆహా! ఇరువుర జంపుటయు విష్ణ్వంశ సంభూతుడగు భూపాలు నధోలోకంబున బంధించుటయు సాధ్వీమతల్లిని జెరబట్టుటయునా? ఇంతువలన గలుగు పాప పుణ్యములను నేను గూడ బంచుకొన వలయునేమో! అవును. ధనముగదా యింతపని చేయించునది!

మ॥ చెడుత్రోవన్ నడిపించు సాధుజనులన్ శిక్షింపగా జేయు కా
రడవిన్ నాసముగూర్చు నిర్మలకులోద్యద్వైభవంబెల్ల నో
కడ బెట్టున్ దన ప్రాణమేని విడువంగా బుద్ధి గల్గించు నె
ప్పుడుగూడం దగ దెట్టివారికి ధనంబున్ గోరగా నిమ్మహిన్.

ఇట్లు పలుసారులు నాకు నేనే బుద్ధిచెప్పుకొనుచు మరల దీనినే గాంక్షించుచుంటిని. నా ప్రాణము ధనము ధనమనుచు నే ఎగిరి పోవునేమో! (నిష్క్రమించును)

(తరువాత వీరసేన మహారాజు ధీమంతుడు ప్రతాపుడు ప్రవేశింతురు)
వీర— అమాత్యా! నా యీ విచారసాగర మపారము గదా! దీని నెట్లు తరింపగలను?

మ॥ అరిగాపుల్ వినతాంగులై రథగజాశ్వానీకముల్ గాన్కగా
బరగింపన్ జతురబ్ధివేష్టిత మహీభాగంబు భోగంబుగా
ధరియింపంగలవాడనై యకట నింద్యంబైన కార్యంబు సో
దరుడే సల్పగ మాన్పలే కిటుల వంతం జెందుచుంటింగదా!

ధీమ — దేవా! నన్నుగూడ తమసోదరుని విషయమైన విచార మగ్ని లేకయే దహించుచున్నది. వీరసేన మహారాజుగారి తమ్ము డిట్టి యకార్యముల సల్పుచున్నాడని విని దిగంతవిశ్రాంత యశో విశాలురగు దమ కీర్తి కిట్టి కళంకము గలుగునో యని యనేక విధంబుల మంచి మార్గంబునకు దేనిగా బ్రయత్నించితిని గాని నా ప్రయాసమెల్ల బూమునకు గాలు సోకినట్లు విపరీతమగ నయ్యెను.

వీర — అవును. దుర్జన స్వభావ మట్టిదే!

చ॥ అరయ బరోపకారియగు నాతడు కృష్ణుని జేరగం దా
సిరమతి మంచి మార్గ ముపదేశముసేసిన సాధువాక్యకో
ధరణిని వేగ చెట్టునకు దద్దయు జక్కని పేరు వోసినన్
జెరకగునే స్వభావమగు చేదును వీడి యొకప్పుడేనియున్.

కావున నీ నీతియంతయు దుశ్చరిత్రుని యందు వ్యర్థ మగుటయ కాక మీదుమిక్కిలియు నాతని యకృత్యములకు బలమైనది.

తే॥ సన్నిపాతోపనిహతుడై యున్నవాని
కెలమి మృష్టాన్న మిడ వలనొక్కు గాక
యంకురమునకు నీరోసినటుల వాని
వృద్ధికిని గారణంబగునే తలంప?

నే ననేకవిధంబుల బోధించితిని గాని వినడయ్యె. నా యుపదేశమంతయు వానియెడ అరణ్యరోదనమువలె లాభకారి గాదయ్యె. ఆ దురాత్ముని కృత్యంబుల దలచిన నాహృదయము వేయివ్రక్కలగుచున్నది.

సీ॥ లాతి నాతుల గన్న నీతి యించుక లేక
బలిమి పైబడి చెరబట్టుచుండు
సన్మార్గగాముల ఛాయ మైసోకిన
దయమాలి దండింప దలచుచుండు

నెదురయ్యోనేని యీ కడుపుల నైనను
దృటికాలమునను హింసించుచుండు
బసిడి దాల్చిరయేని పసిబాలురనుగాని
విడక ప్రాణంబుల గెడపుచుండు
తే॥ నమలమగు రాజవంశంబునందు బుట్టి
సద్గుణమొకండు లేక నీచతముడగుచు
దుష్టచిత్తుడు చెనటులతోడగూడి
కులమునకు గళంకంబును గూర్చెడుగద.
తే॥ కన్న వారలకన్న నిక్కమగు ప్రేమ
బ్రోవగాదగు వారల నేవగించి
యేచుచున్నాడు పాపియై యితడు నేను
సోదరుండనుచు నుపేక్ష జూచుచుండ.

అయ్యో! పూజ్యమగు నా రాజ్యమునకు దుష్టబుద్ధి వలస గలిగిన విపత్తునకు బ్రతీకారమేమి చేయుదును.

భీమం——

ఉ॥ చేయునదేమి యీ చెనటి చేతలు రోతలుగా జెలంగి ఛీ
ఛీ యనిపించకుండునె యిసీ మన పల్కిన పల్కులన్నియున్
హేయములయ్యె వానియెడ నేగతిజూచిన మంచిత్రోవకై
పోయెడివాడుగాడతడు భూవర యేటికి జింతసేయుటల్.
తే॥ దండ్యులను గౌరవించి యదండ్యులైన
వారలను శాధలోనరించు ధారుణీశు
డపయశమునొందు నరకంబు నధివసించు
నాతని నుపేక్షజూడ న్యాయంబె జగతి.

కావున నాతని విషయమై రిత్తమాటలవలన బ్రయోజనము లేదు.

సేవకుడు—— (ప్రవేశించి) మహారాజా! జయము జయము. ధనగుప్తుడను వైశ్యశిఖామణియు మరికొందరు పౌరులును దీనవదనులై ద్వారమున దమ దర్శనమును గోరుచున్నారు.

వీరసే— (ఆదరముతో) సత్వరము ప్రవేశింప జేయుము.

(పౌరులు ధనగుప్తుడును దుఃఖముతో ప్రవేశింతురు.)

వీరసే— ధనగుప్తా! ప్రాతఃకాల చంద్రబింబమువలె నీ ముఖము వెల వెలబోవుచున్న దేల? కారణమేమి? (పౌరుల గాంచి) మీకీ తీరనిదుఃఖ మేలకల్గెను?

ధన— మహారాజ! మా కష్టము లేమని చెప్పగలము.

సీ॥ బలగర్వమున సురపఙ్క్తి జెండాడిన
శూరుడౌ తారకాసురునికన్న
వేదముల్ దొంగిలి వెసనబ్ధిడాగిన
యంధయౌ సోమకాహ్వయుని కన్న
ఇంద్రాణికై సాయమింద్రుల పై కెక్కి
యూరేగినట్టి నహుషునికన్న
జ్యేష్ఠుని వంచించి క్షితి నాక్రమించిన
కఠినాత్ముడైన పుష్కరునికన్న

తే॥ క్రుద్ధుడై పాపనిరతుడై క్రూరుడగుచు
సిరుల కాశ్రయమైన యీ పురమ్మునందు
గుప్తచిత్తుడొనర్చెడి దుండగముల
నకట వచియింప నెవ్వారికైన వశమె.

పౌరులు— మాదొరో! నీకు దండాలు సేసేమ్. మమ్ము రచ్చించాలి సామో.

మంత్రి— శాంతింపుడు శాంతింపుడు. భయపడకుడు.

ధన— (దైన్యముతో) మహారాజా! సహస్రభానుని కరంబులలో బద్ధవసమట్లు దేవర పరిపాలనంబున నెకొరింతయు నెరుంగక సుఖంబుండు మా కెల్లరకు నేటికి మీ సోదరుని వలన గలుగు బాధలు చెప్పుటకు వలనుగాకున్నవి. తానును తన మిత్రము లును మా వాణిజ్యముల సాగనీయరు. మమ్ము గాంచిన నాకొన్న శార్దూలము లట్లు పైబడి చావమోదు చుందురు.

మేమేమియేని మారాడిన మా కొంపల గాల్చుచున్నరు. అయ్యో రాజా! ఇకనైన మా కిష్టంబు లీడేర్చుము. తనభటుల కడిగిసంత రొక్కమీయలేదను రోషంబున నిద్రించు మా పద్మసేన నెత్తుకొని పోవుటయు గాక మా నేనల్లు నింటికి నిప్పంటించిరి.

వీర— అకటా పౌరుల కెట్టి యిక్కట్లు వాటిల్లెను!

పౌరులు— సామో యింక మేమీవూళ్ళో కాపురాలుండి బతుక లేము. మా గొడ్లన్ని దుష్టబుద్ధి బంటులకు బలై పోతున్నవి. మా తోటలన్నీ పాడే మా గింజలన్నీ దొంగలపాలే అయ్యో మమ్ము రచ్చించండి. ఆగ సేసే ఘనులన్నీ పాడుపనులే. ఒక నాడా ఒక పూటా ఎంతకాలమని ఓర్చుకుంటాము.

ధన— దేవ! మరియొక విన్నపమాలింపుము.

ఆ॥ కూడు నిద్దురయును గోరయయ్యె ప్రజలకు
గొట్లు గట్టివేసి కొనగవలసె
సహహా యెటులజెప్ప నాతని కృత్యముల్
గాంచి తీరవలయు గాని తండ్రి.

వీర— ధనగుప్తా! ఇకమీాద మనుజుడనియైన దలంపక లోకకంటకు డగు దుష్టబుద్ధిని శాసించి మీా వెతల బాపెదను. దుఃఖిం పకుడు.

ధన— తండ్రి! మా కష్టముల బాపి రక్షింపుడు.

పౌరులు— మమ్ము రచ్చించండి. (ధనగుప్తునితో నిష్క్రమింతురు.)

వీర— అమాత్యా వింటివిగదా దుష్టుని కృత్యములు. మన ముపే క్షించిన కొలదియు వాడు మితిమీారు చున్నాడు.

తే॥ తనచెలిమికాండ్రకు న్దానితనకుగాని
యెటులుదోచెడు నయ్యది హీనమైన
మంచి చెడుగుల గణియింప కించుకేని
యుచిత కార్యంబు గతిసల్పుచుండు నహహా!

తే॥ పేరునకు దగినట్టులు క్రూరుడగుచు
బిన్న పెద్దల నరయక పిదపవోలె
గనుబడిన వారినెల్ల నొక్కరినిగూడ
విడక బాధించుచున్నాడు నెప్పుడు నతండు.

కావున నాతని విషయ మేమంటివు.

ధీమం— దేవ! అనుట కేమున్నది.

ఉ॥ పౌరుల పాలిమిత్తివలె బాధము నే సతతంబు రోయు నా
క్రూరు నుపేక్షసేయ కిభకోటి పదాహతి మ్రగ్గ జేయుటో
వారక యుష్మదీయ కరవాలమునన్ దెగ వ్రేయుటో తగున్
మీరిన కూర్మిచే విడుతు మేని మరింత దురంత మయ్యెడిన్.

అని నేను తమతో నిన్నటి దినమున విన్నవింప వల్లెయని తమరు ప్రతాపున కాజ్ఞ యిచ్చితిరి గదా.

వీర— అవును నిజమే రాజ్యమునకు గలిగిన విపత్తునుగూర్చి వ్యగ్రమనస్కుడనగు నాకు జ్ఞాపకము లేదు. (ప్రతాపుని జూచి) ఓయీ నేడే దురాత్ముడగు నాతని బంధింపుము. తరువాత యాలోచింతము.

ప్రతాపు— చిత్తము ఏలిన వారి యాజ్ఞ.

ధీమం— దేవ! ఇప్పటికి జాల ప్రొద్దయినది. నేటితో నీ సభ చాలించుట కానతీయుడు.

వీర— అట్లే కానిమ్ము.

(అందరు నిష్క్రమింతురు)



కనకతార

ద్వితీయాంకము

చారుమతి— (ప్రవేశించి అంజలి పట్టి)

ఉ॥ నీవకదా సమస్తధరణీతలమున్ సృజియించి పిమ్మటన్
బ్రోవగనేర్చి యంతమును బొందగజేసి వెలుంగు తేజమౌ
జీవనకారణీ సకల శిష్టజనావని పావనీ యికన్
దావక పాదపద్మములెదన్ భజియించెద గాళికేశ్వరీ.

తల్లీ జగదీశ్వరీ! సకలచరాచర లోకంబుల కాధార భూతమవై చంద్రశేఖరు నర్ధాంగమలంకరించిన నీ సేవావకాశము కలిగినందులకు నేనెంతయు ధన్యురాలను. అనయంబును ద్వదీయ పాద కమలధ్యానచిత్తనగు నాకు గలనేని నీ పవిత్రనామంబు విస్మృతి గలుగునట్లు జేయక జగన్మాతవగు నీ దాసురాలిని రక్షింపుము. నిఖిల రాజశేఖరసమర్పిత దివ్యమణిభూషణాద్యుపాసన సహస్ర సంతోషిత స్వాంతుడగు వీరసేన మహీపతి కర్ధాంగినగుట నీ కృపావిశేషంబుననేకదా! తడవుకాలము పుత్రముఖ సందర్శనాభిరతిచే జింతించుచు సాటివారలలో దీనులమై చరించుమాకు బిడ్డలుదయించి సంతసముగూర్చుట నీ నామస్మరణముకతన గదా. ఈ నాటివరకెట్టులు మమ్ము గంటిరెప్పవలె గాపాడుచుంటివో యటులే యింకమీదగూడ రక్షింతువని నమ్మియున్న

దాన. ఈ నాడేలొకో నామనోహరు డింతదనుక వచ్చినట్లు గాన
రాదే. కారణమేమైయుండును. (ఆలోచించి) అవును మరచితి.
కడచినరాత్రి దుష్టబుద్ధి పద్మసేన యనుకన్నియ నెత్తుకొనిపోయె
నని ధనగుప్తుడా ఘోరకృత్యము మహారాజుగారితో విన్నవిం
చుటకై చనుచుండుసప్పుడు గాంచిన నా చెలి యిప్పుడేకదా
చెప్పినది. పాపము పద్మసేన కెట్టి యిక్కట్లు వచ్చెను.

మ॥ నిరతంబున్ ఖలమైత్రిచేత మదినింతేనిన్ విచారింపకన్
దురితంబుల్ గొనసగించుచుండు ననుజన్మున్ మంచిమార్గంబునన్
సరిజేయన్ గృషి చేసిచేసి విఫలస్వాంతంబునన్ రాజశే
ఖరు డున్నాడు కృశించుచున్ గటగటా కర్తవ్యమింకెద్దియో.

యాదవకులంబున ముసలంబువలె దుష్టబుద్ధి మాకులంబున బుట్టి
పూర్వులకీర్తిని జెరచుచున్నాడు. హావిధీ! ఎట్టి పవిత్రమగు
కులంబున నెట్టివానిని బుట్టించితివి.

చ॥ జలనిధి బాడిబాటలును జాబ్రమకరంబులలో గళంకమున్
బలె నగరాజుపై తుహినబాధమురీతి బవిత్రమైన మా
కులమునకిట్టి దుర్మతిని గూర్చి కళంకము దెచ్చిపెట్టితే
జలరుహనాభ పూర్వభవసంచిత మవ్వారికైన దప్పునే.

(ముందుకుజూచి) అదె నా జీవితేశ్వరుడు వచ్చుచున్నాడు.

తే॥ చలకుడు పరీతమగు శరచ్చంద్రబింబ
మట్టుల నలరారు విభుని యాస్యంబదేమొ
అకట నీహారకణ పరివ్యాప్తమైన
పద్మముబలె స్విన్నమై ప్రభనుడికె.

వీర— (విచారముతో ప్రవేశించును.)

చారుమతి— ప్రాణేశ్వరా! నా నమస్కారము గొనుడు.

వీర— మనోహరీ! నీకు శుభమగుగాక.

చారు— నాథా! కృష్ణపక్షపు జంద్రబింబమట్లు మీ వదనంబు తేజో
విహీనమై యున్న దేల?

వీర — (పలుకకుండును.)

చారు— (స్వగతం) కట్టా! ఎట్టి యిక్కట్టులు గల్గినను ధైర్యంబు జెడక నన్ను గాంచినంత నెంతో సంతోషంబున దరహాసము గావించు నా మనోహరుడేలొకో పిలచినను బలుకక వదనంబున తనవిచారంబును సూచించుచున్నాడు. కారణమెద్దియోకదా! (ప్రకాశముగా) నాథా పలుకవేల (అని కౌగలించుకొని)

తే॥ సాధుజనులను గాంచిన శాంతరసము
వైరిసంతతి గనుగొన్న వీరరసము
కరుణ ననుగన్నవేళ శృంగారరసము
గురియు ముఖమేల వర్షించు గరుణరసము

వీర— దేవీ! ఏమని చెప్పగలను.

క॥ అనుచరుడై యెపుడేపని
నొనరింప ననుజ్ఞజేతు నుచిత మనుచు నా
పనిజేయు బ్రతాపుడు త
మ్మునికతనన్ రూపుమాసి పోయెనుగదవే.

చారు— (స్వగతము) కటకటా! యెంత యన్యాయము సంభవించెను. తోడనీడయై చరించు చమూపతివియోగంబున వికల చిత్తుడై యున్న నా విభునిడెంద మెట్లు స్థిరపరుపగలను.

క॥ పతి కలత జెందియున్నెడ
హితమున్ బోధించి యతని కేవిధినైనన్
మతి కుదురుపడగజేయుట .
సతికిన్ ధర్మంబుగాదె జగతి గణింపన్.

కావున నీసమయమున నేరీతిగనైన నా మనోహరు నూరడిల జేయుట నాకువిధి. (ప్రకాశము) జీవితేశ్వరా! అయినదానికి విచార మొందిన నేమి ఫలము ఊరడిల్లుడు.

తే॥ పుట్టుటయు గిట్టుటయు జగంబున గలట్టి
ప్రాణులకు సహజంబగుగాన నెవ్వ

'డేపనికిజనియించు వాడాపనియె స
మాప్తి నొందించి చనుట యర్హంబుగాదె.

వీర— ఇంకేటియూరట? ఆ దుర్మార్గుని కృత్య మింతటితో సమాప్తి యయ్యెనా?

చారు— మరేమి గలదు. (అని భయమును నటించును)

వీర— (కన్నీరు విడచును)

మ॥ హితుడై చుట్టమునై గురుండయి మదీయేచ్ఛం జగంబేలి నా
స్తుతిపాత్రుండగు మంత్రిసత్తముని దేజోమూర్తి నిన్ గ్రూరుడై
శితవాలంబున దుష్టచిత్తుడు వధించెన్ మచ్ఛుభప్రాప్తమి
గతియౌనంచు నెరుంగనైతి సకలా కళ్యాణియెట్లోర్చెదన్.

చారు— (స్వగతము) ఔరా దుర్మార్గా! ఎట్టి ఘోరకార్యంబులాచరించుచుంటివిరా. 'ఇట్టి భూతహింస నిన్ను వెన్నంటి సంహరింపక విడచునా. (ప్రకాశముగా) నాథా "విపది ధైర్య మథాభ్యుదయే క్షమా" అనుమాట మీరెరుంగనిది కాదు. ధైర్యము బూనుడు. మన యదృష్ట మీనాటి కిట్లైనది. దైవయోగంబున కెవ రేమి చేయగలరు.

వీర— అవును నీవన్నది నిక్కువమే. అయినను నిష్కారణంబుగ నిట్టి యకృత్యంబులు జరుగుచుండ జూచి సహించుట కష్టముగాదా. ఇప్పుడు వారల జంపెనవాడు రేపట నన్ను మాత్రము విడచునా?

చారు— నాథా! అట్లెన్నటికిని బొసగదు. మీ నోటవచ్చు నమంగళ వాక్యములు నాకు గర్ణకఠోరములుగ నున్నవి.

వీర— దుర్మార్గుడగు నా సోదరుని కృత్యంబుల గాంచిన నా కీప్రాణంబులపై యసహ్యము గలుగుచున్నది. నా మిత్రుల నెడబాసి యీ తనువుతోనుండ నేమి ఫలము.

చారు— మనోహరా! లోకంబున నెవ్వరయిన విధివశంబున జచ్చిన వారలకై బలవంతముగ జత్తుమను వారుందురా? జీవహింస

యకార్యమని మీ రెరుంగరే.

ఆ॥ బ్రహ్మహత్యయు గో మాంసభక్షణంబు
ప్రాణిహింసయు స్వర్ణచౌర్యంబు మొదలు
గాగల యకృత్యములు నరకమున ద్రోయు
ననుచు బెద్దలు వచియింప వినగలేదె.

వీర—కాంతా! నీ వాడిన పలుకులు యథార్థములే యగుగాని సకల శత్రునాశన చతురులై మదీయరాజ్యలక్ష్మి స్థిరీకరణకార్య హేతుభూతులగు నమాత్య సేనాపతులవిడచి నేనుజీవింపగలనా? ఒక్క ప్రతాపుడే త్రుటికాలంబున త్రిలోకంబులనైన సాధింప గల నేర్పరిగదా. స్వయంవరమున సందరరాజుల బరిభవించి నీవు నన్ను వరించితివని యోర్వలేక జుట్టుముట్టిన దిగంతపాలకుల నెల్ల ఖడ్గమాత్ర సహాయుడై పారద్రోలినధీమంతుని పరాక్రమము నీవెరుగవా? ఆ ప్రేమ మంత్రి సేనానాయకులు నాకీజన్మంబున లభింపగలరా. (ఖడ్గముద్దేశించి) ఓసకలవిపక్ష పక్షి పక్ష చ్ఛేదనదక్షమగు నోకౌక్షేయకమా! నేనే పవిత్రమగు రాజవంశంబున బుట్టితినేని నీ వేపరిపంథికుల లతాల విత్రమగును వేని తీవ్రమగు నీ వాయిచేత నాకంధరము బలిగొని స్వామికార్య ధురంధరులగు ధీమంత్ర ప్రతాపులనే రాగల జన్మంబునగూడ మంత్రి చమూపతులగా నా కొనరించి సుకృతంబుగాంచుము.

(అని కత్తిచేత దలనరకుకొన బోవును.)

చారు—(కత్తినూడ బెరకికొని) అయ్యో నాథా! మీకీసాహసమేల? భూతహింస యకార్యమని యెంత వేడుకొనినను మీ మనసు స్థిరపడదేల. ఆత్మహత్యకన్న మించిన పాపము వేరొండు కలదా. మరియును—

సీ॥ అఖిలంబు నీవయుంచరసి ప్రవర్తించు
నీయదృష్టవిహీన కెవరుదిక్కు

చిరకాలమునకు గాంచిన చిన్నబిడ్డలు
కష్టముల్ పీడ మార్గంబికెద్ది
నిరతంబు భవదీయ పరిపాలనంబున
బ్రోదిచేపడి ప్రజకేదిత్రోవ
రహింపించు నీ భుజాగ్రమున దాసివమాపు
రాజ్యలక్ష్మికి వేరు రమణుడెవడు
తే॥ భూధరముగాగ జెనయులై పుట్టి క్రూర
కార్యముల కొడిగట్టుచు కలుషమతుల
శాసనము జేయు నేర్చెడి చతురుడెవడు
హితులకై ధాత్రివిడిచి నివేగు పిదప.
కావున వీరాదు ప్రాణత్యాగి ముచితముగాదు.
వీర— అయిన నీ హీనస్థితికి లోనై ఎట్లు రాజ్యమేలగలను.
చారు— కష్టునిజెండి చిరంజీవియగు కనకశేఖరుని భుజాపీఠమున
రాజ్యలక్ష్మిని నిల్పి వానప్రస్థాశ్రమమున సహోధనులగూడి
కాలము గడుపుట మంచిది.
వీర— ఇవియేగదా సాక్షీపరిపూచమునకు లక్షణములు.
(ప్రకాశముగా)
తే॥ హితవియోగంబు కితని జీవితముబాయ
దలచుచుండిన నాకు నీతులను గరపి
శాంతమునుగూర్చి తీవునా స్వాంతమిపుడు
సంతసించెను నీవెకా సతివి జగతి.
నీ నుడువులనీతి నాలసింపక పూజ్యమగు నెల్లరాజ్యమును గుమా
రున కప్పగించి యాశ్రమము జేరెదగాక.
చారు— (నిట్టూర్పు విడిచి స్వగతము) అబ్బా! యిప్పటికిగదా నేను
ధన్యురాల నయితిని.
(తరువాత కనకశేఖరుదు ప్రవేశించి)
కనక—ఆహా! అదిగోనాయనగారివదన మెంతవిచార గ్రస్తమైయున్నది.

మ. రణరంగంబున జుట్టుముట్టియు రిపువ్రాతంబు పెల్లార్చి మా
ర్గణముల్ పైబరగించుచో నయిన ధైర్యాబ్ధాని వర్తించు దా
నణుమాత్రంబును జెన్నులేక తుహినవ్యాప్తాను బింబంబటుల్
గణియింపన్ బడుచున్న దేలొకొ జగత్కళ్యాణు మోమిప్పుడన్

కులనాశకుండగు దుష్టబుద్ధి దుండగముల దలంచి నాయనగారు చింతానిమగ్నులై యున్నారని యిప్పుడేగదా మాభగిని తారావతి చెప్పిపోయినది. దుష్టబుద్ధి యకృత్యములకు సహింపలేక పౌరులు నాయనగారితో విన్నవించుకొన దుష్టశిక్షాదక్షుడగు మామకపిత తమ్ముడనియైన గనికరముంచక యా దురాత్ముని బంధింపుడని మంత్రి సేనాపతుల కాజ్ఞయిడినంత నెట్టులో దానినెరిఁగి యా క్రూరుడు నిద్రించు మంత్రిచమూపతుల జంపెనట. ఇంకనైన నా కుటిలస్వభావుని దండింపవలయును. అదే నాయనగా రమ్మగారితో నేదియో ముచ్చటించుచున్నారు. (సమీపించి) తల్లిదండ్రులారా నమస్కరించెదను.

(తండ్రినిజూచి)

తే॥ అనుజు నెడ గూర్మిచేత రాజ్యమునకెల్ల
కీడొనర్చుచు నుండినగూడ నిటుల
దమ కుపేక్షించియుండగ దగునె ప్రజల
కష్టసుఖములు మనయవిగావె తండ్రి?

వీర— [ఆశ్చర్యదైన్యములు ముఖమున నటింప] నాయనా నేనేమి చేయగలను. ఆతడు దుర్మార్గుడుగదా.

కనక— చేయుట కేమున్నది.

మ. తనయిల్లాలయినన్ సుతుండయిన మిత్రంబైన నాచార్యుడై
ననుదమ్ముండయి యుండినన్ దుదకు బ్రాణంబైన బోనాడి లో
కనికాయంబులకున్ సుఖంబు సలుపంగా యోగ్యమౌగాక నెం
దునకున్ జాలని బీదవోలె మదినెంతో చింతిలన్ గార్యమే?

చారు— ఏమీ నా బిడ్డని పౌరుషము. యోధాగ్రేసరులవోలె ధైర్యమున బల్కుచున్నాడు. రత్నాకరుని గర్భసీమ నుదయించిన చంద్రునివోలె నాహ్లాదకరుడగు వీని పల్కులకు నాకెంతయో సంతసము గల్గుచున్నది.

వీర— (చారుమతిని గాంచి) దేవీ! చూచితివా యీ కుర్రవాని సాహసాలు పదియేండ్లయిన సంపూర్ణముగ లేని నా ముద్దులొల్కు మాటలకును దుష్టబుద్ధి యొనర్చు ఘోరకృత్యములకును.

తే॥ అర్కుడుదయింప నస్తమయంబు జెంద
జలజమునకే యవస్తలు సంభవించు
నా యవస్తలు రెండొక్క యదనునందె
కాంత నా వదనంబున గానబడెడు.

(కనక శేఖరునిజూచి) నీ ధర్యమునకు సంతసించితిని. నా యిప్పటి యవస్థ వెనుక నుయ్యియు ముందు జెరువునన్నట్లున్నది.

కనక— తండ్రీ! కులనాశకుడగు వాడెవడైన నేమి యవశ్యంబు వధ్యుడేయగు. మీ కాకుర్రాని యందు మోమోట ముండెనేని నా కాజ్ఞ నిండు.

వీర— కుమారా! నీవు పసివాడవు. విశేషించి లోకజ్ఞానము లేని వాడవు. అందువలన దోచినట్టుల బల్కుచుందువు. ఇప్పుడా దుష్టుడు వధింప దగడు.

కనక— ఎందువలన.

వీర— తా జేసిన కార్యము నింద్యమైనదిగాన దాని విషయమై నేనే మైన దన్ను దండింప దలకొందునేమో యని యతడు జాగ్రతగ నుండును.

కనక— అయిన నాతని విషయమె యుపేక్షాభావమేనా?

వీర— కాదు సమయ మపేక్షించెద.

కనక— తమ చిత్తమట్లు గానిండు. నేనిక నా పనికై యరిగెద.

(అని నిష్క్రమించును.)

వీర—జీవితేశ్వరీ! నేఁడా దురాత్ముని గూర్చి విచారించుటవలన నాకు దీరని శిరోవేదన గలుగుచున్నది. కావున శయనించెద. ఇప్పటికే చాలరాత్రి యయినది. నీవును నీ శయ్యాగృహమున కరుగుము.

(శయనించును. చారుమతి నిష్క్రమించును.)

దుష్టబుద్ధి—(ప్రవేశించి) నాకు జన్మశత్రువులై యహరహంబు నాయన్నతో నా నేరముల జెప్పుచుండునా యిరువుర వీరకేతువు సామర్థ్యమున యమలోకమున కనిపితిని. ఇకమీఁద వీరసేనుని కారాగృహమున బంధించవలయు. (నలు వంకల జూచి) ఆభీతు డింకెచ్చటను గానవచ్చుటలేదు. ఒకవేళ నాయత్నమెరిగి పారిపోయి యుండడుగదా. (తల కంపించుచు) ఏమీ నాకు జిక్కక పోనేర్చునా? నామనస్సునకు గురియగువాఁడీ పదునాల్గులోకములలో నెందుదాఁగినను బ్రతుకనేర్చునే—(వెలికి వీరసేనుని గాంచి) ఓహో యిక్కడనేపడి నిద్రించుచున్నవాఁడు. నాపరిశ్రమ మూరక పోవునా? (దగ్గరకు బోయి కత్తి నెత్తి) వీని నీ తివాసి చేత బెద్ద నిద్దుర నొందింతునా? (వెనుకకుఁబోయి) కాదు కాదు. కాలచక్ర మెప్పటి కెటు దిరుగగలదో పోనీ పాపము. అగ్రజుడుకదా. విడిచిపోయెద ను నాపెకొండముల జెప్పుముండకొడుకుల జెండితినిగదా? ఇక నానేరములితని కెవరు చెప్పగలరు. (ఆలోచించి) బాగు బాగు. మంచి పనియే. వీని విడిచితినా నా కష్టమంతయు వ్యర్థమే. ఈనగాచి నక్కలపాలు జేసినట్లగును. నా మొదటి యుద్దేశ్యము చారుమతిని గూడుట కదా. అది యెట్లు సంభవింపగలదు. కావున వీరకేతువు నుడివినట్టుల జేయుటయే మంచిది.

(అని వీరసేనుని బంధించును. పిమ్మట తెర పడును)

[తెరలో] తే॥ నిలుసిలుము పోకుపోకు మో నెలత నీవు
నీకు రక్షకు డెవ్వడీ లోకమందు
నా పరిశ్రమమది చెడునా తలంప
వంటయింటి శశంబెట్లు బారగలను.

చారు— [దుఃఖముతో ప్రవేశించి] ఓ దీనరక్షకులారా! ఆర్త పోషకులారా! భూతదయాపరులారా! రక్షింపుడు. రక్షింపుడు.

ఉ. ఏనొక దీనురాల దురదృష్టవశంబున దుష్టబుద్ధికిన్
లోనయితిన్ గృపారసవిలోకనముల్ జెలువార నిప్పుడో
హా! నృపచంద్రులార! సుగుణోదధులార! మునీంద్రులార! స
న్మానముతోడ మీరలయినన్ నను దగ్గరదీసి బ్రోవరే.

తే. నగములార మహీజపన్నగములార
యక్షులార శ్రిత వన దక్షులార
క్రూరుడగు దుష్టచిత్తుని బారినుండి
కావరే మీరలైన నన్గరుణతోడ.

అక్కటా యీ మహారణ్య మధ్యంబున నాకు దిక్కెవ్వరు. ఎంత విలపించినను నన్ను రక్షించు బుణ్యాత్ము డొక్కడును గానరాడుగదా! అయ్యో యిట్టి విపత్తు కలుగునని యెన్నడైనను దలంచితినే. దైవమా! మొదలో నెంత జేసితివి. బాలచాపల్యమున నైన బరుల దుఃఖపెట్ట నెరుగనే. అట్టి నాకీ భరింపరాని వెతగల్గింప బాడియే? హా దుస్స్వప్నమా! ఎన్నడును నీ సామర్థ్యము నాకెరిగింప నిదను దొరకనందువలనకా తరిజూచి యీ పనిగావించితివి. హా మృత్యువా! నీవైన దయదలచి యీ దరిద్ర దేవతను మ్రింగివేయరాదో. నాకీ తీగని యిడుమల గల్గించిన నేమి లాభము. జగదీశ్వరీ! కాళికా! నిన్ను నేగదా నీ సేవజేసి వేడుకొనినది. అప్పుడే నాపై నేల రోషముగలిగెను?

(అని మూర్ఛపడి కొంతవడికి దెలిసి)

తే॥ నిస్సహాయుండగుచు ధరణీతలంబు
సౌఖ్యముగ నేలు నా రాజచంద్రు నకిల
బత్నినై పుట్టి యొక్క నిర్భాగ్యకతన
బడగరానట్టి కష్టముల్ బడగవలసె.

ఆహా యీ మహాటవిని సంచరించు క్రూరమృగ మేదియైనను నన్ను భక్షింగిన బాగుండునుగదా ఓ రత్నాకరా! నీవు దక్క నా యాపద దప్పింప నెవరుగలరు. నీ దరిజేరితి రక్షింపుము.

చ॥ మనుజనకాత్మజా విరహమూర్ఛితుడై యెదగుందుచుండు రా
మునకు బథంబుజూపి యశంబున్ గొనినట్టి జగన్నుతుండవో
యనఘ యనాథనై యిటుల నన్యునిబారికి జిక్కి చింతలన్
మునిగిన దీనురాల నను బ్రోవగరావదియేల నక్కటా.

రమాజనకుండవగునో మహానుభావా! నా మొరాలకించి నన్ను రక్షింపుము. జగదాధారుడగు నాదినారాయణునకు గన్యాదానము గావించిన పవిత్రమూర్తివే! మహేంద్రుని బారికిజిక్కి వెతగుందు మైనాకునిగాపాడిన యశోధనుండవే. అట్టి నీకు నన్ను రక్షింప భారమా తండ్రి!

(నిలునిలు పోకుపోకు అను వెనుకటి పద్యమును జదువుచు దుష్టబుద్ధి ప్రవేశించును)

చారు— అక్కటా దైవమా: ఇంతటనైన నన్నీ దుష్టుడు విడచునట్టులేదే.

చ. నిరతజితారియౌ ధరణినేతకు ముద్దులకాన్పుగా క్షమా
భరణకు భూమిదేవికి సపత్నిగబుట్టిన భక్తినామహే
శ్వరు చరణారవిందముల సంతతమున్ భజియించునాకు దు
ర్మరణము గల్గునట్టులుగ వ్రాసితె హావిధి ఫాలమందునన్.

[అని సముద్రమున బడబోవును

దుష్టబుద్ధి— (అడ్డమువచ్చి) ఏమే నీ గయ్యాళితనము నీ బెదరింపులకు

భీతినొందుదు ననుకొంటివా? అట్లెన్నటికిని దలంపకుము. నా మాటవినుము. (అని లేవదీయును.)

చారు—(లేచుచు)హా జగదీశ్వరీ! రక్షింపుము. రక్షింపుము.

దుష్ట—తరుణీ! ఈ వృథా కాలక్షేపముచేత నన్నాయాసము బెట్ట నేల? (అని పట్టుకొనబోవును)

చారు—(తప్పించుకొని స్వగతము) అయ్యో దైవమా! ఇంతవాఁడైన నన్ను విడువక మరియు నేమిజేయ దలంచితివి. కలనైన బర పురుషుని మోముజూడనొల్లని నాకీ భుజంగుచే బాధగలుగు నట్లు జేయనేమిటికి? (ప్రకాశముగా దుష్టబుద్ధినిజూచి) అయ్యో పరకాంతలను బలిమిని జెరబట్ట మీవంటి యుత్తమాన్వా యులకు జెల్లునా?

దుష్ట—ఓసీ! ఎంత గయ్యాళివే! పరకాంతనని పల్కినంత విడుతునా? నీ వెవతివైననేమి.

చారు—అయ్యో పరకాంతాభిరతి దోషావహమని పెద్దలు నుడువ వినవా?

సీ॥ గురుపత్నితో రతిగూడ నబ్జారికి
ఘనతరంబగు గళంకంబుగల్గె
సీతామహాదేవి జెరగొన్న రావణు
కులము నిశ్శేషమై కూలిపోయె
గౌతముపత్నిపై బ్రీతిజొదన శచీ
కాంతుని మేనరంధ్రములు బొడమె
ద్రౌపదిగూడ యత్నంబొనరించిన
సింహబలునిపేరు శేషమయ్యె
గీ। బృందతో మైత్రిగాంచి గోవిందుడహహ
యెన్నియో జన్మములు ధాత్రి నెత్తినాడు
కాన నెవ్వరికిని బరకాంత నెపుడు
కోరగారాదు కలనేని క్రూరచిత్త!

దుష్టబుద్ధి— (తనలో) ఏమీ నీవు పరకాంతవా? నీతోగలసిన నాకు దోషమా? పాపము నాసేమమునకే చెప్పుచుంటివిగా బోలు! కనుక నే యిట్లు గావించితిని. (ప్రకాశముగా) తరుణీ! నీకు దోచినటులుగ బల్కి నన్ను నమ్మించి పారిపోజూచితివి. నీవెన్ని భంగుల దప్పించుకొన యత్నించినను సాగదు. వారివారి ప్రారబ్ధమును జెందుదురుగాని యన్యకాంతల గలసినంత జెడిపోరు. ఇటువినుము.

సీ॥ మేనకా సమరతి బూనికగాజేసి
ఘనత గోల్పోయెనే గాధిపట్టి
దాశకన్యాకేళి దమిదీర నొనరించి
రహిచెడినాడె పరాశరుండు
పరమపావనియైన భాగీరథినిగూడి
చింతల నొందెనే శంతనుండు
అంబాలికా సంగమంబును గావించి
వంశంబు నిల్పడే వ్యాసమౌని

మరియు—

తే॥ మునుపెంద రెందరో మూందకర్ణి
మొదలుగా గలవారలే ముఖ్యమనుచు
నన్యకాంతల గూడిరనంగ లాతి
వారి గణియింపగా నేల వనిత యిపుడు?

కావున నీ యుపన్యాసముల విడచి నాదయకు బాత్రమవు గమ్ము. (అని దగ్గరకు బోవును)

చారు— తండ్రీ! నన్ను ముట్టరాకుము. నిగ్రహానుగ్రహాసమర్థులగు నీవు చెప్పినవార లెంతకైన జాలుదురు. వారెల్ల లోకైక మహాకార్యోద్ధరణమునకు సంచరించిరిగాని కామోద్రేకంబున గాదు. పులినిజూచి నక్క వాతవేసికొనినట్లు వారినిజూచి మన మాచరింపదగునా? నీయంతవానికి గావలయునన్న దివ్య

కాంతలనైన మించెడు బోటులు దొరకరా! అనాథనై దిక్కు లేక పిక్కటిల్లు నీశోక సాగరంబున మునిగిన నన్నేల గోరెదవు.

దుష్ట—కాంతా! ఏకులకీ యసత్యములగు ధర్మశాస్త్రముల నా మోల విప్పెదవు? ఇవియన్నియు ముదిమిచే మదిచెదరిన ఛాందసులచే గల్పింపబడినవి కాని వేరుగాదు. అట్లుగాక నిక్కవములని తలంతువా ఆ ధర్మశాస్త్ర రచయితలే పవన పర్ణాంబు భక్షులై యరణ్యములందు ముక్కు మూసికొని యనేకవిధంబులగు దపంబులు సల్పు నాముకుసలి తపసులే యెందరనో సుందరాంగులగూడి సురత డోలికల నోలలాడిరి గదా. అదేమనినచో వారు సమర్థులు మన మసమర్థుల మనియు శ్రీరంగనీతుల దిద్దెదవు నిన్నేమనవలయును.

చారు—(తనలో) అకటా యీ దుర్మార్గున కెన్ని హితోపదేశ వాక్యములు చెప్పినను బూదిబోసిన నేయివలె వ్యర్థమగు చున్నవే. ఇకేమి సేయగలను. (ప్రకాశముగా) అయ్యా నావిన్నప మాలింపుము.

ఆ ॥ ఊరు దూరమయ్యె జేరువయ్యెనుసాము
పతి నశించె దుఃఖ మతిశయించె
నిట్టి నన్ను గోర నేమిసౌఖ్యంబగు
వలయునేని తగినవారు లేరో?

దుష్ట—తరుణీ! నీకీ విరక్తి యేమిటికి? నాతోడ గలసి సకల సౌఖ్యాం బులజెందరాదా? నిష్కారణంబుగ బ్రాణమునేల హింసింప జూచెదవు. ఆనాడు మీతండ్రి చాటిన స్వయంవరమున నిన్ను గాంచినదిమొదలు నేటివరకు నీ సుందర వదనారవిందము గాంచవలయునను గుతూహలముననుంటిని. నా కష్టము వృథా చేయకు.

చారు—ఛీ దురాత్మా! ఎంతజెప్పినను వినక యవాచ్యంబులనే బల్కుచుంటివిగా. (అని కోపముతో జూచును)

దుష్ట— (ఆశ్చర్యముతో) ఓసీ! నీచురాలా! ఏమనిపల్కితివి. నీయిష్ట
ముగా నడచుకొనవలయునని యుపేక్షించిన కొలంది నన్ను
దృణమునకన్న నీచముగ బల్కుచుంటివి.

మ॥ అతివా యేటికి నాకు జెప్పెదవు నీకై మంత్రివర్యున్ జమూ
పతినిర్జంపి జగత్ప్రసిద్ధుడగు నీప్రాణేశ్వరుణ్ నేడు నీ
ర్గతిపాల్చేసితి నేమిచేయవలె నింకన్ నన్ను మోసించి యే
గతిబోనేర్తు వెవాడు దిక్కగును సౌఖ్యంబెచ్చటన్ గల్గెడున్

చారు— ఆ॥ నాకనిత్యమైన లోకంబుపైగాని
యాత్మపైనగాని యాశలేదు
వ్యర్థముగను నేడవాచ్యముల్ బలికి నన్
జంపకయ్య మున్నె చచ్చియుంటి.

నాయనా! లోకంబున మహోన్మత్తులై కన్నుగాన పరకాంతల
జెరబట్టు దుష్టుల శిక్షింపదగిన నీవంటి పుణ్యులకు వావివరుసలు
విచారింపక పతివియోగంబున వెతనొందు నాబోటి యబలల
గామింప దగునా? దేహంబు రోసి మృత్యు ముఖమున బడు
టకై వేచియున్న నావలన నీకేమి సౌఖ్యము గలుగగలదు.

దుష్టబుద్ధి— (స్వగతము) ఏమి! యీ టక్కులాడి నేనెంత సామము
చేత జెప్పినను వినకున్నది. (ప్రకాశముగా) కలికీ! ఇక నా
మాటవినుము. చెడిపోకుము. ఆసేతుహిమాచలము వరకు
దుష్టబుద్ధియని సార్థకనామడనైన నాబారినుండి నిన్ను రక్షించు
వాడు లేడు. నాకు కోపము దెప్పింపకుము.

చారు— సీ॥ నాప్రాణపదమైన క్ష్మాపాలవరుజంపి
యేపాటి యశము గడించినావొ
స్వామి హితుండైన ధీమంతు బోకార్చి
యేపాటి యశము గడించినావొ
అసమానశూరుడౌ నాప్రతాపునిగూల్చి
యేపాటి యశము గడించినావొ

శాంతస్వభావులౌ సాధుల హింసించి
యేపాటి యశము గడించినావు
గీ॥ అనదనై దిక్కు లేక యున్నట్టి నన్ను
జెండి యేపాటి యశము గడింతుగాక!
ఏమి చేయగ నేర్చెగా హీనచరిత!
చావునకు రెండుచావులు జగతి గలవె?

దుష్ట— ఓహో ఎంత వైరాగ్యముతో బల్కుచుంటివి. బ్రతుక నేర్చిన దానవే. (తనలో) ఈ కాంత నేనెంత జెప్పినను బెడచెవిని బెట్టి ప్రాణత్యాగమున కైన దెగించుచున్నది. ఇక నాకోరికసిద్ధింప దేమొ. ఇంతట దీని విడచిపోదునా. కాదు కాదు దీని బిడ్డల గూడ నరణ్యమున జంపిరమ్మని నా మిత్రుని నియోగించితిని గదా. (ప్రకాశముగా) ఓసీకులటా! చావునకై వెరవని నన్నింత డేమిచేయుననియా నీధైర్యము? ఇదిగో నాశపథము వినుము.

తే॥ నిరత మెవ్వారికై నీవు నీ మగండు
బరితపించుచు నుందురా చిరుతలైన
కన్నబిడ్డల బట్టి ఛాగముల కరణి
నరకి బలియిత్తు గాళి కీనాడె కనుము!

అప్పటికయిన నన్ను గూడ సమ్మతింపవా?

చారు— హా బిడ్డలారా! మీ కీ నిర్భాగ్యురాలి కతన నకాలమృత్యువు వాటిల్లునా? పరమేశ్వరీ! ఎంతవారి నెంత జేసితివి. (దుష్టబుద్ధిని గాంచి) తండ్రీ! ఎంత వేడినను నీకు దయరాదుగదా. కన్నుల దెరవని నాపసిపాపల నేలజంపెదవు. వారు నీ కేయపరాధము గావించిరి. నీ కపరాధ మొనర్చిన నన్ను జంపి నీ పగ తీర్చుకొన గూడదా?

తే॥ చంపితివి యొందరనో మహాసాధువులను
చాలదే నీకు పాపిష్ఠి జన్మమునకు?

మరియు నా చిన్నబిడ్డల మడియజేసి
యేమి సుకృతంబు గడియింప నెంచెదీవు?

దుష్ట— (తనలో)

తే॥ ఒక్కతరి బ్రతిమాలిన నక్కటికము
విడిచి దూరుగు రింకొక వేళయందు
తమకుదా మరుదెంతురు తరుణు లందు
కతన వారల రంజించి కలియదగును.

కావున నీకాంత చిత్తము కరగునట్లు దైన్యములో వేడుకొనుట మంచిది. (ప్రకాశముగా) కలికీ!

తే॥ అలరువిలుకాని ములుకులై యలరు నీకు
వాలుగను లను త్రాళ్ళచే వనిత! నన్ను
బంధితుని జేసి విరహాగ్ని బడగ ద్రోచి
సాధ్వినని పల్కగా నీకు తనునె యిట్లు?

తే॥ తరుణి! తావక మృదుపాద తాడనముల
కైన నోర్చెదగాని నే డంగభవుని
నిశితశరపాతములకు నే నిలువలేను
ప్రాణదానంబు చేసి పుణ్యంబు గొనుము.

పరిమళత్కుంద బంధురంబగు నీ సుందరాంగంబు దనివిదీర రద నికాసామర్థ్యంబునం జూచితిని గాని నీ తనూదేశంబు నాలింగ నంబుజేయు భాగ్యంబు లభించదయ్యె. నే గావించిన దోషం బులనెల్ల బోద్రోలి మదనపిశాచగ్రస్తశరీరుడనగు నన్ను నీమృదు వాఙ్మంత్రంబుల బవిత్రుని జేయుము. నీకై యిట్టి యకృత్యము లాచరించిన నాయందు బ్రసన్నవు గావేని వ్యర్థముగ రెంటన జెడినవాడనగుదును. (అని సమీపమునకు బోవును)

చారు— ఛీ! ఈ దేహంబుతో ఒక క్షణమైన నిలువగూడదు. ఈ దుర్మార్గుడు మాయోపాయంబులచే నన్ను మోసంబు జేయ యత్నించుచున్నవాడు. ఓ సకల లోక నిర్మాతవగు నో కాళికే

శ్వరీ! రాగల జన్మంబున గూడ తారా కనకశేఖరులనే బిడ్డలగను వీరసేనమహారాజుగారినే పతిగను నాకు దయసేయుము. నాకీ సముద్రుడే శరణముగావింపుము. (కనకతారల దలచికొని) అయ్యో బిడ్డలారా! మీ కెట్టిగతి బట్టినది? (స్వగతము) క్షణమైనను మిమ్ము విడచి యుండగలనా? అట్టి మిమ్ము విడచి నా మనోహరు గోల్పోయి మృతి నొందక మొండి కట్టెనై బ్రతికి యేమి లాభము? (సముద్రు నుద్దేశించి)

చ॥ సతతము నీ పదాబ్జముల సన్నుతి చేసెడిదాన నేని శి
క్షితసకలారియౌ నృపతిశేఖరు పట్టపుదేవినేని యే
గతినయినన్ ననున్ ధరణికాంతుని చెంతకు జేర్చి నాదు సం
తతి యగునట్టి యీ కనకతారల బ్రోవగదే సరిత్పతీ!

(అని సముద్రమున బడును)

దుష్ట— ఔరా దీనిసాహస మేమనవలయును. చూచుచుండగనే నా కన్నుగప్పి సముద్రమున బడినదే. (ఇటునటుజూచి) ఇక నాకిక్కడ బనియేమి. ఇప్పటికిగదా వీరసేనుని కుటుంబము నాశము జేసినవాడ నైతిని. ఇకమీద నెదురులేక తిరుగ వచ్చును.

(అని పోవును)

(తరువాత వీరకేతువు కనకతారలతో ప్రవేశించును)

కన—సీ॥ కటకటా యెట్టి యిక్కట్టుల గూర్చితో
పసితాపలకు బాల పండ్లనాడె
తార— అయ్యయో కరుణ రాదయ్యె నే నీమది
జెరుతకూనల కిట్టి చెడుగుసల్ప
కన— అక్కటా మాకిందు దిక్కెవ్వరగుదురో
ప్రాణముల్ నిలిపి కాపాడువారు
తార— ఆహా యిదేటిన్యాయంబో నోరెరుగని
కసుగందులను జంపగా దలంప

కన— శ్రితజనావను డను పేరు బొందినావు
తార— జగములకు సౌఖ్యములు గూర్ప జాలినావు
కన—అట్టి వేల్పువు నీకు మమ్మారసి ప్రోవ
తార—నేర్పు లేదె రమారమణీకళత్ర!

అయ్యో యీ నిర్జనారణ్యములో మాకు దిక్కెవ్వరు. హా రి హరీ! తుద కెట్టి యిక్కట్టు గలిగెను. (కనకుని జూచి)

కం॥ కలనైన నిరపరాధుల
నలమట జెందించి యెరుగ మకటా మనకీ
కలుషాత్ముడైన దుష్టుని
వలనన్ దుర్మరణమందు వ్రాసెనుగదరా.

కన— సీ॥ జనకుండు రక్షింప జాలునా చనియన్న
నతడు రంభాశ్లేష మందినాడు
తార— జనయిత్రి మాకష్ట సమితి బాపునటన్న
నామెయు నిడుమలలో మునింగె
కన— ధీమాతు డరుదెంచి తెరగు జూపునటన్న
స్వామి మార్గమున నే జనె నతండు
తార— వాహినీపతి దుష్టు వారించు ననుకొన్న
నాతడు నాక సౌఖ్యంబు జెందె
కన—తే॥ చతురుదధి వేష్టితావనీ చక్రమందు
గానరా డొక్కడేని రక్షకుడు మాకు
తార— చంపనో బ్రతికింపనో సరగ నిపుడు
క్రూరుడవో సాధువవో నీదె భారమయ్య.

(అని వీరకేతువు పదములపై బడుదురు.)

వీర— ఓరీ! నీచులారా! మీరు పిల్లలయినను మీ యుక్తిమాత్రము పెద్దది. ఇంతమాత్రమునకే యీ వీరకేతువు మిమ్ముల దయ దలంచి విడచువాడు గాడు.

గీ॥ నింద్యమే యగు లేక యనింద్యమె యగు
గల్బిషమె యగు గాక సుకృతమె యగును
వీరకేతుండు చిక్కినవారి విడక
చంపునను మాట యొకటి నిస్సంశయంబు.

కనక — (స్వగతము) ఆహా! ఏమి వీని పౌరుషము! రాచపాపలనియైన దలంపక తన ప్రతాపంబెల్ల మాయందే చూపుచున్నాడు.

తార — అయ్యా! పసి పాపలము గదా! నీ కేమి దోషము సల్పితిమి? దాయాది యగు దుష్టబుద్ధివలె నీవును మాయందేల కోపగించె దవు. అయ్యో! నీవును బిడ్డల గన్నవాడవేకదా. తలిదండ్రులు లేని యీ కూనల విడచి పుణ్యము గట్టుకొనుము.

చ॥ జననుతమార్గమున్ విడచి సౌఖ్యమె శాశ్వతమంచు నెంచి మా
జనకుని జంపి క్రూరుడయి సజ్జన గర్హితుడైన దుష్టబు
ద్ధిని గని మమ్ములజంప వెనుదీయ వదేమియొ క్రూరకార్యముల్
బనివడ జేటికయ్య పరిపంథులమో గణియించి చూడుమా.

వీర — ఓసీ! నీ మిట్ట వేదాంతములు నాముందర సాగిరావు. ఇదే నా ఖడ్గమువలన మీ శిరంబుల దెగవేసెదను. మీ యిష్టదైవం బుల దలచికొనుడు.

(అని కత్తినెత్తును. తారాకనకశేఖరులు మూర్ఛపోదురు.)

వీర — (ఆలోచించి) ఔనౌను. పాప మీ చిన్న పాపల జంపిన నేమి లాభము? యేనా డేశిశు హత్య గావించితినో యీనాడు నే నపుత్రకుడ నయితిని. అంతునను రాచ బిడ్డలు గదా! (కత్తిని వరలో బెట్టి వారల మెల్లన లేవదీసి) పిల్లలారా! మీయందు నాకు దయగలిగినది. మిమ్ములను విడచెద నెక్కడనైన పోయి బ్రతుకుడు. పొండు.

(కనక తారలు సంతోషము నభినయింతురు.)

వీర — (నిష్క్రమించును)

(వారలు కొంత దూరము నడతురు)

తార— చ॥ నడువగ రావు పాదములు నాలుక డైదడి యారిపోయె మే
న్వడకెడు స్విన్నమై ముఖము వన్నె దొఱంగె నొకింతయేని గ
న్పడదు పథంబు కన్నులకు బ్రాణము నిల్చెడినట్లు దోచ దీ
యడవి నెవారు దిక్కగుదు రయ్య కృపామతిఁ బ్రోవ దమ్ముఁడా.

అమావాస్య రాత్రియందువలె కన్నుఁ బొడచికొనినను గానరాకుండునట్లు బగటియందును గాఢాంధకారము గల్గించు నీయరణ్యంబున నెంతదూరమని నడువగలదాన. ఎటువిన్నను క్రూరమృగంబుల రొదలె. ఏదెసగాంచినను దావానలంబువోలె గోరవిదయ్యంబులే. ఏ చక్కి నడచినను వాడిమగు తుమ్మకంపలే. ముందునకు నడచుదమన్న చేతగాకున్నది. ఏమిసేయుదును.

(మెల్లగ నడచును.)

కన— ఆహా దైవమా! ఎట్టియిడుముల దెచ్చితివి. అహరహంబును స్ఫటిక శిలా నిర్మితంబులగు సౌధాంతరంబుల బరిచారికాశతంబు లాలింప గాంచన సౌధాంతరంబుల మాణిక్య డోలికల సుఖంబుగ గాలంబు గడపు మాకీ దుర్గమారణ్యము శరణముగ జేసితివా? నే నెల్లోపిక జెందినను గోమలాంగియగు మా భగిని కష్ట మోర్చునట్లు లేదు. ఎట్లైనను తప్పదు గదా. (ప్రకాశముగా) అమ్మా! సోదరీ! దుఃఖించిన నేమిలాభము. లోకంబున బుట్టిన యెట్టివారికిని గష్టంబులు గలుగుట స్వభావమే గదా! ఇంచుక సహింపుము.

సీ॥ రాజ్యంబు నెల్ల రారాజున కొప్పించి
కుంతీసుతులు వంత గుంద లేదె
దారపుత్రాదులందర గోలుపోయి పం
చము గొల్వఁడే హరిశ్చంద్ర నృపతి
కులసతి నెడబాసి ఘోరాటవులలోన
రహిఁ దుఃఖ మొందడే రాఘవుండు

ప్రచ్ఛన్నరూపంబు బడసి యీ డగుచోట
వసియింపఁడే నలవసుమతీశు
తే॥ డెవరిఫాలంబునం దజుఁడెట్లు వ్రాసె
వారి కారీతి సుఖదుఃఖ పాళిగల్గు
బ్రాజ్ఞుఁడద్దాని నెరిఁగి యెప్పటికి నెట్లు
కాఁగలదో దాని ఫలమును గాంచవలయు.

తార— తమ్ముఁడా! ఎంతని యోర్చుకొనఁగలను? సహింపరాని యీ మార్గాయాసంబునకును బ్రళయకాలమందలి యగ్ని జ్వాలవలె మండుచున్న జఠరాగ్నికి నా ప్రాణములు నిలుచునట్లు లేవు. దాహము విస్తరించుచున్నది! దోసెడు నీళ్ళు గొనివచ్చి నా ప్రాణము నిలుపుము. (అని మూర్ఛిల్లును)

కన— అయ్యో దైవమా! గారాబమున మమ్మెత్తి పెంచుచు ప్రాణంబులనెల్ల మామీఁదనె యుంచికొనిన తలిదండ్రులతో వియోగము గలిగినను మా సోదరియైనను నాకు దోడుగనుండుఁగదా యని యీ కష్టసాగరోత్తరణమున ధైర్యము గలిగి యుంటినే. ఆమెను గూడ జంపి యీ దిక్కుమాలిన నన్నేమిచేయ దలంచితివి? (నలువంకల జూచి) ఇందెక్కడను గుక్కెడు నీరుగూడ గానవచ్చుట లేదు. (ముందునకు నడచి) అదిగో అక్కడ నేదియో యొక కొలనున్నట్లున్నది. అట కరిగి సలిలంబు గొనివచ్చెదఁగాక. (అని నిష్క్రమించును)

తార— (మెల్లన లేచి కనకుని గానక) అయ్యో దురదృష్టమా! మా సోదరుని గూడ నెడబాపితివా?

(ఇటు నటు జూచి అంతను వెదకుచు)

సీ॥ కనరుగదా మీరు గగన సంచరులార
కనకునిజాడ నెక్కడను గూడ
అనదనే నాకు సాయము జేయఁగూడదో
జలదమా మీవంటి సాధువులకు

మాారాడినంత విామహిమ గోల్పడుదురా
హరిణంబులార యీా యబలతోడ
నా కష్టములజూడ నీ కైన దయరాదె
కనని యట్లుండ గాంచనమ యిపుడు
తే। అకట యేదిక్కులేక నీా యడ జేరి
బ్రతుక దలచిన మన్నోడ బాపదగునె
గహనదేవతలార యొక్కరును గూడ
దెలిసి దాచరుగద తమ్ము దెరగుమీారు.

అయ్యో దైవమా! ఈ యారణ్యమం దెక్కడనని వెదుకగలను. దాహముచే మూర్ఛపడిన నాకై నీరు దేబోయెనా? ఇప్పటికి నే మూర్ఛపడి చాలసేపైనదే. అట్లుపోయిన కనకశేఖరు నేదేని క్రూరమృగము వాతవేసికొని యుండదు గదా. ఆహా! దుర్విధీ! యెంత దిక్కుమాలినదానిఁ జేసితివి. (అని వెతకు చుబోవును.)



క న క తా ర

తృతీయాంకము

రుద్రదేవుడు— (ప్రవేశించి ముంగలకు జూచి)

సీ॥ ఏదిక్కు గాంచిన నెఱి దీర్ఘతరములై
క్షితిని బ్రాకెడి కొండశిలల పిండు
ఏమూల గనుగొన్న నించుమించుగ బర్వ
తముల మీఱెడు మదేభముల సంచు
ఏపొంక బోడగన్న బ్రోవులై చేరి యు
య్యేలలూగు మిండు కోతులమెలుంగు
ఏచాయ గాంచిన హృదయభీకరములౌ
నారావము లొనర్చు క్రూరమృగము

తే॥ లేకడన్ గన్న గానినగాకవిచయ
కలకలంబు లెచట గన్న గర్కశాఖి
పరివృతప్రదేశంబు లీ వనము నెట్లు
గడచిపోవుదు నీ సంజెకాడ నేను?

మఱియును—

చ॥ ఇను డల చక్రసంతతుల నేలి తమంబు హరించి వృద్ధుడై
తన కలుషంబు వాయగ నెదన్ గలపోసి తపోభిలాషచే
జనియె జగంబరాజకము సల్పి నృపుల్ తుద మోక్షకాములై
చనుట నిజంబటం చెరుకసల్పెడు రీతిని గంటె ధీవరా!

మంత్రీ! ధీవరా! ఈమహారణ్యమున గమ్య స్థానమునకు మార్గము గాన్పించుటలేదు. అడిగి తెలిసికొందమన్నను మనుష్యమాత్రుడొక్కడును గానరాడు. (సమాధానము గానక వెనుదిరిగి చూచి) ఏమిది? ధీవరా! ధీవర! వేటకాండ్రు దారిదప్పి విడిపోయినట్లే ధీవరుడును దారిదప్పెనా? ఔరా! ఎంతమోసము సంభవించెను? సాయంకాల మగుచున్నది. మార్గమా తెలియదు. ప్రాణముగాచికొన జేత కోలయైన లేదు. కట్టా! ఈనాడు వేట కరుగవలదని ప్రాణేశ్వరి ఎంతవేడినను వినక వచ్చినందుకు దగిన ప్రాయశ్చిత్త మైనది. అబ్బా! ఇది సముద్ర తీరము గాబోలు! ప్రొద్దు గ్రుంకు తరియైనను సహస్రభానుని కరసంతాపము మాత్రము ఉడుగలేదు.

ఉ॥ నాలుక యెండిపోయె జఠరాంబులు నిప్పుల ద్రొక్కినట్లుగా
గాలుచునుండె జెమ్మగిలె గాయము సత్వము తగ్గె క్షుత్పిపా
సాళి యతిక్రమించె దహనాహతి కోర్వగనేర్చు టెట్టు లీ
వేళ నొకండ నేను వనవీథి జరించుచు నిర్భయాంబునన్.

తే॥ సృష్టికర్త కెట్టు లిష్టమైయుండు న
ట్లవని జరుగుగాని యన్యమగునె
దైవయోగములను దప్పింప గలవారు
మూడువేళలందు జూడగలరె?

ఇక నా పట్టణమున కెన్నాళ్ళకు బోగలుగుదునో కదా. అకటా! రాజ్యలక్ష్మి!

సీ॥ సత్యహరిశ్చంద్రు సాధుబాహుద్వయ
సౌధాగ్రముల గ్రీడ సల్పినావు
నల మహారాజు నిర్మల శాసనంబున
వసియించి సుఖముల బడిసినావు
పాండవాగ్రజు ధర్మ పరిపాలనమున
నిశ్చింతతో మది సంతసించినావు

బుధకుమారుని పరిపూర్ణ గౌరవమున
కాశ్రమవై వృద్ధి నంగినావు
గీ। ఎందరో రాజవర్యు లహీనభక్తి
నహరహముసీకు సేవల నాచరింప
నలరితివి నేటికీ మృగయాకతమున
రహిదొలంగితివే నన్ను రాజ్యలక్ష్మి!
చ॥ నిరతమెవండు నీకొరకు నిశ్చలతన్ దపియించు వానిపై
యరుచినిజెంది వీడి చనెదార వివేకములేక లుబ్ధుడై
తిరిగడివాడె నీకు దగు దిట్టరియాగద రాజ్యలక్ష్మి యే
కరణిని జూడ నిట్టి కలికాలమునందున మంచియున్నదే.
ఆహా నీవాకచో నిశ్చలవై యుండవుగదా.
చ। సరసులపైన గోపము యశస్కులగన్న నసహ్యమా క్షమా
భగణులమీద భీతి శ్రితపాలకులం దనురాగశూన్య మె
వ్వరికడ నెవ్విధం బిక నివాస మొనర్చెదు రాజ్యలక్ష్మి యం
దరు బగవారలైన వసుధాతలి నిల్వగ జోటుగల్గునే.
ఏమి యీ వెర్రి! నా దురదృష్టంబునకు జింతిలక బవిత్రయగు
రాజ్యలక్ష్మిని దూరుచున్నవాడ.
సీ॥ కామమా యింక నెక్కడనైన జనరాదె
నన్విడనాడి కొన్నాళ్ళపాటు
క్రోధమా నీ యున్కికూడదా వేరుచో
పరమ నిర్భాగ్యుని పంచదక్క
లోభమా యేరీతిగా భరింపగ నేర్తు
నిన్ను నన్నెడ బాసి నిలువలేవు
మోహమా యింతేని యూహాలేదయ్యొ
నీ యభివృద్ధి మార్గంబు నరసికొనగ
గీ॥ మదమ పదపడినీకు సమ్మదముగలుగు
పదము వెనుకంగబొమ్ము మా పదము దొలగి

మత్సరమ నీకు నేదక్క మహీలోకంబు
గలుగదే చెట్టబట్టి సుఖంబు జెంద.

ఓ శత్రువులార! మీకే ఫలంబు లేని యాశ్రయంబువలన నేమి సుఖము. మృగయాభిరతిచే నేను మోసమొందినట్లు నాయందలి యనురాగముచే మీరును మోసము జెందనేల? (తల యెత్తి యాకసమువంక జూచి) ఏమి ఈ యనాత్మజ్ఞత? నన్ను బాధించు నీ యరిషట్కంబున కుపదేశము జేయుచుంటి నేల? వీనిని జయింప సామాన్యులకు వలను పడదే.

సీ॥ కామంబుచేత శంకరునంతటి మహాత్ము
డర్ధాంగమంబున నతివ జేర్చె
క్రోధంబుకతన శ్రీనాథు నంతటివాడు
తనకీయవచ్చు భూధవ్యనడంచె
లోభంబు గలిమిమై లోకేశునంతటి
వాడు సృష్టిని బక్షపాతమూనె
మోహంబునకుజిక్కి పురుహూతునంతవా
డల తపోధనుభార్య నంటుకొనియె
గీ॥ మదమునన్ గురుకులమెల్ల మాటగలిసె
మత్సరంబున నహుషుండు మహిని జెడియె
కాన నెవ్వారికైననుగాని దుష్ట
శత్రువర్గంబు గెలువంగ శక్యమగునె.

లోకంబునెల్ల వ్యాపించి తమ కెదురులేక సంచరించునట్టి యరివర్గంబు గెలువ నేనెంతవాడ? (ముందు నడచి) ఆహా విధి నెరుంగ దరముగాకుగదా.

ఉ॥ ఒక్కనిమేడపై నిలుపు నొక్కనిభూమికి నేతజేయు వే
రొక్కని గౌరవించు మరియొక్కని గూటికిలేనివానిగా
బెక్కువిధమ్ములన్ సలుపు బెప్పెపెయంచు జనంబు దూరగా
నక్కట సృష్టికర కిటు లర్హమె యూడగువారు నవ్వరే.

గీ॥ తమకు ధర్మంబె జయమని తలచి యెట్టి
కష్టములు గలిగిన సహించి కాలమునకు
గట్టుబడియుండు వారిపై కరుణలేక
సంచరించెదుగద పద్మసంభవుండు.

(తండ్రి నుద్దేశించి)

తే॥ ఎల్లవిధముల నా యభివృద్ధి కొరకె
పాటుపడునట్టి నీ దురవస్థ దలచి
నప్పుడెల్లను భరియింప నలవిగాని
కష్టమొద నీదు సుతునకు గలుగు తండ్రి!

చ॥ నను నిముసంబయేని విడనాడక నా హృదయంబె మన్కిగా
నొనరిచి కూర్మితోడ నిఖిలోపకృతు ల్బచరించునట్టి నా
వనిత విచారమున్ దలప వారని దుఃఖము గల్గుచుండు నే
మని వచియింతు నప్పతిగ నందుట కాచెలి పాప మెట్టిదో!

చ॥ నిరతము ప్రాణపంచకము నీ పయి బెట్టి సమస్త మీవెయం
చరసి చరించు నీ పితరులక్కట నీకపరాధ మేమి చే
సిరొ యిసుమంతయున్ దెలియ జెప్పకపోయితి త్వద్వియోగ మే
కరణి సహింతుమయ్య కొడుకా విధి నేమని దూరనేర్తుమో.

చ॥ కొడుకు సమర్థుడై తమకు గోరినదానినయెల్ల దెచ్చిపె
ట్టెడు గదయంచు బేర్మిమెయి టెంకిని పీడకయుంటి మిప్పుడి
ట్టిడుమల దెచ్చిపెట్టె విధి యేక్రియ దీని భరింపనేర్తు మో
బడతి యెవాడు దిక్కగునపత్యవియోగము జక్కద్రోయగన్.

అని చింతించు నా తలిదండ్రులజూచు నదృష్ట మీదీనునకు గల్గునోలేదో కదా.

తే॥ కష్టభిష్టురములకోర్చి కాయమెల్ల
జీర్ణమైననుగాని నీ సేమమునకె
పాటుబడితిగదా యిట్టి పాటుగూర్చి
కానద్రోసితె ధర్మమా కావలేక!

(ముందునుజూచి) ఏమది నీలనీరదప్రభాసన్నిభమై యుగాంత
సమయ ప్రకటితమేఘ గంభీర నిర్ఘోషమ్మున దిక్కులు బ్రద్దలగు
నట్లరచుచున్నది ఏదియేని ఘోరకమృగము కాదుగదా! (ఆలో
చించి) కాదుకాదు. అది సముద్రముగా నున్నది. అట కరిగి
యామహాత్ముని దర్శనలాభంబు జెందెదదాక. పిమ్మట యెట్లై
నను మంచిదియే. (అని నిష్క్రమించును)

రుద్ర— (ప్రవేశించి సముద్రు నుద్దేశించి)

సీ॥ ఆదివిష్ణునకు గన్యాదాన మొనరించి
వంశద్వయంబు పావనము జేసె
నాకౌన్న దేవతానీకంబునకు నమృ
తంబు నొసంగి సంతసముగూర్చె
శరణన్నమాత్ర గాత్యాయనీసోదరు
నభయంబునిచ్చి భయంబు బాపె
దాక్షాయణీభర్త కక్షయుండగు జంద్రు
నిడి సంతతంబలంకృతుని జేసె

గీ॥ నే మహామహు డతని నదీశ్వరుని ప
విత్రమగు దర్శనమున గిల్బిషమునాసి
నాకకాంతాపరీరంభణంబు జెంది
యధిక సుఖమొందడే యెవ్వడైన గాని.

ఆహా! పూర్వజన్మమున నెట్టిసుకృతము జేసిననోకదా ఈయాదో
నాథుని దర్శించు భాగ్యంబు గలుగుట. చంద్రమండలము నంటు
కొననోయన నూర్ధ్వగాములై యొకదాని వెంట నొకటి విలంబము
లేక యెగిరిపడు నీయుత్తుంగ తరంగ మాలికలగాంచిన వాని
యభిప్రాయవిశేషంబు నుడువ శక్యమా? అదిగో కొంతదవ్వున
నీ రత్నాకరేంద్రుని యభంగురమైన సాంగత్యము గోరి నేను
నేనని రభసంబున భాగీరథ్యాది సరిద్రత్నములు వచ్చిపడుచు
న్నవి. ఈ నదీసంతతికింత యుద్రేకమొంపలకో. (కొంచెమాగి)

అప్పును. తే॥ కామ్యమగుద్రవ్య మొక్కటి గానబడిన
నవని జనులెల్ల మాకు మాకనుచు మనసు
నిలుపగాలేక ముందుగ సలుపుటది స్వ
భావసిద్ధంబెయగు నబ్బపడగనేల.

ఈ ప్రపంచంబున గలుగు విచిత్రంబుల వర్ణింప నాది కవిదక్క సామాన్యులకు నేర్పుజాలునా? ఉత్తమ కులీనుడగు నీసరిత్పతి తన దర్శనంబునకై యరుదెంచిన నాకు గౌరవము జేయుటకు గాబోలు వివిధంబులగు బుప్ప సౌంభములతో నిజశీకరముల గూర్చి మలయమారుతుని బంపుచున్నవాడు. ఉన్నతుల గుణము లిట్టివేకదా. (ముందునకునడచి)

ఉ॥ పాడుగ వాసరంబుల ప్రభాయుతులై తను గొల్వవచ్చు నా
ఖండలముఖ్యనిర్జర నికాయము నిల్చెడి పట్టులేమొ యీ
రెండ తరిన్ దనర్చెడి తదీయ పదాంబుజ చిహ్నితంబులై
మెండగు స్వర్ణ రౌప్యముల మేళనమట్టులు సైకతంబులన్.

ఈ మహాత్ముని దర్శనంబు గలిగినందులకు నాకెంతయు సంతసమే గాని నామంత్రిసత్తముడగు శివదత్తుడైనను నాకు సహాయముగనున్న నీ రిప శేషము నీప్రాంతోద్యానముల గడపుదుగదా. ఐనను వెతకి చూచెదగాక (వెదకి) ఏమి! మంత్రిపుంగవుడా? ఆ!

ఆ॥ నావ్రతము ఫలించె నాజన్మ సార్థక
మయ్యె నన్ను సౌఖ్య మాశ్రయించె
నాకు శ్రేయమయ్యె నాగొలి పుణ్యంబు
మూర్తిదాల్చె నాకు మోదమెసగ.

(అని శివదత్తుని కౌగిలించుకొనును.)

శివ— మహారాజా! మీరాగా సింగంబును దరుముకొని వాయువేగంబున బోవుచుండ మీవెనువెంట వచ్చుచు మిమ్ము గలిసికొనలేక మీకై తిరిగితిరిగి యీ సముద్రప్రాంతంబున నేమైన

తమ జాడ తెలియునేమోయని భగవద్ధ్యానము జేయుచు నిట కరుదెంచితిని. నాతప్పు క్షమింపుడు. (అని పదములపై బడును.)

రుద్ర— (మంత్రిని లేవనెత్తి) ధీవరా! ఇందు నీదోషమేమి? నాతరుణీ రత్నము వలదన్న కొలది వచ్చినందులకు మనకు గడుంగడు వెతలు గల్గినను మహానుభావుడగు సింధురాజు దర్శనము గలిగిన కతన నవియెల్లను విస్మృతములయ్యె. కాని మన సైన్య మెల్ల నేమైపోయెనో తెలియదుగదా.

ధీవ— తెలియకేమి మహారాజా! సైన్యమునంతయు బురంబున కేగు నట్లు నియమించితిగదా.

రుద్ర— అవును మరచితినిగదా!

ధీవ— దేవ! సూర్యుండస్తగిరి శిఖరంబు నలంకరించెను. ఈ రాత్రి కిందు శయనించి రేపట మార్గము వెతకుచు బట్టణంబున కరుగుదుము.

రుద్ర— అట్లే కానిమ్ము. (ఇరువురు నందొకచో శయ్యగల్పించుకొని శయనింతురు)

రుద్ర— (లేచి కూర్చుండి) అమాత్యా! చూచితివా?

సీ॥ పతివియోగము సహింపగలేక వెతనొందు
బద్మినీసతి కేశపాశ మనగ
గువలయేశ్వరుడు తన్గూడవచ్చునటంచు
యామిని కైసేయు నంజనమన
తాపింఛవృక్ష సంతానావృతంబునై
గొనబారు కాటుక కొండయనగ
రమణీజన జయోత్సవము గాంచబోయెడి
మనసిజు బండి కందెనయనంగ
ఆ॥ ఖంజరీట కాలకంఠకంఠచ్ఛవి
పుంజమోయనంగ బొలుపుగాంచి

కృష్ణునపయశోధి విష్ణునిగాజేసి
యిరులుగ్రమ్మె జగతి నెల్లకడల.

ధీవ— దేవ! అటుజూడుడు.

తే॥ కువలయేశాగమన మహాత్మ్యవముచేత
గగనరమ మౌక్తికోజ్జ్వల కాలకంచు
కము దొడగెనన జలదసంక్రాంత పుష్క
రమున దారావళి దనర్చె రమ్యముగను.

రుద్ర— (ఇంచుకసే పూరకుండి దక్షిణపు దెసజూచి) మంత్రీ!

తే॥ పరిమళచ్ఛందనాచలవసుమతీజ
కుసుమ సంతానరజము గైగొనిన కతన
మందగమనుడగుచు బవమానుడదియె
సరగ వచ్చెడు మన పథశ్రమము నడప.

ఆహా మలయానిలునకు జగత్ప్రాణుడను బిరుద మొసంగిన వారెవరో యనుభవజ్ఞులే.

ధీవ— దేవ! అటుజూడుడు. విరహిణీజన మారణోద్యమమునకై బయలువెడలు పంచశరుని శ్వేతచ్ఛత్రమోయన గ్రమంబున జంద్రబింబమెట్లు ప్రకాశించుచున్నదో!

రుద్ర— అవును మేనయల్లుడగు కందర్పునకు సాయముజేయ వెడలుచున్నవాడు కాని నాకా దోషాకరునియందు గౌరవములేదు. ఏలనందువా?

సీ॥ ఆదరంబున రమ్మటంచు బిల్చినయంత
గృత్తివాసుని తలకెక్కినాడు
ఆచార్యుడై తనకన్ని విద్యలజెప్పు
గురునకు ద్రోహంబు గూర్చినాడు
సోదరుడని దయజూపుచు నుండిన
భగిని గేహము భంగ పరచినాడు

రాజీతడని తమ రాజ్యమొసంగిన
చక్రసంతతి వెతసల్పినాడు
గీ॥ క్రూరుడై యీచెనటి ;కీతిబీరకాయు
యట్టు లిల రాజ శబ్దాబు నాదినాడు
కాకయుండిన సద్గతింగాంచలేడొ
యితనిచే బాధపడనివా రెవరు చెప్పుమ.

ధీవ— అయ్యా! కువలయేశ్వరు డగు నీ రోహిణీ పతిని వృథా నిందించుట కామాతురులకు గాక మీ వంటివారికి దగునా? ఈ మహాత్ముని మూలముననగదా సకల జగంబులు సుఖంబుగ మనియుండుట.

రుద్ర— ఓయీ! శీతకరుడను మిథ్యాభిధానంబు బూని పయోముఖ విషకుంభ మల్లెల్లవారికి విశ్వాసంబు గలిగించి సంతాప మొన రించు నీశశధరునిపై నీకభిమానమేల? ఇతని దోసముగ—

తే॥ పతుల నెడబాసి వెతగుందు సతుల నబల
లని తలంపక నేచుచు నమ్మయిల్లు
గోలగాజేసి కనరాక కొట్టుచుండు
గలుషమతియగు మరుడును గలుషసుమ్ము.

మరియును.

చ॥ అలఘుచరిత్రుడైన తన యగ్రజు డస్తమయంబు జెందగా
గలుషమటంచు లోదలపకన్ జెలరేగి సదావియోగినీ
కలితమనస్కుడై చెనటి కర్జములన్ బచరించుచుండు వా
డలసు డితండు వీనియెడ నాగ్రహమందిన నాకు దోషమే.

ధీవ— (స్వగతము) ఇప్పుడీ మహారాజుగారు విరహావేశంబున లోక నాయకులగు జంద్రమన్మథుల దూరుచున్న వారు. కావున నెట్లైన వీరినీప్రసంగంబునుండి మరలించెదగాక. (ప్రకాశముగా) దేవా! నిర్మానుష్యంబు లగు దమ శాత్రవ నగరంబుల బోలి యీయరణ్యము నిశ్శబ్దముగా నున్నయది. మార్గా

యాసంబున నలసిన తామించుక మెత్తని పూసెజ్జలవలె రాలిన పండుటాకులపై నిదురింపుడు. నేనును శయనించెద.

(రుద్రిదేవు డట్లు జేయును. ధీవరుడును బవ్వళించును.)

చారుమతి— (ప్రవేశించి) ఆపల్లెవాని దయవలన మొసలి నోటికి జిక్కనను బ్రతికి దరిజేరితిని. ఇట్టిరాత్రంబున నెక్కడకని యరుగ గలను? మరియు నీకెట్టి కష్టములు గలుగ నున్నవియో! ఏమి యీ తెలివి తక్కువ? గోటదలపెట్టి రోకలి పోటునకు జడియ నేల? ఔరా! కాలమహిమ!

ప॥ నిముసమయో నన్విడువనేరక వ్యాజములేని ప్రేమ ప్రా ణమువలె నాచరించుమను నన్నరచేతులలోన బెంచు నా రమణుని బాసి యిట్టిరథి నరణ్యము పాలగుదంచు నెన్నడే ని మదిదలంచినానొ ధరణిన్ విధివ్రాత నెరుంగవచ్చునే.

(బిడ్డల దలచుకొని) అయ్యో బిడ్డలారా! మీ కెట్టి నీచపు మర ణము సంభవించెను.

సీ॥ నాముద్దు చెల్లించి నను బ్రోతురనుకొంటి
నింతలో నిట్లౌట నెరుగలేక
నాప్రోల నివసించి నాకు సౌఖ్యముగూర్తు
రనియెంచి తిటులౌట నరయలేక
నాచంక బెరిగెడి నాతపఃఫలములం
చిలనుంటి యిటులౌట దలపలేక
నాయూసజవదాటి యేయాగడము సేయ
రనియెంచి తిటులౌట గనగ లేక
గీ॥ అమ్మయని పిల్చి నన్ను మీరహరహంబు
ముదము జూపుదురనుచు నే మురియుచుంటి
నక్కటా పదియేడ్ల ప్రాయమున కపుడె
మరణ మాసన్న మగుట మీ కెరుగలేక.

చిరకాలంబునకు గాళికా వరంబున గలిగితిరని యెంతయో ప్రేమతో మిమ్ము బెంచుకొనుచుంటినే. అట్టి నాకడుపున జిచ్చు పెట్టి పోయితిరా! మీ సుందర రూపంబుల నింక నెన్నడు గాంచ గలుగుదును. మిమ్మా దుర్మార్గుడు నరకునపుడు నన్నుగూర్చి యెంత విలపించితిరోగదా. అయ్యో బిడ్డలారా! (అని యేడ్చుచు దిరుగుచుండును)

రుద్ర—(కన్నులు దెరచి చూచి) ఏమి యీధ్వని! యెవరో యేడ్చుచున్నట్లున్నదే! మావలె గ్రహచారముచాలనివా రెవరో కదా! పాపము కానిమ్ము విచారించెదగాక. (అని మెల్లనలేచి చారుమతిని గాంచి) ఈమె యెవరు? వనదేవత కాదుగదా. కాకున్న మనుష్యమాత్రు లీయరణ్యమున సంచరింపగలరా? ఆహా! ఆ చక్కదన మేమని వర్ణింపవలయును.

క స్తనములకు నురముచాలదు
కనుదోయికి మొగము కొరతగా గన్పడెడిన్
ఘనమగు నీసతి వేణికి
వెనుకటిభాగంబు తక్కువే ం ఁజుమీ.

ఏమి యీ తెరవ చక్కదనము! క్షణమాత్రమున నామనంబు లాగికొనినదే! ఇట్టి కాంతారత్నమున కీయరణ్యావాసము గలుగుటకు గారణమెద్దియో తెలిసికొనియెద. (సమీపించి)

ఉ॥ ఎవ్వరిదానవీవు నళినేక్షణ నీ కులమెద్ది దేనికై
యివ్వనిజేరితీ వెతల నెవ్వడు గల్గజేసె నాకు నీ
జవ్వనమున్ గనుంగొనగ సంతసమయ్యెడి దేవకాంతవో
ఎవ్వడదృష్టహీనుడయి యిట్టులు నిన్విడనాడె జెప్పుమా.

చారు—అయ్యా నేనొక యభాగ్యదేవతను. నా పురాకృత దోషంబున మగనిని బిడ్డలను గోలుపోయి చావునకు దూరమై కష్టములకు దోడికోడలనయి దిక్కులేక తిరుగుచుంటిని.

రుద్ర—(స్వగతము) ఈకలికి వృత్తాంతముజూడ దిక్కులేనిదిగ

దోచుచున్నది. కాన నీ కాంత నావెంటవచ్చునేమో తెలిసి కొనెదను. (ప్రకాశముగా) తరుణీ! నేనొక రాకుమారుడ. నామంత్రియు నేనును మృగయాకుతూహలంబున నరుదెంచి ప్రొద్దుగ్రుంకుకతన నిందు విశ్రమించితిమి. నీవిట్టి యరణ్యములవెతల గుడువ నేటికి? నన్ను జెట్టవట్టి పట్టమహిషి వగుదువు నావెంటరమ్ము. మనుష్యలోకంబున బుట్టిన ప్రతివారికిని సౌఖ్యమనునది ప్రధానకామ్యముగదా.

చారుమతి— (స్వగతము) ఎక్కడ జూచినను నశ్రావ్యంబులగు నీదుర్వాక్యంబులె వినబడుచున్నవి. ఎంతకాలమని యీ దరిలేని శోకసాగరంబు నీదగలుగుదును. ఛీ యీ యాడుపుట్టుకకన్న వ్యర్థమగు జన్మ వేరొకటి లేదుగదా.

చ॥ చక్కదనంబెయున్న రభసంబున దుష్టభుజంగులెల్లరున్
బెక్కువిధంబులన్ వెతల బెట్టుచునుంద్రు కురూపయైనచో
నక్కట భర్తయెల్లక యహర్నిశముల్ విసుగొందుచుండు నిం
కెక్కడిసౌఖ్య మేటిబ్రతు కెక్కడివైభవ మాడువారికిన్?

(ప్రకాశముగా) అయ్యా॥ మీవంటి మహారాజులకు బరకాంతల గోరదగునా? దుష్టశిక్షణయు శిష్టరక్షణయు జేయదగినమీరిట్టి కార్యములకు దలకొన్నచో లోకంబు నిలువగలదా? జగంబునకు దండ్రులగు మీకుబిడ్డనుగదా! అట్టి నన్నుగోరిన పాపంబుగాదే!

రుద్ర— కాంతా! నా మనోధనంబు దొంగిలించిన నిన్ను గలసిన దోషంబు గలుగునా? అట్లు తలపోయకుము. వ్యర్థముగ నీసోయగము నెందులకు బాడుచేసెదవు? నాపాణిగ్రహణంబు సల్పితివేని నీకు స్వర్గమునకన్న నెక్కుడు సుఖముగూర్తును. నిన్ను గాంచినప్పటినుండియు మదను డదనని పదనగు తూపులచే నాయెద నొప్పించుచున్నవాడు. నీవాలసించితివేని నాప్రాణంబులు నిలువవు. ప్రాణరక్షణమునకన్న ముఖ్యమగు కార్యం బొండుగలదా? (అని పట్టుకొనబోవును.)

చారు— ఓరీ! దుర్మార్గుడా! నన్ను ముట్టరాకుము. రాజ్యమదముచే గన్నుగానక చెడిపోదలంపకుము. (కాళికాదేవి నుద్దేశించి) ఓ భగవతీ జగజ్జననీ! కలలోనైనను నీధ్యానము విడవనేని నేను సాధ్వినని నీకు నమ్మకముండునేని యీ దురాచారుని సంహరించి నీ దాసిని రక్షింపుము. (రుద్రదేవు డొకబాణము దగిలి నేలగూలును. చారుమతి ఆశ్చర్యమున జూచుచుండును)

భీమదాసు— (ప్రవేశించి) అమ్మా! సాధ్వీమణీ! దిక్కులేక యీకానన మున నొంటి దిరుగ నేటికి? నీవు జూడ కష్టముల కోర్చుదానవు గావు. నేను కాళికాదేవికి భక్తుడగాన నీకు బుత్రునివాటివాడ నగుదును. నాకు సంతానములేదు. బిడ్డలట్లు నిన్ను బెంచెద. మాయింటికిరమ్మా.

చారు— తండ్రీ! నీవుచెప్పు మాటలలో యధార్థ మెంతయో నాకు నమ్మకము గలుగలేదు. నన్ను కష్టపెట్టినను సుఖపెట్టినను శాస్త్ర దూష్యములు గాని కార్యములకు నియోగించనట్లు ప్రమాణము జేసితివేని మీయింటికి రాగలను.

భీమ— తల్లీ! నీకనుమానమేల? నా కులదైవంబగు కాళికాదేవిసాక్షిగ శాస్త్రదూష్యములగు గార్యముల నిన్ను నియోగించను రమ్మా.

చారు— (ధైర్యముతో) తండ్రీ! దారిదీయుము.

భీమ— ఇటుఇటు. (ఇరువురు నిష్క్రమింతురు)

కనకశేఖరుడు— (ప్రవేశించి) అయ్యో యీమహారణ్యమున నా సోదరి నెక్కడనని వెదుకగలను. ముందునకు బోవుదమన్న మార్గముగూడ గానవచ్చుట లేదు. ఆహా! వనదేవతలారా! మీరైనను మాతారావళి జూపగూడదా? పరస్పరము గలిసికొని మిట్టమధ్యాహ్నమందైనను జీకటి గలిగించు విశాలములగు దరుశాఖలు దట్టముగా నల్లుకొనిన గచ్చపొదలలో గుఱ్ఱున బుసపెట్టి నిద్రించు క్రూరసత్వంబులును కుబుసంబుల విడచి పడగలనెత్తి యాడు కాలసర్పంబులును నా ధైర్యంబునకు

గౌరత గల్గించి యడుగుడీసి యడుగు బెట్టుటకును సాహసింప నీయకున్నవి. సోదరీ! నీకాపాపిష్టి దాహామేల కలుగవలయును.

ఉ॥ దప్పియటంచు మూర్ఛపడి దల్లడమందుచు నున్న గాంచలే
కిప్పుడె నీరు గైకొని యహీనగతిన్ జనుదెంతు నంచు నే
నప్పగిదిన్ జనంగ నెవడైనను దుష్టుని లెంక వచ్చి మా
యప్పనుబట్టి చంపకుగదా విపినంబున బాపచిత్తుడై.

సీ॥ జనియించినది మొదల్ జనయిత్రి చెంతల
నల్లారు ముద్దుగ నాడినాము
అహరహం బొక చోట నాటపాటలలోన
నెడపక కలసి వర్తించినాము
జనకుండు పరలోకమున కేగినపుడైన
యొకరనొక్కరు బాయకుండినాము
అమ్మను జెరవట్టి యతడు బాధింపంగ
గనులార నొకటిగా కాంచినాము
గీ॥ తుదకు వధియింపుడనుచు నా దుష్టుడనుప
భటుని కృపచేత బక్కాన బ్రతుకదలచి
వచ్చితిమి నేటికెడబాయ వలసివచ్చె
గటకటా సోదరీ యెందు గాంతు నిన్ను.

(ముందునకు చూచి) అయ్యో! ఏమిది? దేవదానవు లమృతము మథించునెడ సాగరంబున బడగాసలంబుబోలె నరణ్యంబు నెల్ల గాల్చుచు దవానలంబు నా కెదురుగ వచ్చుచున్నది. హా కాళికా! నన్ని మంటలో గలిపి బూడిద చేయదలచితివా? ఇక నాకు దెర వేది? నన్ను రక్షించువారెవరు?

చ॥ జనకుని చావువింటి పెలుచన్ దురితాత్ముని బారిజిక్కి హా
యని విలపించు నాజనని యంగదకోర్చితి దోడునీడయై
యనయము నాకుదిక్కయిన యట్టి మదగ్రజ గోలుపోతి నీ
తనువిక దాల్చి యేమి సుకృతంబగు కార్యము సేయనేర్తునో?

(ముక్కుపై వ్రేలిడుకొని) ఔరా! వీరసేనమహారాజుగారి వంశ మింతటితో నంతరించును గాబోలు. విధికృతమునకు వేరు జరుగదుగదా. యిట్టి యిక్కట్టుల జెంది మోడికట్టెవలె బ్రతికి నేనే రాజ్యమేలగలను. ఛీ యీపాడుబ్రతుకుకన్న జచ్చుటయేమేలు. ఓ సర్వపావనా! స్వాహావల్లభా! ఈ నిర్భాగ్యుడగు కనకశేఖరుని నీయందు లీనముజేసి పుణ్యము కట్టుకొనుము.

తే॥ సతము తావకభజనాభిరతి జరించు
నారలకు సౌఖ్యమొసగి రంభారతంబు
నొసగువాడవు నీవు నన్నుచితరీతి
సరగ నాకంబు జేర్పుమో జాతవేద!

(అని యగ్నిలో బడబోవును) తెరలో —

తే॥ వ్యర్థముగ నేల నీతనుత్యాగమునకు
సాహసించెదు వలవదు సకలశుభము
లమరు శాంతింపుమయ్య కష్టములె శాశ్వ
తములుగా గలవే ధరాతలమునందు.

కన— (ఆలకించి ఆశ్చర్యముతో) ఈపలుకు లిట్టి నిర్జనారణ్యంబున వెలువడ గారణమేమి? (ఆకసమువంక జూచి) భగవతియగు నశరీరవాణిగాబోలు వారించుచున్నది. ఇట్టి దురంత చింతాసాగరంబున గొట్టుకొనిపోవు నా కెట్టిశుభము గలుగగలదు? తండ్రియా దుష్టబుద్ధివలన దేహంబువాసెను. తల్లియా గొప్ప విపత్తున మునిగెను. భగినియా యిక్కాన నేమృగము వాతనో పడి మరణించి యుండనోపు. రాజ్యమా శత్రువుల పాలయ్యెను. ఇంకెక్కడిసుఖము! ఏమిచేయుదును? చేయునదేమున్నది. అన్నిటిని సహించియుండుటయే. ఇప్పటికి దవానలము చల్లారినది. నాసామర్థ్యము కొలది వెతకిచూచెదగాక.

(అని నిష్క్రమించును.)

కనకతార

చతుర్థాంకము

కనకశేఖరుడు— (ప్రవేశించి)

చ॥ కనుగొన నేర్చువారలకు గన్పడు జక్కనిరూపుతోడ నెం
దునఁగొరగాని యజ్ఞులకు దోచఁడొకించుకయున్ గుణాత్ముడై
తనరియు దద్విహీనుడయి తర్కమునన్ బొడగట్టు నెవ్వఁడా
యనఘుని నిర్వికారుని మహాత్ముని నాత్మ నమస్కరించెదన్.

మ॥ తనకాధ్యాత్మిక విద్యయే సకల తత్త్వజ్ఞానమున్ గూర్ప నెం
గానకీ సౌఖ్యము లేటికీతనువు సద్యోజాతమై యుత్తరం
బున నాశంబగుగాదె లోకమనుచున్ మోహంబు జెండాడె నే
మనుజశ్రేష్ఠుడు మామకీనపిత యస్మత్కార్యముస్గూర్చెడున్.

ఆహా! సకలంబు నిశ్చలంబును నిర్మలంబునై కానవచ్చుచున్నది. గర్జితము కాదని యెతలచెదను. సహస్ర కిరణంబులతో దమో భంగముగావించు కర్మసాక్షిని దివాంధముదూరిన నేమి భూషించిన నేమి? ఐనను నడుమ నంధకారము తలయెత్తుచునే యున్నది. దాన నష్టము లేదు. ఎవ్వడైనను మల్లెకు నీరుబోయునుగాని పల్లేరునకు బోయడుగదా. ఇది రాత్రియా పగలా? ఏదియునుగాదు. ఇది యొక మాయ. కలగాదుగదా. ఇది జాగ్రదవస్థయే. దుష్టబుద్ధి కతన మా తలిదండ్రు లంత నొందుటయు వేటమూలమున రుద్రదేవు డడవికి బోయి యందకారణంబుగ జచ్చుటయు

నొక మహాకార్యోద్ధరణమునకే. నేడొకదవాలనంబున బడ బోవునపుడు భగవతియగు నశరీరవాణి వారించెగదా. అంగుల కిపుడీ పౌరులచే నియమింపబడిన యేనుగు నా మెడలో హార మువేయుటయే ఫలము. దానగదా నాకీపట్టణమాతయు స్వాధీనమగుటయు సంభవించినది. కాని నాకు మనోవ్యధ మాత్రము హెచ్చుచున్నది. పలుమన తలిదండ్రులు గానవత్తురను కోరిక యీజన్మమున ఫలించదనుట నిక్కువమే. భగినియైన బ్రతికియున్నదో లేదో భటులబంపి వెదకించెద.

తే॥ ఉచితమగు బ్రతిక్రియ నల్పి యొనరినట్టి
కష్టముల దీర్చికొనవలె గాక రిత్త
వంత గుందగనేల శాశ్వతము లగునె
యరయ సుఖదుఃఖము లెవారికైన గాని?

కావున సత్వరము సోదరి నన్వేషించుచుటకై యత్నించెదగాక.

(నిష్క్రమించును)

తార— (ప్రవేశించి) అయ్యో! దైవమా! ఇక నాకు దిక్కెవరు? కొండలందును గుహాలందును వనములందును వెదకితిని. మా కనక శేఖరు డెందును గానరాడు. ఏమిచేయుదును.

మ॥ అకటా దాహాము దాహామంచపుడు నీనారీతి మూర్ఛిల్లగా
నికటక్షోణికి నీటికై యరగి యెంతే గష్టమున్ జౌదితో
కకుబంతంబుల నన్ను గానకయ దుఃఖంబూవ యేరీతి బ్రసు
క్కక ప్రాణంబులతోడ నుంటివొ యెరుంగన్ రాదురా తమ్ముడా.

ఉ॥ పుట్టిన దాదిగా గలసి పుణ్యమొ పాపమొ చేసినార మె
వ్వట్టునకైనగాని యెడబాయక యెక్కటిగా మెలంగి నా
మట్టియవస్థలన్ గుడుచు నమ్మనుగాంచి సహించి నేటికే
నట్టడవిన్ బురాకృతమునన్ విడిపోయితిమయ్య సోదరా!

ధీవ— (ప్రవేశించి) ఎవరువారు!

తార— అయ్యో! నేనొక నిర్భాగ్యురాలు.

జీవ— నీవీ యడవి కేలవచ్చితివి? నీతలిదండ్రు లెవరు?

తార— అయ్యా! నాకథయాతయు నొక పురాణమున కన్న పెద్దది. కావున నిదానముగ జెప్పెద. నాకు గొంచెము ప్రసాదము బెట్టి నాప్రాణములు నిలుపుము.

జీవ— అమ్మా నావెంట రమ్ము. మాగ్రామము కొలది దూరముననే కలదు. అందు నీకు శుభము చేకూరగలదు. (నిష్క్రమింతురు)

రామసింగు— (ప్రవేశించి)

చ॥ చిలుకలు గోరువంకలును జెన్నగు గోయిల లంచపిండులున్
గొలువ వియోగులన్ వెతలగుందెడునట్టులు జేయగోరి యా
మలయసమీరు వెంటగొని మక్కువ వచ్చుచునున్నవాడు పూ
విలుతుడు నేడు నాకిట బ్రవేశముకూడదు కష్టమయ్యెడున్.

కావున మరలిపోయెదగాక! (పోబోయి) మరచితిని. నాప్రియతమయగు రాధ నన్నుద్యానవనమున నుండుమనికదా కోరినది. పాపమా తరుణికి నాతోగూడ నిందలి వసంతశోభ నీక్షింపవలయునని యెంత వేడుకగానున్నదో! నేనా యబల ప్రార్థన నేల ద్రోసివేయవలయును? నేనొక్కడనైన గదా మదనునకు భయమొందవలయును. క్షణములో నారాధ రానేవచ్చును. ఇక సందేహ మెందులకు. (ఉద్యానవనమున బ్రవేశించి పరిక్రమించి చూచి) చిగిరించిన గున్నమావులును ఫలభార వినమ్రములై యున్నతులగుణము లిట్టివని తెల్పు నీపసలును మృగాప్తులై మనోహరములగు నీకదళీ తరువులును విశాలములగు నీకొలకులదరి యిసుకతిన్నెలును నాజీవితము నానోముపంట నా బంగరుబొమ్మ నారత్నభాండమగు నాముద్దుల రాధను తలంపునకు దెచ్చుచున్నవి. (త్రోవకై వీక్షించి) క్షణములో వత్తుననిగదా నాతో జెప్పినది. ఇంతయాలస్యము జేయుటకు గారణమేమైయుండును? (అని చూచుచుండును)

రాధ— (విచారముతో ప్రవేశించును)

రామ— (చూచి) నాజీవితమా! వచ్చితివా రమ్ము. (అని కౌగలించు కొని) సఖీ యింత యాలస్యమునకీ దాసుడోర్వగలడా?

రాధ— (పలుకకుండును)

రామ— (రాధ ముఖమెత్తి) కాంతా పలుకవేమి? నీకు విచారమేల?

గీ॥ శరదమల చంద్రబింబంబు సరణినలరు
నీ ముఖంబదియేలకో నీరజాక్షి
మంచులోనున్న పద్మంబుమాడ్కి చెన్ను
దొరగి యున్నది నాకిపు డెరుక పరపు.

రాధ— (కన్నీళ్ళు విడచి) నాధా! యేమని చెప్పుదును?

రామ— తరుణీ! నాయండనుండిన నీకు గొరతయేమి.

రాధ— ప్రతీకార శూన్యమగు నా పరాభవము మీకు దెలిపిన నేమి ఫలము?

రామ— ఫలములేకేమి చెప్పుము.

రాధ— (తనలో నాలోచించుకొని) ఈ పన్నుగడ బన్నెదను! (ప్రకా శముగా) మీతోగలసి యీ నూతన వసంతశోభ నీక్షింపవల యునని వేడుకపడి మిమ్ముంటకంపి యనుక్షణమే వచ్చుటకై యలంకరించుకొనుచుండ మృత్యుదేవతవలె మా యింటనున్న దాసి నన్ను గాంచినది.

రామ—ఆదాసి చూచిననేమి. దానివలన భయముశంకింప నవసరము లేదే. అది యిట్టి విషయములలో బని గల్గించుకొనదు. నేనెరుగుదును.

రాధ— అయ్యో! మీరు దానిని గౌరవింతురేల? ఆదుష్టదాసవలననే యింతమూడినది.

రామ— (కోపముతో) ఆఁ! నిన్నేమయిన నాటంకము జేసెనా?

రాధ— అట్లయిన బాగుగనే యుండును.

రామ— అటుగాక మరేమి చేసెను?

రాధ— అప్పుడే యన్యగ్రామమునుండి వచ్చుచున్న నాపతి కెదురేగి మన రహస్యమంతయు బూస గ్రుచ్చినట్లు చెప్పినది.

రామ— ఏమీ యింతపని జేసినదిగా! (కోపముతో) ఇప్పుడేపోయి యాదుష్టదాసిని సంహరించి వచ్చెద. (అనిపోబోవును.)

రాధ— (చేయిబట్టుకొని) మనోహరా! తీవ్రపడకుడు. జరిగిన కథ నెఱ్ఱ వినుడు.

రామ— తరువాత—

రాధ— నన్ను మ్రింగునంతటి రోషము గల్గినను లోలోన నణచుకొని నన్నొక యంధకార బంధురమైన గృహములో బంధించినాడు.

రామ—అబ్బా! ఆ దుష్టురాలివలన నెంతకష్టమొందితివి.

రాధ— నేనప్పుడందలి గవాక్షమును బగుల గొట్టుకొని యెవ్వరికంట బడకుండ ప్రాణము లరచేత బెట్టుకొని వచ్చితిని.

రామ— (విచారముతో) సరే ప్రస్తుతము చేయదగిన కార్యమేమి?

రాధ— మీకు దెలియదా?

రామ—అట్లుగాకు చెప్పుము. ప్రియా! (అని వెన్ను జరచును.)

రాధ— క్షణక్షణమునకు జెప్పుచుండ వలయునా?

రామ— నీ పలుకులు నాకు స్పష్టముగా దెలియుటలేదు. చెప్పుము.

రాధ— ఆనాటి సాయంతనమున జెప్పినది మరచితిరా?

రామ— (స్మృతినభినయించి) జ్ఞప్తికి రాలేదు.

రాధ— (చెవిలో నేదియో జెప్పును.)

రామ— తప్పక చేయవలసినదే.

రాధ— నాకు జేసిన పరాభవమున కదియే ప్రతీకారము.

రామ— అయిన నీవరిగి నాకై వేచియుండుము.

రాధ— (నిష్క్రమించును.)

రామ— (తనలో) అయ్యో యీతరుణి యెట్టి కార్యము నామీద బెట్టినది. పాపములకెల్ల భైరవుడ నైతినే. ఇదివర కెన్నియో

నార్లు నాకీపనిబెట్ట వారించితినిగాని నేటికి తప్పక చేయవలసి వచ్చెను.

చ॥ తనకు బరోపకారమె సతంబొక కర్జముగాగ జేయుచున్
దనరెడివాడు దుష్టులు వృథా తను దూరినగాని పల్కకన్
జనియెడి శాంతమూర్తి పరుషంబుల బల్కుటెరుంగనట్టి వా
డనఘుడు భీమదాసెటుల నాతని జంపగనేర్తు రాధకై.

ఆహా ఈ దృశ్యప్రపంచమునందు

చ॥ కలుషమె యానుగాక జనకంటక మయ్యెడుగాక దల్లిదం
డ్రులు తలవంపునన్ దనపరోక్షమునందె చరిత్రుగాక ని
చ్చలు తమ భర్తనేనియును జంపుటకు న్వెనుదీయ రాత్మలో
వలచి భుజంగులన్ గలసి వర్తిలు కాంతలు పెక్కుభంగులన్.

ఎట్లయిన నేను తప్పక జేయవలసివచ్చినప్పు డీయనర్థక విచారము లెందుకు? ఇది లోకవిరుద్ధము గాదుకదా.

చ॥ కులమున కప్రతిష్ట యొనగూడిన గాని తదీయ బాంధవుల్
చులకనజేసి యాతనిని జూచినగాని నృపాలు డాత్మలో
నలగినగాని మారుని సితాంబకపాళికి జిక్కి స్రుక్కి తా
గలసిన పూవుబోడియెడ గౌరవ ముండకపో దెవానికిన్.

కావున నవశ్యము రాధకై నా నియోగమును నెరవేర్చవలసినదే. (అని నిష్క్రమించును)

4వ రంగము అంతర్భవనసమీపము.

భీమదాసు— (ప్రవేశించి) పాపమా సాధ్వీమణి మాయింటఁబ్రవేశించినది మొదలు నాయందు బితృభావమున నాయాన జవదాటక ప్రవర్తించుచున్నది. నేనును నామెయందు విశేషముగ దయగలిగియేయున్నాను. కాని నాభార్యమాత్ర మీదాసి మనయింట నెందుకు? కరువుకాలముగదా. రాబడి తగ్గినప్పు డిత

రుల భరించుట కష్టతరమని నాకప్పుడప్పుడు బోధించుటయు గాక నాదీనురాలియెడ గసరుకొనుచున్నట్లుగూడ దెలియు చున్నది. తనబిడ్డనెత్తి పెంచుచు దన కన్నివిధముల బనిపాట లాచు సాయమగు నామెను వెడలగొట్టుమనుటకును గోపిం చుటకును గొప్ప కారణ మేదియో యుండవలయును. కాని నాకుమాత్రము దెలియుటలేదు. ఏదియెట్లున్నను నాప్రాణ ముండువరకు నీకేవిధమైన యపచారము జేయక రక్షించెద నని గదా యామె నరణ్యమునుండి తెచ్చితిని. అట్టిదిక్కు లేనిదానిని జాచలబుద్ధిగల రాధకై విడచుట ధర్మమా? సాటి వారు నగరా? మాతాత తండ్రుల నాటినుండి వచ్చుచున్న కీర్తికి గళంకము గలుగదా?

చ॥ తన ధనమెల్ల గోల్పడిన దారసుతాదు లసహ్యమొందినన్
దనువు గృసించినన్ హితులు తప్పని దూరిన రాజు కోపగిం
చినను మరేమియైన తనుజేరి యనాధులమంచు వేడు వా
రిని యుభయబోసంగియు ధరిత్రి వృధా విడనాడు టొప్పునే?

అంః వలన నాతపస్వినిని విడక మునుపటికన్న దయతో మాతృభావమున రక్షించెదను. (కొంచెమూరకొని) నే డేలనో విశేషము రాత్రి కాకపూర్వమే కనులు గ్రుచ్చుకొని పోవుచు న్నవి. కావున నంతర్భవనమునకరిగి శయనించెదను. (నిష్క్రమిం చును)

5వ రంగము : న్యాయాస్థానము

(అంతట కనకశేఖరుడు, మతిమంతుడు, శోధనకుడు, ప్రాశ్నికుడు, దాసి, రాధ, సేవకుడు, యాకూబు ప్రవేశింతురు)

కనక— అమాత్యా! ఆలస్యమేల? నేరమును విచారించుటకు బ్రయ త్నింతము.

మతి— చిత్తము మహారాజుగారియాజ్ఞ. (అని ప్రాశ్నికుని జూచును)

ప్రాశ్ని— (రాధనుజూచి) అమ్మా! నీవీ బోనులోని కెక్కి నేనడుగు ప్రశ్నలకు యథార్థములగు నుత్తర మొసగుము.

రాధ— అయ్యో దైవమా! కలనేనియు బరపురుషులతో మాటాడి యెరుగనే. అట్టినాకీ దాసిమూలమున పతివియోగము గలుగుట గాక మహారాజుగారి యెదుట లజ్జవిడచి మాట్లాడవలసి వచ్చె నుగదా. (అని యేడ్చును.)

ప్రాశ్ని— యేడ్చినలాభమేమి? నేనడిగినదాని కెల్ల సమత్తర మొసంగ వలసినదే.

రాధ— (బోనులోని కెక్కును)

ప్రాశ్ని— దేవునియెదుట బ్రమాణముజేసి నిజము చెప్పెదను. అబద్ధము చెప్పను.

రాధ— (ఏడ్చుచు) నాయనా! ఎల్లప్పుడును నాకు రెండవప్రాణమై నా మేలుగోరు భర్తను గోల్పోయి పుట్టెడుదుఃఖములో నుండియు నిజము చెప్పక యబద్ధమే చెప్పెదనా. అబద్ధమాడి యికనే సుఖమును బొందబోయెదను తండ్రీ!

ప్రాశ్ని— నేజెప్పినట్లుకంఠమెత్తి చెప్పుము.

రాధ— దేవుని యెదుట బ్రమాణముజేసి నిజము చెప్పెదను. అబద్ధము చెప్పను.

ప్రాశ్ని— మీ కులమేది?

రాధ— జట్టికులము.

ప్రాశ్ని— నీపేరు

రాధ— రాధాబాయి.

ప్రాశ్ని— నీ భర్త పేరేమి?

రాధ— (స్వగతము) అయ్యో నా పెండ్లినాడుకూడా అత్తా ఆడుబిడ్డలు తొడికోడండ్రు ఎంతో అచ్చట ముచ్చటగా ఆయన పేరడిగితే చెప్పటానికి సిగ్గయిందే యిప్పుడింతమందిలో సిగ్గువిడచి యెట్లా చెప్పేద. (అనియూరకుండును)

ప్రాశ్ని— చెప్పవలసినదే. మానము బూనిన సాగదు.
రాధ— (మెల్లగా) భీమదాసుగారు
ప్రాశ్ని— వయస్సు?
రాధ— అయ్యో యేమండీ! యెన్నో యేండ్లు వచ్చిందాకా నా? చిన్నతనం లోనే నా కాపురం చిచ్చుబెట్టిపోయినారు.
ప్రాశ్ని— నీ భర్త వయస్సుగాదు. నీ వయస్సు.
రాధ— నాకుమట్టు కేండ్లెక్కడివి నాయనా! పోయిన బందరు ప్పెనకు యిరువైయారో మీాద రెండో అని మావారు చెప్పుచుండే వారు యిప్పటి కీ దాసిమూలాన నీ రాత రాసిందిగాని.
ప్రాశ్ని— మీాకు జీవనమేమి?
రాధ— ఇప్పటివరకు వారే రెక్కల కష్టము మీాద యింతో యంతో తెస్తూచే జరుగుచున్నది. ఇకమీాద నా బ్రతు కెట్లు తెల్లవారునో తెలియదు.
కనక— (వ్రాయును.)
ప్రాశ్ని— (దాసినిజూపి) ఈమె కులగోత్రములు నీ కేమయిన దెలియునా?
రాధ— తెలియవు
ప్రాశ్ని— నీవడుగ లేదా? అడిగినను దాసి చెప్ప లేదా?
రాధ— ఎప్పుడైన నడిగినచో దుఃఖించుచుండెడిది. అందులకు మా వారు నన్ను నివారించుచుండువారు.
ప్రాశ్ని— ఈమె మీా యింటి కెట్లు చేరినది?
రాధ— ఒకనాడు నా భర్త వేటకై పోయి యడవిలో దిక్కులేక పడియుండ జాలిచేత మాయింట బనియైన జేయుచుండునని తలచి తీసుకువచ్చినారు.
ప్రాశ్ని— నీ భర్త వేటయు జేయుట కలదా?
రాధ— పని తీరిక గల్గినపుడెల్ల వేటకై పోవుచుండువారు.
ప్రాశ్ని— ఇంకా నీభర్త యే యే పనిజేయును?
రాధ— మావారికి వేరుపను లేమియు లేవు.

ప్రాశ్ని— మీయింటియందు వేటసామగ్రి సంపూర్ణముగ గలదా?

రాధ— ఆఁ! సమగ్రముగనే యున్నది.

ప్రాశ్ని— కత్తులు కఠార్లుకూడా కలవా?

రాధ— వానితో మావారి కవసరములేదు.

ప్రాశ్ని— ఈదాసి మీరుచెప్పిన పనిపాటలు బాగుగజేయుచుండునా?

రాధ— వచ్చిన కొన్నిరోజులవరకు జేయుచునునె యుండెడిది.

ప్రాశ్ని— కొన్నిరోజులనగా నెన్నిరోజులు?

రాధ— మాయింట జేరిన నెలరోజులవరకు.

ప్రాశ్ని— తరువాత మీరు చెప్పినమాట విన కేమిచేయుచుండెడిది?

రాధ— ఇరుగుపొరుగువారితో బరిచయము చేసికొని ప్రొద్దు గడుపు చుండెడిది.

ప్రాశ్ని— ఈదాసియందు నీభర్త దయతోనుండునా, యధోచితమా?

రాధ— వారిమాట విన్నంతవరకు దయగానే యున్నారు. తరువాత మాత్రము చూచి చూడనట్లుండెడివారు.

ప్రాశ్ని— ఎప్పుడైన కోపము చేసియుండునా యీమెను నీభర్త?

రాధ— ఒకటి రెండుసార్లు పొరుగిండ్లకు బోపలదని చీవాట్లు పెట్టిరి. కాని దాసి వినలేదు.

కన— (వ్రాయును)

ప్రాశ్ని— ఈదాసికి నీభర్తయెడలగాని నీయెడలగాని యేవిధమైన కోపముగాని యున్నట్లు నీకు దెలియునా?

రాధ— కొన్ని దినములనుండి నాభర్తనుగాని నన్నుగాని జూచినపు డెల్ల పెడముగముపెట్టి ఏదియో గొణగుకొను చుండెడిది.

ప్రాశ్ని— అందులకు గారణమేమియో నీవు చెప్పగలవా?

రాధ— ఏల చెప్పలేను. ఇరుగుపొరుగునున్న మావిరోధుల దుర్బోధలే దాసి కోపమునకు గారణము.

ప్రాశ్ని— ఈవిషయమై నీవుగాని నీభర్తగాని జోక్యము గలిగించు కొంటిరా?

రాధ— నాభర్త నిన్నటి యుదయమున నీ దాసిని మా యింటనుండ వలదని చెప్పిరి.

ప్రాశ్ని— దానికి దాసి యేమిచెప్పినది?

రాధ— మాట్లాడలేదు.

ప్రాశ్ని— కడచినరాత్రి నీ వింటనుంటివా?

రాధ— యింటిలోనే యుంటిని.

ప్రాశ్ని— ఈ దాసికూడా యున్నదిగదా?

రాధ— లేదు.

ప్రాశ్ని— లేకెక్కడికి పోయినది?

రాధ— తెలియదు.

ప్రాశ్ని— ఈదాసి రాత్రింతలగూడా నెక్కడికయినా బోవుటకలదా?

రాధ— ఒకరాత్రియు నొకపగలనియు లేదు. ఆమెయిష్టము వచ్చినట్లు సంచరించు చుండును.

ప్రాశ్ని— నేరము జరిగినరాత్రి మీయింట నెవరెవరుండిరి?

రాధ— నా భర్తయు నేనును నాచంటిబిడ్డయు నీదాసియు నుంటిమి.

ప్రాశ్ని— వేరెవ్వరును లేరా?

రాధ— లేరు.

ప్రాశ్ని— ఈదాసి నీమగని జంపినప్పుడు నీవుదగ్గరనున్నావా?

రాధ— నాయనా! నేనక్కడనున్న నాభర్తను జంపుచుండ నూరకుందునా?

ప్రాశ్ని— అయినచో నీదాసియే చంపినదని నీవెట్లు చెప్పగలవు?

రాధ— నేనారాత్రి యించు మించుగా బహునొకండు గంటలగునప్పుడు పాకశాలలో సామాను సర్ది శయనింతము గదా యని గర్భగృహము లోనికి బోవుచుండ నీదాసి నాభర్త పడుకొనియున్న యంతర్భాగమునుండి వచ్చుచు నాకెదురైనది. అప్పుడు నేనీ దాసినిజూచి యేమే ఎన్నడును లేనిదీ యర్ధరాత్రమున నొంటరిగ నీ లోపలి కేలవచ్చితివి? నిన్నెవ్వరు

పిలచిరని యనుగుచు నంతర్భవనములోని కేగి చూచువరకు అయ్యో! జీవితేశ్వరా! నన్ననాథను జేసిపోయితివా? హా! నాకు దిక్కెవ్వరు. (అని ఏడ్చును)

ప్రాశ్ని— దుఃఖింపకుము. జరిగినదానికెవరేమి చేయుదురు?

రాధ— నా భర్త తలతెగి రక్తము ప్రవహించుచున్నది.

ప్రాశ్ని— ఆయింటియందప్పుడు మరెవ్వరులేరా?

రాధ— (కన్నీళ్ళువిడచుచు) లేరు.

ప్రాశ్ని— తరువాత నీవేమి చేసితివి?

రాధ— నేను రొమ్ముబాదుకొనుచు వీధిలోనికిబోయితిని.

ప్రాశ్ని— అప్పుడు దాసి యేమి చేయుచున్నది?

రాధ— తన చేతుల కంటిన రక్తము గడిగికొని వీధిలోనికివచ్చి దొంగయేడ్పు యేడువసాగినది.

ప్రాశ్ని— వీధిలో నెవరైననుండిరా యప్పుడు?

రాధ— (యాకూబును జూపి) ఈ సాహెబుగారు మాత్ర ముండిరి. తర్వాత సరుగు పొరుగువారు గుమిగూడిరి.

ప్రాశ్ని— ఇకనీవు బోనునుండి దిగుము.

రాధ— అయ్యో! దిక్కులేనిదానను రక్షింపుము. (అని యేడ్చుచు బోనుదిగును)

కనక— (ప్రాశ్నికునిజూచి) ఇక యాకూబుసాహెబును విచారించుము.

ప్రాశ్ని— యాకూబ్! నీవు బోనులోని కెక్కి నేనడుగు మాటలకు దెలిసినంతవరకు నిజము జెప్పుము.

యాకూబ్— (అందరికి సలాముజేసి బోనులోని కెక్కును)

ప్రాశ్ని— దేవునియెదుట ప్రమాణము జేసి నిజము చెపుతాను.

యాకూబ్— దేవున్కియెదుట ప్రమాణముసేసి నిజము చెపుతానూ.

ప్రాశ్ని— అబద్ధము చెప్పను.

ప్రాశ్న— నీదేకులము?
యాకూబ్— మాదీఖులం ముసల్మాన్ఖులం
ప్రాశ్న— నీపేరేమి?
యాకూబ్— నాకీపేరూ సయ్యద్ యాకూబ్ సాహెబ్.
ప్రాశ్న —నీకు జీవనమేమి?
యాకూ— మేమూ పోలీస్ ఉద్యోగంవళ్ళ జీవనంసేస్తా.
ప్రాశ్న— నీకీ రాధాబాయి తెలియునా?
యాకూ—తెలుస్నూ.
ప్రాశ్న —ఎట్లుదెలియును?
యాకూ— భీమదాసుగార్కీ భార్యాఖూదుండి.
ప్రాశ్న— నీకీ నేరమువిషయమై యేమి తెలియును? ఎట్లు దెలియును? ఎప్పుడు జరిగినదని తెలియును?
యాకూ— మహారాజ్ మేమీకల్ గారాబజేతక్ ఖానాసేసి షామ్మే ఘుస్తీకి బయల్ దేరీ ఘాంధీచౌక్ కాడ్కీ వచ్చేతల్కీ (దాసిని జూపి) యీఔరత్ రాక్షసీలాగా ధౌడ్ సేస్తా మాకీయెదురుగా వచ్చింది. మేమ్సూసి ఆశ్చర్యంపోయి కోన్ హై తుమ్? యింత అర్ధరాత్రంఖాడా యెఖడ్కీ ధౌడ్ సేస్తావుండావ్? నీకీ సూసి దొంగ అని మేమ్ తలుస్తామ్ ఘున్క తానాకుచెలో. అనిసెప్పీనాం. అప్డు యీ సైతాన్ దాసి దుఃఖంసేస్తూ మేమూ దొంగకాదు. భీమదాసు ఘర్మేహుండే దాసీవారం. డాక్టర్ సాహేబ్ కాఘర్ సె దవా తెస్తూవుండామ్ అనిచెప్పింది. అంధుక్ మేమూ నిజంతలచి వున్కు చోడ్దియా. తర్వాత ఆదా ఘంటకు భీమదాసుఘర్ ఖాడ్కీపోయి సూసెతల్కీ రాధాబాయి ధర్వాజాఖాడా నామగట్ మర్గయా అని యేడ్వసాగింది. అపు మేమ్ అచ్ఛా ఫర్వాలేద్ అని సెప్పి లోపల్కీ పోయి సూసినాం. భీమదాస్ ఖత్తితో ఘొడ్పి సంపినట్టుగా ఫడియుండాడ్.

ప్రాశ్ని— ఆనేర మెవ్వరుచేసినట్టు నీవు నిశ్చయించితివి?
యాకూ— తవ్వాత వార్ఖీ వార్ఖీ పిల్చీ జమాబందీసేసీ ఆ కేస్ యీ దాసీది చేసినట్లు నిశ్చయించినామ్.
ప్రాశ్ని— ఎట్లునిశ్చయించితివి?
యాకూ— అంతకు మున్పు ఆదఘుంటఖాడా మాకీ యీ దాసి మొదర్ ఖావథం తర్వాత భీమదాస్ ఘర్మే ఘుందర్ ఘోళం కావటం యీదాసీ దొంగ దొంగ యేడ్పులు చెయ్యటం విచారించి యీ కేస్ దీనివల్లనే ఝరిగీహూందునని తెల్సుకున్నామ్.
ప్రాశ్ని— ఇంక నీకెవ్వరు సాక్షులు లేరుగా! (అని రాధనడుగును.)
రాధ— ఎవరయిన జూచిననిట్టి కర్మము నాకు బట్టునా తండ్రీ.
ప్రాశ్ని— (యాకూబును జూచి) నీవింక బోనులోనుండి పోవచ్చును.
యాకూ—(సలాముజేసి) మహారాజ్ యీ కేస్ యీదాసియే చేసింది. నిశ్చయం నిశ్చయాం. (అని బోను దిగిపోవును)
కనక— (వ్రాయును.)
ప్రాశ్ని— (దాసిని జూచి) నీవీబోనులోని కెక్కి నేనడిగిన దాని కుత్తర మొసంగుము.
దాసి— (తనలో) దైవమా! యెంతగతి గల్గించితివి? (అని బోనులో కెక్కును.)
ప్రాశ్ని— (ప్రమాణము జేయించి) నీ దే గ్రామము?
దాసి— ఇప్పటికిదియే గ్రామము.
ప్రాశ్ని— నీపేరేమి?
దాసి— ఇప్పుడు దాసి యనియే పేరు.
ప్రాశ్ని— నీ భర్త పేరు?
దాసి— యది నన్నడుగుట యనవసరము.
ప్రాశ్ని— నీవీగ్రామమున బ్రవేశించి యెంతకాలమయినది?
దాసి— సుమారొక సంవత్సరము కావచ్చును.
ప్రాశ్ని— ఇంతకాల మెక్కడనుంటివి?

దాసి— భీమదాసుగారి యింట.
ప్రాశ్ని— నీవు వారింట నేమిచేయుచుంటివి?
దాసి— పాచిపనివగయిరా జేయుచుందును. అప్పుడప్పుడు (రాధను జూచి) ఈ యమ్మగారి బిడ్డనెత్తుకొందును.
ప్రాశ్ని— భీమదాసైనను రాధాభాయియైనను నిన్ను దేనికైన గోపించుట కలదా?
దాసి— హరిహరీ! నన్ను కోపించియెరుగరు.
ప్రాశ్ని— వారిమీద నీకుగోపము గలిగినదా ఎప్పుడైన?
దాసి— కూడుగుడ్డ నిచ్చి తమ బిడ్డవలె నన్ను గోపించుచున్న వారిపై నాకు గోపమేలకలుగును.
ప్రాశ్ని— నీ వెప్పుడు నింటనేయుందువా లేకెక్కడికైన బోవుచుండుటయు గలదా?
దాసి— నాకొక చోటకుబోవుటకు బనియేమి? ఎన్నడయినను రాధాభాయి దేనికైనను బొరుగిండ్లకు బంపదలచినను భీమదాసుగారు నివారించుచుండెడివారు.
ప్రాశ్ని— నివు గడచినరాత్రి యింటనేయుంటివా?
దాసి— ఇంటనే యుంటిని.
ప్రాశ్ని— నీవు భీమదాసుని చంపినమాట వాస్తవమా?
దాసి— (భద్రముతో) అట్టిపాపము నేను జేయగలనా!
రాధ — అయ్యో! నాభర్త నీమెయే చంపినది. (అని యేడ్చును.)
ప్రాశ్ని —(రాధను నివారించి దాసినిజూచి) ఇక నెవరు జంపిరి?
దాసి— నాకు తెలియదు. దైవము కెరుక.
ప్రాశ్ని— యింటనున్న నీకే తెలియకున్న నెవరికి దెలియ గలదు? ఆ సమయమున నీవింట లేవా?
దాసి— లేక పోలేదు. నేను బంచపాళిలో నిదురించుచుండ రాధాబాయి యేడ్పువినబడినది. అప్పుడు నేనులికిపడి లేచి యంతర్భవనమున కరిగి చూడ రాధాబాయియు (యాంకూబును



జూపి) ఈసాహెబుగారును నరకివేయబడిన భీమదాసుగారిని చూచుచుండిరి.

ప్రాశ్ని— అప్పుడు నీవేమిచేసితివి?

దాసి— కన్నతండ్రికన్న నెక్కువ దయతో పోషించు భీమదాసు గారి దుర్మరణమునకై దుఃఖించితిని.

ప్రాశ్ని— ఇక నీవీబోనునుండి దిగవచ్చును. (అని కూర్చుండును)

కనక—(శోధనకునిచూచి) విమర్శకాగ్రేసరా? వింటిరిగదా! ఈ నిందితురాలి యొక్కయు రాధాబాయియొక్కయు సాక్షియొక్కయు వాక్యములు. కాన మీశక్తికొలది విమర్శించి సత్యము స్థాపించుడు.

శోధన— (లేచి) మహారాజా! అమాత్యశేఖరా! సభ్యులారా! కడచినరాత్రి జరిగిన నేరమును విమర్శింపగా రాధాబాయి యొక్కయు యాకూబుయొక్కయు మాటలు పరస్పరవిరోధములుగ గాని సంబాధములేక కాని యుండకుండుటచేతను లోకములో దేశద్రిమ్మరుల కెట్టి యకార్యము జేయుటయందును సందేహముగాని పాపభీతియుగాని గలుగకుండుట మనకందరకు దెలిసిన విషయమగుటచేతను అట్టివారి కొకచో స్థావరముగ నుండుటకు గాలు నిలువకుండుటచేతను ఈ దాసి దేశములెల్ల దిరిగితిరిగి యిక్కడ జేరినదగుటచేతను ఏపనికైన గాని రాధాబాయి యెక్కడికైన బాపదలచినవో భీమదాసు గారు నివారించుచుండెడివారని దాసిచెప్పిన వాక్యమందు భీమదాసువలన దాసియొక్క స్వైరగతికి భంగము గలుగునని యర్థము స్ఫురించుటచేతను తన స్వేచ్ఛకు భంగము కలుగకుండుటకై నిందితురాలే యీ నేరము నొనర్చి యుండునని తోచుచున్నది.

నిర్భాగ్యురాలగు తన కన్నవస్త్రముల నిడి రక్షించు భీమదాసును జంపి దాసి యేమిచేయునని ప్రశ్నింతురేని యింత పట్ట

ణమున సామాన్యుడగు భీమదాసువలన గాక వేరొకవిధమున దనకు బ్రతుకుదెరువు గలుగదాయను ధైర్యముదాసికేల లేకుం డునను ప్రశ్నయే సమాధానము కాగలదు. ఈనేరమును జరు పుటకుగాని జరిపించుటకుగాని యేవిధమగు సాధనమునకుగాని భీమదాసుయొక్క శత్రువ్రుల సహాయముగాని కోరి పోకున్నచో ధైర్యవంతులైన పురుషులకైన భయంబు కలిగించు పదునొండు గంటల రాత్రివేళ గస్తీజేయుచున్న యాకూబునకే దాసి నడి వీధిలో గానబడుటకు గారణమేమి? డాక్టరుగారింట నౌషధము గొనివచ్చుచుంటినని చెప్పినదనిగదా యాకూబు జెప్పినది. తన నెన్నడును నిలువెళ్ళనీయని భీమదాసట్టిరాత్రమున విశేష దూరముననున్న వైద్యునింటి కంపెననుట యెంత సమంజసమో మీరే యూహింపుడు.

యాకూబుసాహెబ సత్యము బల్కెనంకురా. చిరకాలమునుండియు మనకెల్లరకు విశ్వాసపాత్రుడైన యీతనికి దిక్కులేనిదానిపై మిథ్యాపవాదము నారోపింప నేమి పుట్టిమునిగినది? ఈనేర మెవరు సల్పిరినిన దైవమునకే తెలియుననిగదా దాసిచెప్పినది. తానున్న యింట నంతటి మహాఘోరము జరుగుట తనకెట్లు తెలియదు? భీమదాసు మరణావస్థయందున్నప్పు డరవకుండునా. ఎంత గాఢనిద్రయందున్నను ప్రాణభీతిచే నరచువాని యేడ్పు వినరాకుండునా. నేరము జరిగినరాత్రి యింటిలో భీమదాసు రాధాబాయియు దాసియు దప్ప నితరులెవ్వరును లేరని ఒప్పు కొనిన విషయమేకదా. ఈ ముగ్వురలో నేరస్థులెవరు? భీమ దాసే బలవంతముగ తన శిరచ్ఛేదము గావించు కొనడుగదా. ఇక రాధాబాయి చేసియుండుననిగదా యనవలె. అగ్నిసాక్షి గా వివాహముజేసికొని యనుకూలురై కలసి మెలసి యుండు భర్త నెట్టి దుర్మార్గురాలైన చేతులార జంపునా? కావున భీమ దాసును దాసియే చంపినదనుమాట నిశ్చయము నిర్ధారితము.

కన— (తనలో) ఆహా యీనిందితురాలను గాంచినప్పటినుండియు నా కొకవిధమైన సత్యముతో గూడిన యనురాగము గలుగుచున్నది. ఈమె మా తల్లిగాదుగదా. అయ్యో నాకంతటి భాగ్యమా? ఆ సాధ్వీమణి యప్పుడే సాగరమునబడి చచ్చియుండును. (దాసినిజూచి) ఏమమ్మా యీనేరము నీవలననే జరిగినట్లు నిశ్చయించి శిక్ష విధింపబోవుచున్నారము. నీకేమైన సాక్షులు గలరా?

దాసి— ఇట్టి పాపాత్మురాలికి సాక్ష్యముగూడ గలుగునా?

కనక— అయినచో నీనేరము నీవే చేసినటు లొప్పుకొందువా?

దాసి— (ఊరకుండును. విచారమున నధోముఖియగును)

కనక— (తానుజేసిన సిద్ధాంతమును మంత్రి కొసగును)

మంత్రి— (లేఖనుగొని) మహాజనులారా! శ్రద్ధాళులరై వినుడు. ఈనేరమును రాధాబాయియు యాకూబును చెప్పిన మాటలను శోధకుడు చక్కగా విమర్శించి నిశ్చయించుట చేతను నిందితురాలు తన దోషనివారణమునకై యేవిధమైన సాక్ష్యమునుగాని కారణమునుగాని చూపకుండుట చేతను దాసియే చేసియుండునని తోచుచున్నది. కావున దన కష్టసుఖముల బాల్గొనుచు దనను రక్షించు భీమదాసున కుపకారముచేయుట మాని శిరఃఖండనము గావించిన యీదుష్టురాలికి శాస్త్రసమ్మతముగ వధ్యస్థానమున శిరఃఖండనము గావించునట్లు మహారాజుగారు తీర్మానించిరి. (అనిచదివి) సేవకా! ఈదాసిని తలవరులకడకు గొనిపోయి మహారాజుగారి శాసనము నెఱిగింపుము.

సేవకు— (చిత్తము అని దాసితో నిష్క్రమించును)

పేరుసెట్టి— (రొప్పుచు పరుగునవచ్చి) మహారాజా! నమస్కారము.

కనక— పేరుసెట్టీ! ఏల నీవిట్లు బరుగెత్తి వచ్చితివి? కారణమేమి?

పేరుసెట్టి— దా-సి-కా-దు.

కనక— ఎందులకింత యాయాస మొందెదవు?

పేరు— అయ్యా! ఇదిగో (అని యొక రక్తముచేత సగము దడిసిన చేతిగుడ్డనిచ్చును)

కనక— (మంత్రికిచ్చి) అమాత్యా! దీనిని విమర్శింపుము.

మతి— (దానిని బరిశీలించి) సెట్టీ! దీని నేమిచేయమనెదవు?

పేరు— అయ్యా ఇది రామసింగుగారిది.

మతి— రామసింగెవరు? ఇది నీకెట్లువచ్చినది?

పేరు— భీమదాసుగారి దొడ్డివాకిట దొరికినది. రామసింగనగా గ్రామపాలకుడు.

మతి— ఇదేమీ! ఆశ్చర్యముగానున్నదే. పేరుసెట్టీ! దీని సవిస్తరము జెప్పుము.

పేరు— నేడుదయమున నేను వెలుపలకు బోవుచుండ నిది భీమదాసుగారి దొడ్డివాకిట దొరికినది. దీనిని పరిశీలింపగా రామసింగు అని యుంటచేతను మఱియును సగము నెత్తుటిలో దడసి యుంటచేతను కడచినరాత్రి నేను పొరుగూరునుండి వచ్చుచు భీమదాసుగారి దొడ్డివాకిలి సమీపమున రామసింగుం జూచి యెందులకీ రాత్రియందుంటివని యడుగ నతడు భయముతో గూడిన కోపముతో నావిషయము నీకేల నేనీనా డిక్కడ గావచ్చితినని యెవరితోడనైన జెప్పితివో నీశిర మీ ఖడ్గమున కెరజేతునని తన చేతనున్న భయంకరమగు గరవాలము జూపి నన్ను బెదరించుటచేతను తమ స్వేచ్ఛకు విఘ్నకారియగు భీమదాసుగారిని రాధ రామసింగుచే జంపించియుండ నోపుననియు క్షమావతియగు దాసిని నిందించుట దోషమనియు నేలినవారితో మనవిచేయుకొరకు వచ్చుచుండ జూచి రామసింగు నన్ని విచారణ సమయమున నిక్కడకు రాకుండునట్లు జేయనెంచి యేదో పనిగల్గినట్లు నిల్పి కదలనీయడయ్యె. కొంతవరకు పొరుగూరున కేగవలయునని నమ్మించి యీ

సాధ్వికే యుపకారము జరుగునో యను భయమున బరిగెత్తి వచ్చితిని. అయ్యా రక్షింపుడు. పాపమా దాసి నిరపరాధురాలు కాదు.

మతి— అవును కావచ్చును. ఈగుడ్డమీద నొక వైపున రామసింగు అని వ్రాయబడియున్నది. (అని యందలి అక్షరముల జూపును. అందరు నాశ్చర్య మొందుదురు.)

కన— (కోపముతో) ఛీ దుర్మార్గురాలా! రాధా! మమ్మెంతమోసము జేసితివి. నీ మూలమున దిక్కులేని దాసికి శిరఃఖండనము విధించితిమి. (సేవకునిచూచి) ఓరీ నీవ్వుతలవరుల కడకేగి రాధను గొనిపోయి దాసికి విధించిన శిక్ష యీ రాక్షసికి మార్పబడినదని నాయాజ్ఞ నెరింగింపుము. ఆలస్యము చేయకుము.

(సేవకుడు నిష్క్రమించును.)

కన— మంత్రిపుంగవా! చూచితివా లోకమునందెంతటి సాహసురాండ్రుకలరో.

మంత్రి— అవును నిజమే.

కన— (స్వగతము) ఆహా! ఆమెయందుత్తమాంగన లక్షణములు గానవచ్చుటయగాక గౌరవ సహితమగు నొక విధమయిన యనురాగముగూడ గలుగుచున్నది. కావున నామె వృత్తాంతమంతయు దెలిసికొనవలయును. (ప్రకాశముగా) మంత్రీ! నేటికి సభ చాలింతము.

మంత్రి— చిత్తము

(అందరు నిష్క్రమింతురు.)

కనకతార

పంచమాంకము

కంచుకి— (ప్రవేశించి) నేనుపుట్టి చాలాకాలమైనను స్త్రీలయందింతటి సాహస వతులను గాంచియెరుగను. నిరంతరము రామసింగు మైత్రియే నిత్యమని దైవోపహతయగు చారుమతీ దేవిపై నింద గల్పించిన యాదుష్టురాలగు రాధయిప్పుడేమి మూటకట్టు కొనినది? విటుని వలన మగని జంపించి నందులకు ధర్మదేవత తుదకు తనపాలి మృత్యువయ్యెనుగదా. అవునుకాని విధ్యుక్తముగా వివాహమాడిన భర్తను జంప దోషమనియయిన యోచకుండెనుగదా. ఇదియు నొకమహాకార్యోద్ధరణమే. ఏమంగువా ఈ రాధమూలమున గదా ప్రచ్ఛన్న వేషంబున దన పాతివ్రత్యంబు గాపాడుకొనుచున్న చారుమతీదేవి దాసీత్వంబు విడిచి కుమారుని గాంచగలిగినది. భీమదాసుగారే జీవించి యుండిన తనయింట మహారాజుగారి తల్లి దాసిగా నుండినందుల కెంత నొచ్చుకొనునో! తన తల్లిని రక్షించినందులకు రాజుగారి వలన నెంతపొగడందునోగదా. ఆపాడు రాధ ధనముకొరకె యిట్టి ఘోరకృత్యము జేయగలిగినది. అహా! ధనమెంత సామర్థ్యముగలది! దారిద్ర్యముకూడ నట్టిదియె.

మ॥ కులధర్మంబుల బాదుజేయు నరకక్షోణిన్ బ్రవర్తించు మి
త్రులలోనన్ బరిభావమొందును దురుద్యోగంబు గాంక్షించు నె

వ్వలనన్ దుఃఖమొచెందు నీ వలన విద్వద్గోష్ఠులన్ వీడి నీ
దలపాలై చెడిపోవుగాదె నరుడో దారిద్ర్యమా ఘోరమా!
మరియును ఇందువలననేగదా నేను

ఉ॥ ఏలికకాగ్రహంబు జనియించునో యేమొ యటంచు భీతి నే
వేళను దన్నియుక్తముల వేగమసల్పుచు నించుకేని వా
హ్యాళిజరింప నాసవడి యందరయాజ్ఞకు జేతులొగ్గి యీ
లీల జరింపగావలసె లెంకతనంబున బాడుపొట్టకై.

నేనిదివరకు వీరసేన మహారాజుగారి సమీపమున నుండుట
కతన చాలడబ్బు సంపాదించి సాటివారిలో ప్రశంసనీయుడుగ
నుంటినిగాని దైవయోగమున జేసికల్గిన దుష్టబుద్ధి పరిపాలనంబున
దరిద్రుండ నైతిని. అందులకేగదా జన్మస్థానమువీడి యీనగర
మున గనకశేఖర మహారాజుగారి కొలువు గొలువవలసివచ్చినది.
ఔరా దుర్మార్గుని మైత్రి యందరకు ననర్థకమే.

తే॥ గుణమెరుంగక స్నేహంబు గూర్చెనేని
వాని కిడుములువాటిల్లు బహుళముగను
బెలుచ మన దివ్యో గదయుని పేర్మితోడ
ముద్దుబెట్టిన మీసాలు బూదిగావె

నేను కష్టపడి వార్ధక్యమున నక్కరకు వచ్చునుగదా యని
యార్జించిన ధనమెల్ల దుష్టబుద్ధి పరిపాలనంబున గోలుపోతిని.
సంపదలు నిత్యములా?

ఆ॥ నిరత మొక్కచోట నిలచియుండు నె రమ
సాధ్వివోలె గేస్తు సంతసింప
రసనిమోక్తమైన రత్నాకరుని జేరి
పారునదులబోలె పరచుగాని.

భీష్ముడు— (ప్రవేశించి) ఎవరక్కడ.

కంచుకి— ఎవరయిన నీకేమి.

భీష్మ— ఏమి నీ గర్వపుమాటలు? నేనెవరో తెలియునా?

కంచు— నీ వెవడ వైన నాకేమి.

భీష్మ— ఎవడీ గర్విష్టి? వీనిస్వరముజూడ నిదివర కెన్నడో విన్నట్లున్నది. ఘనకంచుకిగాడుగదా. అవునతడే (సమీపించి ప్రకాశముగా) తాతా నీవా! ఇతరు లెవరోగదాయని తలచి మాట మిగిలితిని కోపింపకుము. ఎక్కడకో ప్రయాణము చేయుచుంటివి.

కంచుకి— ఓహో భీష్ముడా! నాయనా ఎక్కడినుండి వచ్చుచుంటివి. ఈనాడెవరి మొగము జూచితినోగాని యొక రూకయైనరాలేదు.

భీష్మ— చ॥ ధనము ధనమ్మటంచు బరితాపము నొందగ నేల ధాత్రిలో
జననమునొందు నెల్లరును శాశ్వతులే క్షణభంగురంబులౌ
తనువుల నమ్మి నీచమగు దాస్యము జేయుట కీర్తియే నృపా
లుని వచనంబులే ధనము లోకమటంచును నమ్మరాదొకో.

కంచుకి— నీమాటలు బాగుగనేయున్నవి. ఎవడో విరాగివలె చెప్పుచున్నావు. ధనమునకు లొంగనివారెవరు.

భీష్మ— తే॥ ఎవడు స్వచ్ఛంద వృత్తిచే నిల జరించు
నతని జన్మంబె సార్థక మగునుగాని
యాలు బిడ్డలకొరకు హేయంబులైన
కార్యము లొనర్చువాడొక ఘనుడె చెపుమ.

తే। ధనపిశాచంబు వట్టి నిన్ననయు మిట్లు
బాధపెట్టెడు నేమని పలుకనేర్తు
బ్రతికియుండిన రెన్నాళ్ళు ప్రాజ్ఞులైన
వారలకు స్వేచ్ఛ యొకటి గావలయుగాదె.

కంచుకి— (స్వగతము) ఓహో యీ యువకుడు కలహములోనికి దింప జూచుచున్నాడు. ఈ ప్రసంగము మరపించెద గాక. (ప్రకాశముగా) అబ్బాయీ! యీమాట లెప్పుడున్నవియే కాని విశేషము లేమియో యెరుంగుదువా?

భీష్మ— విశేషము లేమున్నవి. భీమదాసుగారింటనున్న దాసి మహారాజుగారి తల్లియగుట తెలిసిన విషయమేకదా. తమకు జాల

కష్టదశ గల్పించినందులకు గోపించి కనకశేఖరమహారాజుగారు దుష్టబుద్ధితో యుద్ధముచేయుచున్నారని మనవీధిలో కింవదంతి గలిగినది.

కంచు—అదియా భటులకల్లోలము? మనము వెళ్ళనవసరములేదు గదా!

భీష్మ— అంతఃపురపాలకులకు యుద్ధముతో బనియేమి?

(తెరలో) ఓరీ! కులనాశకా! దుర్మదాంధా! చతుర్దశభువన ప్రధితరాజవంశ పాథోధిహాలాహాలామా!

శా॥ ఆ ధీమంతు బ్రతాపు దస్కరుడనై యుంతంబుగావించి భూ

నాధున్ నిష్ఠురలోపలన్ గెడపి కాంతన్ వే చెరన్ బట్టి ఛీ

ఛీ ధైర్యంబుగలావుపోలె జయలక్ష్మి సంగమోద్యోగినై

క్రోధావేశుడనైన నాయెదుర నీకున్ నిల్వగా శక్యమే.

కంచు— (ఆలకించి) ఏమిది! సకలభూమీశ్వర మకుటమాణిక్య విరాజిత పాదకమలుండగు వీరసేన మహారాజుగారి కుమారుడు కనకశేఖరమహారాజుగారి గంభీరోక్తులున్నట్లున్నవే. ఆహా పులికడుపున జలిచీమ పుట్టదనుమాట నిజమని నాకిప్పుడు తోచినది. (విచారముతో) ఆమహారాజేయున్న నేనిట్టి హీన దశ ననుభవించుచు జన్మస్థానమును వీడవలసిన పనియుండక పోవునుగదా! దురాత్ముడగు దుష్టబుద్ధి యమాలయాతిథేయుయగుగాక. లోకదూషణము సామాన్యమా?

భీష్మ— తాతా! ఇక నీవేనుగుమీద గాని క్రింద నడవవుగాబోలు. దుష్టబుద్ధి యంతమొందినట్లు లెమ్ము.

కంచుకి— అవునుగాని పరస్పరము జయాభిలాషచే దేహములమీద నేని యభిమానములేక బాణప్రయోగము జేసికొనువారి కోలలదృష్టహీనులమగు మనమీనబడియైనా చావవలసినదే. పోవుదము పదము.

భీష్మ— తాతా! ఇంత వయోవృద్ధుడవు. నీకుగూడ జావన భయమే యగునా? ఎన్నాళ్ళకైనను మరణము తప్పునా? అట్టివో

నీకింత దేహాభిమానమేల?

కంచు— నీకట్టి వైరాగ్యమున్న వారితో యుద్ధముజేతువు లెమ్ము. బ్రతికియున్న బలుసుకూర దినవచ్చును. (అని నిష్క్రమించును)

భీష్మ— తాతా! పోకు పోకుము (అని వెంటబోవును)

(తర్వాత యుద్ధముజేయుచు కనకశేఖర దుష్టబుద్ధులు ప్రవేశం)

కనక— ("ఆనీనుంతు బ్రతావు" నను వెనుకటి పద్యము జను వుచు ప్రవేశించును.)

దుష్ట— ఓసీ! వ్యర్థవాక్యశీలా!

ఉ॥ వారల వీరలన్ దలచి నాగెదవేమిటి కాడుదాని యు
గ్గారసి మత్ప్రియుక్త నిశితాస్త్ర పరంపరకోర్చి నిల్వ నీ
శూరత చూపుకొమ్మిపుడె చూచెదగాక భవత్పరాక్ర మం
బార రణాంగణంబున జితారిని నన్గెలువంగ నేర్తువే.

కన— ఓరీ! దుర్వినీతా! అధర్మమార్గగామీ!

చ॥ అనుజుడవంచు బేర్మినెయి నాడినమాటలనెల్ల జూచి చూ
డనియటులున్న శాంతమతి నగ్రజు జంపుటొ పౌరకాంతలన్
గినుగొని బల్మి బాప మనకన్ జెరబట్టుటొ కాదు కాదు ను
ద్ఘనభుజ శౌర్యవహ్ని యనికాల్చు భవద్భుజ కాష్ఠసంతతిన్.

దుష్ట— ఓరీ ఆత్మశ్లాఘాపరాయణా! డింభకా! నిన్ను నీవు చెప్పు కొని యేల పొంగెదవు. హనుమంతుని బ్రోల గప్పిగంతు లన్నట్లు నాయెద్దనా నీశౌర్యమును బొగడుకొనియెదవు.

ఉ॥ బాలుడవిప్పు చూడ బదివర్షములైనను లేనివాడ నీ
యాలమునందు నన్నెదురు నంతటివాడవె నేడు మద్భుజా
భీలశరప్రహారముల వీగకనిల్వుము రత్తపల్కు లిం
కేల వృథా భవజ్జనకుడేగినచోటికి నిన్ను బంపెదన్.

కన— ఓయీ వ్యర్థముగ గాలయాపన మేలచేయ దలచెదవు. జయాపజయములు పాక్షికములు గదా. కావున నీకో నాకో జయము గలుగవలయును. రమ్ము. ఇది కాచుకొనుము.

(అని కత్తి విసరును)

దుష్ట— (తప్పించుకొని) ఓరీ పౌరుషశూన్యా! నీప్రతాపమింతటితో దీరెనా. మరేమైన గలదా! విశాలోరస్కుండనగు నాకుదాకి నీతుప్పుబట్టిన కత్తి యెట్లు మొక్కబోయి పడినదో చూడుము. (అని కత్తి నెత్తి చూపును)

కనక— ఓరీ వ్యర్థప్రలాపీ! ఏమనిరా ప్రేలెదవు? అలక్ష్యంబుగ బ్రయోగించిన నాకరవాలమును దప్పించుకొంటినని నీకుసంతోషమేల?

ఆ॥ రుద్రుడొండె వీరభద్రుడొండె మదీయ
సితశరాళికోర్వ జతురుడెవ్వడు
కాచుకొనుము నీకు గాలంబుచేరువ
యయ్యె నేమొ యిట దురాత్మ నీవు.

(అని వేరొకకత్తిని విసరబోవును)

దుష్ట— (తనలో) ఇతడు బాలుడయ్యు బ్రయోగోప సంహారము లందు బెద్దయై వర్తించుచున్నాడు. ఇప్పటికి నాకే యప జయము గలుగుచున్నది. ఇప్పుడీతడు బ్రయోగింప బూను కొనిన దజేయంబగు నస్త్రము. దానికి నేనుగూడ నాహుతి గాక తప్పదు. కావున నామాయోపాయంబున వీని యస్త్ర ముపసంహరింప జేసితినా తరువాత తిప్ప లాలోచించుకొన వచ్చును. (ప్రకాశముగా) ఓరీ! అనాత్మజ్ఞా! నీవు బాలు డవు. శత్రుప్రయుక్తములగు నస్త్రముల నుపసంహరించు టయు గురిదప్పక వైరిపై బ్రయోగించుటయు నించుకేని దెలియని వాడవు. అట్టి నీతోడ నస్త్రయుద్ధము చేయుట సమం జసముగాదు. శూరులు నిందింతురు. నీకేమైన ముష్టియుద్ధం బున బరిచయమున్న నన్ను మార్కొనుము. చిరకాలము నకు యుద్ధము గలిగెగదా యని యుప్పొంగుచున్న నాభుజ ముల కండూయనము బోవునట్లు నిన్ను వధించెదను.

కనక— ఏమీ! అస్త్రప్రయోగము నీవెరింగినంత నేనెరుగనని తలచితివా? వ్యర్థముగ వాగక పౌరుషము గలదేని నన్ను మోహరింపు. లేదేని గాళికి బుద్ధిచెప్పి యెందైన బ్రతుకుము. ఇదేమైన యుద్ధమనుకొంటివా. నిద్రితుల జంపు టనుకొంటివా? (అని కత్తి ద్రిప్పుకొనుచు బైకురుకును)

గుప్త— ఆగుమాగుము (అని చేయినడి) నీవలె నేనుమాత్రము గత్తి త్రిప్పలేననుకొంటివా? అర్భకుడవు గదాయని యుపేక్షాభావముతోనుంటిని గాని లేకున్న నీపాటికి నీ యయ్యకడకు బాపియేయుందును. ఇప్పటికి మాత్రము మించినదేమి. కాని నేనొకమాట జెప్పెదను వినెదవా చెడెదవా?

కనక— ఏమని చెప్పెదవు? (అని దరహాసము సల్పును)

గుప్త— మన యిరువురకతన నిప్పటికెంతయో సైన్యము రూపుమాసినది. మరియు మిగిలిన సైన్యముగూడ నశించినది. యెవరికిని జయము కలుగదుగదా.

కనక— అవును నిజమే. అయిన నన్నేమందువు?

గుప్త— అందువలన సంధి జేసకొందము. ఇది సర్వశ్రేయము. అనింద్యము సకల సమ్మతము.

కనక— ఇదియా నీవు చెప్పుమాట.

మ॥ అనిలోనిల్వగ నేర్పుజాలమి నసూర్యాంపశ్యలోకాంతల
ట్లనివార్యంబగు మచ్ఛరప్రకర మార్తాండోద్ధతిన్ భీతిచే
తనువే శాశ్వతమంచు లోదలచి క్షాత్రంబింతయున్ లేక సం
ధినొనర్పన్ గమకించినాడవె యుసీ ధీరోత్తముల్ మెత్తురే.

గీ॥ పౌరుషము శౌర్యమును నరపాలకులకు
ముఖ్యములు వాని విడిచి యెప్పుడును రాజ
మాత్రునకు జరింపగరాదు మహీనతందు
పశువువోలె గణింపగ బడును గాదె.

కావున మన కీ రణమధ్యమున సంధిజేయుట తగదు. ఏది

ఎట్లైనను రణము జేసి జయమో యపజయమో గాంచవలసినదే.

గీ॥ జయము గాంచుదు వేని రాజ్యమున కెల్ల
స్వామి వగుదువు లేక పజయము గన్న
స్వర్గకాంతలతో గూడి సౌఖ్యములను
జెందుదువు సంధిపై యాసనొంద నేల?

దుష్ట— ఓరీ మర్కటీతా! నీమేలుకోరి చెప్పినందులకా నన్నుదూల నాడుచున్నావు. అట్లైన నాలసింపక రమ్ము. స్వర్గకాంతల కడ కనిపి సుఖంబు కూర్చెద.

కన— దురాత్మా! రమ్ము నీ ముష్టియుద్ధమందలి చాతుర్య మెరిగెద.
(అని జేయిబట్టుకొని యీడ్చుకొనిపోవును.)
(అంతట భీష్ముడును చారుమతి ప్రవేశింతురు)

చారు— అయ్యో చిరకాలమునకు గనుబడిన నా పుత్రుని దనివిదీర జూచుకొనకుండ నీ పాడుయుద్ధమొకటి సంభవించెనే! మాయి యగు దుష్టుని వలన నేమి యపకారము గల్గునోగదా!

భీష్మ— అమ్మా! యుద్ధభూమిని సమీపించితిమి. యించుక సహింపుము. (తెరలో)

శా॥ ఓరీ! నిల్వుము పారిపోవకు రణోద్యోగంబు చాలించి యే
వారుల్ నన్నెదిరించి నిన్నిచట బ్రోవన్ నేర్పరుల్ లేరు వి
స్తారంబైనుతి గాంచినట్టి నృపవంశం బందు జన్మించి నీ
వీరీతిన్ వెనుకంజవేయ దగునే హేయంబుగాదే ధరన్.

భీష్మ— అమ్మా! నీవిందుండుము. అదో గనకశేఖర దుష్టబుద్ధులకు ఘోరమగు యుద్ధంబు జరుగుచున్నది. అరాతి సంహారమునకై చిరంజీవికి సాయమగుదును. (అనిపోవును)

చారు—మ॥ ప్రతిపక్ష ప్రకరం బజేయుడగు నేరాజన్య మూర్ధన్యు న
ప్రతిమానంబగు విక్రమస్ఫురణ కెవ్వాటన్ దలల్వంచి సం
తతమున్ మ్రొక్కుచు సుందరా ధరణినేతన్ గూడి సౌఖ్యోన్నతిన్
సతినై యుండుదునేని నాసుతున కాశత్రుండు వధ్యుండగున్.

భీష్ము—
ఉ॥ నీ యభివృద్ధినే యరయు నీతివికుండగు భ్రాతజంపి యా
హాయని దీనయై వెతల నందెడి సాధ్విని బల్మి బట్టియున్
హేయము నాక యప్పుడొనరించిన పాపఫలంబు నీకు దో
డై యరుదెంచు చున్నయది యాజిని బారినగాని తప్పునే.
(అని దుష్టబుద్ధి కురులబట్టి యీడ్చుకొనివచ్చును.)
కనక— (వెంట బరుగెత్తికొనివచ్చి)
చ॥ అని నను మోహరించి విజయంబును జెందగలేక నీచుడై
చనియెడి దుర్మదాంధుని వెసన్ బరిమార్చెద సజ్జనాళికిన్
ఘనమగు సౌఖ్యసంతతిని గల్గగ జేసెద నిష్కళంకమై
తనరెడి కీర్తి గాంచెద బుధ ప్రకరంబు నుతించుచుండగన్.
(అని దుష్టబుద్ధి శిరము దెగవేయును)
(తెరలో) ఓహో మహారాజా! మీ తండ్రిగారు స్వర్గకాంతా శ్లేషము గావించినది మొదలు కష్టసముద్రమున మునిగిన మమ్ము రక్షింపుము.
చారు— అదియేమి. ఎవరో దీనులమొఱవలె వినవచ్చుచున్నది.
భీష్ము— ధనగుప్తాది వైశ్యాగ్రేసరులు పరంపరాగతమైన యీ సింహాసన మలంకరించి మరల న్యాయబీజంబు నాటుమని వేడుచున్నవారు.
కన— అటులయినచో బోవుదము రమ్ము.
(అందరు నిష్క్రమింతురు.)
(పట్టాభిషేక మందిరము: కనకశేఖరుడు, భీష్ముడు, కంచుకి, పౌరులు ప్రవేశింతురు.)
భీష్ము— వీరసేన మహారాజుగారు పరలోకమున కరిగిననాటనుండియును ననాథయై చింతాసాగర నిమగ్నయగు నీరాజ్యలక్ష్మి నుద్ధరించుటకై యిదె నవరత్న ఖచితమగు సింహాసన మలంకరించుము.
(అని కనకశేఖరునకు సింహాసనము జూపును.)

కన— (కన్నీరు విడచుచు) అకటా ఇట్టి మహోత్సవ సమయంబున మాతండ్రియు గోమలాంగియగు నాసోదరియు నుండిన నెంత సంతసింతురో గదా! పూజ్యులగు వారిద్దరూల సింహాసన మెక్కు భాగ్యము లేకపోయెగా.

భీష్మ— మహారాజా! ఇట్టి మంగళప్రదమగు సమయమున జింతిం పదగునా! విధికృతమునకు వేరు జరుగ గలదా? విచార మొందకుడు.

కన— (విచారము నభినయించుచు) అయ్యో! అకాలమరణమొందిన మాతండ్రిగారి సింహాసన మధిష్ఠించుటకు నామనసొప్పుట లేదు.

భటుడు— (ప్రవేశించి) మహారాజా! ధీవరమంత్రిగారును తారా దేవియు వచ్చుచున్నారు.

కన— (ఆశ్చర్యముతో) ఏమీ! మా యగ్రజయగు తారయా? ధీవరమంత్రియా! నిజమా! వచ్చుచున్నవారా! బాగు బాగు! నాయదృష్ట మేమని పలుకవలయును.

(తరువాత తారావళియు ధీవరమంత్రియు బ్రవేశింతురు)

కన— (తారావళిని గౌగలించుకొని)

చ॥ అలసి పిపాస మూర్ఛపడి నట్టినినున్ విడనాడి నీరు ద
వ్వులగొనివత్తునం చటులబోయి యదృష్టవశంబునన్ ధరా
తలమునకెల్ల రాజునయి తత్పరిపాలనలోన జిక్కి నిన్
దలపకయుంటి నన్నిపు డుదారమతిన్ గరుణించు సోదరీ!

అయ్యో నీవా కారడవిలో నాకొరకెంత వంతగుందితివోగదా! అప్పటి కష్టంబులు దలచికొనిన నాగుండె లవియుచున్నవి.

తార— తమ్ముడా! నాపూర్వసంచితమునకు నీవేమి చేయగలవు.

ధీవర— కుమారా! ఇట్టి సమయంబున వెనుకటి కష్టముల దలచి విచారమొందుట భావ్యముగాదు. ముహూర్తము సమీపించు చున్నది. సింహాసన మలంకరింపుము.

కన— అయ్యో! నేనే జీవితమని నాకై యెంతయో దపంబు జేసిన

జనకు డధర్మమరణమంద దచ్ఛింహాసన మెట్లెక్కగలను?
శ్రీరాముని పాదుకల భరతు డభిషేకించినటుల నేనును
వీరసేనపాగులవారి పాదుకల నిందభిషేకించి రాజ్యంబు
గావించెద. వేరుగ దలపకుడు.

(తెరలో) కుమారా! కనకశేఖరా! వలదు వలదు. మీతండ్రిగారు
మరణింపలేదు. దుష్టబుద్ధివలన బాతాళ గృహమున బంధింప
బడియున్నారు.

కన— (ఆశ్చర్యముతో) ఎవరీ శుభవాక్యముల వినిపించువారు.

ధీవర— కుమారా! భగవతియగు నశరీరవాణినోట వెలువడినవిగా
దలంచెద. సత్యమేయగును.

భీష్మ— భగవతి వాక్యము లసత్యము లెట్లగును?

కన— (వేగిరపాటుతో) మాతండ్రిగారు సజీవులగుట నిజమేకద.
పాతాళ భవనమున బంధింపబడిరా? (కంచుకిని జూచి)
ఓయీ యీవృత్తాంతము మాతల్లిగారికెరిగించి మాజనకుని
వేగమ కొనిరమ్ము.

కంచుకి— చిత్తము. (అని నిష్క్రమించి వీరసేన మహారాజుతో
మరల ప్రవేశించి) దేవ! ఇటుఇటు.

వీర— (కనకసేనుని గౌగలించుకొని)

తే॥ చిన్నతనముననే దుష్ట చిత్తువలన
జెందరానట్టి యిక్కట్లు జెందియకట
దైవయోగంబునన్ నిరంతరసుఖాబు
లందగా నేర్చితివి గదవయ్య సుతుడ!

ధీవర— మహారాజా! శాంతింపుము. (కనకశేఖరుని గాంచి) ఆయు
ష్మంతుడా! నీవాంఛితము దీరినదిగదా! ఇక నాలసింపక
పితృదత్తమగు శుభాసన మలంకరించుము.

వీర— (సంతోషముతో కనకశేఖరుని యాసనమున గూర్చుండ
బెట్టును)

ధీవర— కుమారా! ఈశ్వరానుగ్రహమున నెల్లకష్టముల గడచి పిత రులతోడను భగినితోడను గలిసి సుఖంబుగ బట్టాభిషేక మహో త్సవముగూడ ననుభవించితివి. మఱియు నీయభీష్ట మేమి?

కన— అయ్యా! తమ యనుగ్రహమున గలిగిన యీ సంతోషకార్య మునకన్న వేరుగ నాకు గావలసిన దేమున్నది. అయినను నిట్లగుగాక!

—భరతవాక్యము—

ఉ॥ పౌరుషవంతులై యవని పాలురు ధర్మమె సాధకంబుగా
ధారుణి నేలుగావుత బుధప్రకరంబు విధిజ్ఞతన్ గులా
చారము వీడకుండుత ప్రశాంతిని జెందుత నీతి బాధలున్
శ్రీరుచిరాంగు డీ కనకశేఖరు డున్నతసిరి గాంచుతన్!

(అందరు తథాస్తు అని నిష్క్రమింతురు.)

గద్యము

సీ॥ ఏ మహామహుడు శ్రీవేమనారాధ్య
వంశాంభోధిపూర్ణ శశాంకుడయ్యె
నేతల్లి సావిత్రి కెనయై బుధుల్ మెచ్చ
మహిని పాతివ్రత్య మహిమగాంచె
నట్టినందయకును గౌరమకును ద్వితీయ పు
త్రుండ గౌండిన్య గోత్రుండ దక్షి
ణామూర్తి కిని శివానందంబునకు
సోదరుండ గూరిమి యగ్రజుండ సుబ్బ

గీ॥ నార్యునకు బౌత్రుడను మఱియు మగునట్టి
కనకతార యనెడురూపకంబునందు
సరయుగా సకలము బాచమాంకమయ్యె
సతము రక్షించు దీనిని జాద్రమౌళి!

కనకతార

అనుబంధములు

ఇవి శ్రీయుత సోమరాజు రామానుజరావుగారిచే రచింపబడినవి. వీనిని సందర్భము ననుసరించి పాడుకొనవలయును.

౧. జంగ్లా — ఆది.

(దుష్టబుద్ధి—చారుమతి పటముచూచి)

(ఎంత మోసగించెను యీ నృపుడు)

ఈ మిటారి సోయగము గనగా । నా మనంబు చలియించెను గదనిక ॥ యీ ॥ కాము బాణసంహతులుద్ధతిని గలచి తాపమొందగ జేసెనుగా । యీ ।

రతియో- కాక, బా ! రతియో యీసతి । యతులితాంచితా కారము దలపగ, । నుతియింపదగునే యంధాత, వి । నూత్న రూపని । ర్మాణవిలాసం ॥ఈమి॥

౨. బ్యాగ్ — ఆది.

(దుష్టబుద్ధి - రవనికతో వీరసేనుని చంపెదననుట) (వీరలె కారిక)

ఈ క్షణమున । గుణ । హీనునా నృపుని । బోకడంతు గృప మానీ। యక్షిణికృపాణాగ్ని కీలలను। నఖిలశాత్రవుల భస్మము జేసెద ॥ఈ।

వీరసేను యమపురమును జేర్చెద। చారుమతిని కౌగిట జేర్చెదగా । సారమైన రాజ్యాధికారమును । నిరాటంకముగ నేలెదనీక్షితి॥ఈ

3. బ్యాగ్—దాద్రా.

(వీరసేనమహారాజు- సోదరుని దుండగములకు చింతించుట)

(జలతలమే తూ ఊహై పల్వలమే తూ ఊహైదాతో)

ఆహాహా సోదర నీ । వహితములిటు సల్పివా! హా! హా
హా ! సాహసంబు బూనితివా । హితులను బోకార్చితివా ॥హాహాహా॥
సాకె రథగజాశ్వానీక విభవశోభితుఁడనై
నృపకోటుల్ గొలువ ప్రమోదితుండనై
యలరు నన్నిటులారడి పరచితివిగ
హే ।కష్టహృదయ। దళిత సదయ। కరుణమానినావా! అ॥

4. సింహేంద్రమధ్య—త్రిశ్రగతి.

(ధనపాలుడు రాజుతో దుష్టబుద్ధి చర్యలు తెలుపుట)

దయాకలితశీలా । మా । మొరాలింపవేల ॥
దయారహితు నీయనుజుని । దారుణ కార్యములనాపి।ద॥
తారక రావణ దనుజులు । దయాశీలురంచు!
క్రూరుడితడిపుడు ప్రభో । ధించెను మా బాధనాపి। ద ॥

5. కన్నడ— చతురశ్ర.

(వీరసేనుడు పౌరుల మొరలువిని దుఃఖపడుట)

(నేనెట్లు విడచెద ననెదన్)

ఈ ఘోర మెటుసహింతున్ నా సోద । రుడు సలిపెడు ॥ నీ॥
అఘమనిమనమున । సరయడింతయును । నాగడములె కడు పర్వమా
గదా ॥ పురజనులీఖలు । బారిని । బడిచెడి । హాహారి । యార్తి ఘో
షిల్లుచునుండి॥ రీ ॥

౬. పూరి—ఆది

(చారుమతి యీశ్వరప్రార్థన చేయుట) (రాధా! ఎంత గృశించితివో)

దేవా! ఏమని తలచితివో। మ। మ్మెగలిమనిచెదవో ఓ ఓ ఓఓఓఓ॥ దేవా॥

ఏమనితలచితివో ! యెటు మనిచెదవో ! ఏ యపరాధము। నెరుగను నీయెడ॥ ఏ ॥

నా విభునకు నశు । భము గలుగక నే । వేళగాచుమో విశ్వదయాపర ॥ఏ॥

౭. పూరి— ఆది.

(చారుమతి భర్తనోదార్చుట)

ప్రాణనాయక కుశలమే। భ్రాతృవిరోధము ప్రబలమయ్యెనే॥ప్రా నిగతము న ఘనసంచారుడైగుచు నా । నీచుడు మీామది గష్టపరచెనే। గురుతగవధములగోరి సలిపెనే । కులంబు నీగతి మలినపరచెనే॥ ప్రా ॥

౮. బ్యాగ్—ఆది.

(చారుమతి భర్త నాత్మహత్యనుండి కాపాడుట)

ఇంత సాహసంబు పటులసలుపగ । నేమి కతము ప్రాణనాథ యరయక ॥ నిం ॥ పంతమూని పాపజాతులకునయి । ప్రాణహానిజెందగ న్యాయముమగునె ॥ యి ॥

పాపమే । యనుతాపమే। యాయాసమే । కులనాశమే॥ దీపితాన్వయాంబునందు బొడమియ । ధీరబుద్ధిబూని బాడియామీా ॥ఇంత॥

౯. బ్యాగ్—ఆది.

(చారుమతి దుష్టబుద్ధుల డైలాగ్)

చారు— ఇకప్రేలబోకు ఖలమతీ । దృతగతీ । చటులక్రోధముననిటు బలుకగ ॥ నిక॥

దుష్ట— కారులాడకి ంకనీ। కంఠమునొత్తి కొసునే। నీచురాలా యువి
సీతురాలా।

చారు— నానాథుని బాపి। [illegible]। న్యాయమా నీకు పాప
సదా ॥యుక॥

౧౧. మోహన — త్రి.


(దుష్ట - చారు — [illegible])

([illegible])

దుష్ట— నీసమాగమంబే నా కీ సకలసౌఖ్యసంపదమా। భ్రాజమానసుధ
విలాస ॥ నీ ॥

చారు— ఓరి కలుషహృదయా। నా। మనసు నిలుపగలవా।

దుష్ట— మృదులపదా। మదవృథా। [illegible]। [illegible]। నీ।



ఉషా ముద్రాక్షరశాల : తేలప్రోలు. 1938—1000

రణతిక్కన

కవి: కీ॥ శే॥ ముత్తరాజు సుబ్బారావుగారు.

ఈ నాటకము వీర రసైక ప్రధానము. ఆంధ్ర వీరుల — వీర వని
తల శౌర్యప్రకటన — రణతిక్కన - భారతమునందలి యభిమన్యుబోలె
సంగర రంగమున వైరివారముల దునుమాడి — శత్రురుధిరజలాభిషేక
మున సుస్నాతుడై యరికంఠ సోపానముల తాను వీరస్వర్గమలంక
రించినను, నిజ శౌర్యౌదార్యాదుల ఆంధ్రుల హృదంగముల నింకను
స్మరణీయుడైన పావనమూర్తి పవిత్రగాథ. ప్రేమ, ప్రణయము భక్తి
రసముల నాంధ్రులనందరిని నానందాబ్ధినోలలాడించుచు నీ కవివర్య
లేఖిని వీరరసము నెట్లు పాఠకహృదయ క్షేత్రముల వెదజల్లునో ప్ర
త్యక్షముగ చూడుడు. విధి లేక వెనుదిరిగిన మాత్రమున తండ్రియు,
తల్లియు, తుద కిల్లాలును పరిభవింప, రణభూమి శత్రుశోణిత ధారల
తన కాందిశీకతను రూపుమాపిన ధీరుడు. కోరి పరాభవించి చే సేత
పతిని పరుల కరవాలధారల కప్పగించి సహగమనమునకు సంసిద్ధయైన
ఆంధ్ర సతీతిలక మాతనిసతి. తల్లియో భీరువగు పుత్రు డుండుటకన్న
నుండుట మేలని తలచిన వీరమాత. వేయేల ఆద్యంత మీ నాటకము
ఉత్సాహ సంజనకము. కరుణారస పూరితము.

వెలయువారు

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ

శ్రీ

కనకతార

నాటకము.

గ్రంథకర్త

పుణ్యమూర్తుల నరసింహమూర్తిగారు



ప్రకాశకుఁడు

జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్య

వసంతా బుక్ డిపో రాజమండ్రి.


మొదటికూర్పు 1,000 ప్రతులు.

శ్రీ చింతామణీముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

రాజమహేంద్రవరము.

1927

 [వెల 0—12—0

[illegible]పురపు సుందరరామయ్యగారి

నా ట క ము లు.

		రు	అ
1.	గాల్పకావళి	1	0
2.	పసర్బకావళి	0	12
3.	బంగర్బకావళి	1	0
4.	లాల్గోహరు	0	10
5.	ప్రతిజ్ఞాపాంశపము	0	12
6.	ఊర్వశీశాపవిమోచనము	0	12
7.	ప్రతిజ్ఞాయాదవము	0	10
8.	గర్వభంగము	0	10
9.	శ్రీకృష్ణవిలాసము	0	10
10.	వాసంతి	0	10
11.	రత్నమాల	0	6
	ముత్తము	7	10

నవలలు

1.	హంసయాన	0	2
2.	పద్మిని	0	2
3.	హీరాబాయి	0	2
4.	కృష్ణకుమారి	0	2
5.	[illegible]	0	2
6.	సుందరసుశీల	0	3
7	పుష్కరమహాత్మ్యము	0	2
8.	ఎడమకాలితన్ను కుడి [illegible]	0	2
9.	ఈతడేనా నామగడు ఏతడేనా [illegible]		2
	ముత్తము	1	4

11 నాటకములు లొకేసారి కొనువారికి రు 6—0—0 లు

9 నవలలు ఒకేసారి కొనువారికి రు 1—0—0 కు యివ్వబడును.

11 నాటకములు 9 నవలలు కలిసి 20 బుక్కులొకేసారి కొనువారికి రు 6—8—0 లకు యివ్వబడును.

వెంకటరామణ అండుకో

కొమరిపాలెం, గోదావరి.

శ్రీ

కనకతార

నాటకము.



శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.
రాజమహేంద్రవరము.

1927

ఈనాటకమునందలి పాత్రలు.

[illegible] సేనుడు	[illegible]
[illegible] సేను[illegible]	[illegible] సేనుపుత్రుడు
బుద్ధినాగరుడు [illegible] సేనుడు	మంత్రులు
[illegible]	[illegible]
[illegible]	[illegible]
దుర్ముఖుడు దుష్ముఖుడు	[illegible] సేనుని అనుచరులు
[illegible] సేనుడు	[illegible] సేనుని పుత్రుడు
అగ్ని[illegible] జయ[illegible] [illegible]	[illegible]
[illegible] దాసి [illegible] దాసి	[illegible]


స్త్రీలు

[illegible] మతి	[illegible] సేనుని [illegible]
తార	[illegible] సేనుని పుత్రి
మాలతి మంజరి	విజయపాలుని భార్యలు

ఇంకను సందర్భానుసారముగ తలారులు [illegible] **వత్తురు.**

[illegible]:—**ఈ**నాటకము ప్రకాశకుని అనుమతి లేనిదే యెవ్వరు **ప్రదర్శిం[illegible]**

[illegible]



ఓం

అవిఘ్నమస్తు.

కనకతార



ప్రథమాంకము.

ప్రథమరంగము.

[ప్రవేశము ఉదయసేనుఁడు బుద్ధిసాగరుఁడు జయసేనుఁడు.]

ఉదయ — ఏమేమి? మంత్రీ బుద్ధిసాగరా! మదీయభ్రాతృవ్యుండగు క్రూరసేనుఁడు నాకన్న బిడ్డలవ్రాలె చూచుకొనుచున్న పౌరులను వంతల బాలుచేయుచుండ నేను సహించి యూరకుండఁగలనా? చిన్ననాటనుండి యతిగారాబమున బెంచి పెద్దవానినిచేసి కోరినవెల్ల నొసంగుచున్నను వానికేల యీపాపిష్టిధనాశాపిశాచము? ధనము కావలయుననిన బొక్కసమునుండి స్వీకరింపరాదా! ఏల అమాయకులగు పౌరుల హింసింపవలయు? మంత్రీ బుద్ధిసాగరా! వీనిని సన్మార్గమునకు మరల్చు నుపాయము నొండుచెల్పి మదీయ వంశనాశన కారకుండగు పాపాత్ముని క్రూరసేనుని సన్మార్గావలంబకుని చేయవేఁడెద.

బుద్ధి — దేవా! మీరు సెలవిచ్చిన యనంతంబవశ్యంబను కరణీయంబు కాని మీసోదరుఁడగు క్రూరసేనుని సన్మార్గమునకు మరల్చుట

యన్న ప్రాగ్దిశనుదయించు బాలభాస్కరుని పశ్చిమదిశనుదయింపు మని శాపించుటకాదె. ఇంతకును దేవరసెలవియ్యకపూర్వమే యువ రాజుగారికి నాచేతయగునంత మట్టుకు హితబోధగావించితిని. రోగికి బథ్యాన్నముభాతి నాహితబోధలన్నియు పంకిలమునబోయు సుగంధ ద్రవ్యములకీతి పరిణమించినవి. ఒక్క సద్గుణమునకైనవాని హృదయాం తరాళమున చోటులేదు గదా. కటకటా ఏమని తెల్పుదును.

సీ. ఆర్తిచే గుండెడు నబలామతల్లుల
కిటికికి రాత్రుల్లె కాలదన్ను
పాపిష్టు కానరి పరివారమునుగూడి
కలవారి సొమ్ములు గట్టిదోచు
దుష్కీర్తి గడియింప దుర్మదాంధత జేసి
పెద్దామలనుబట్టి పెరుగువెట్టు
అనుదినంబును దేవతార్చనయనిసంత
దేవుడెవ్వడు ? నేను దేవుడనను

గీ. చపలమతి సురాదేవిని సహచరులతో
నపరిమితముగ సేవించి హతముసేయు
ప్రజల; నీచుడౌ నీతమ్ముడెపనయియెు
మంచిమార్గంబునకుం ద్రిప్ప మనకుదరమె !

ఉదయ—అయ్యో ! ఎంతటిముప్పువాటిల్లె ! అస్మదీయ కులాం గారకంబగు యీపాపిష్టి క్రూరసేనాధము నాపాపిష్టి విధాతయేల సృజింపవలయు? సృజించెబో వీనికి "నీవే తండ్రివి తల్లివి" యని జన కుడు నాకేలయొప్పగింపవలయు? అప్పగించెబో ప్రప్యథముననే వీని దుర్మార్గములనేల మూలచ్ఛేదనము కావింపనైతిని. ఇంతకును తప్పు నాది. తమ్ముడని సోదరవాత్సల్యమును బూని శిక్షింపక విడుతునా ? ఆహా ! మొట్టివాక్కులివి? తల్లియైనను తండ్రియైనను తమ్ముడైనను

భార్యయైనను తన కనుంగు తనయుఁడైనను రాజధర్మముప్రకారము శిక్షకు సమానులు కారే! వీనినిప్పుడు విడిచిన మాపక్షీయయుపేక్షా ప్రోత్సాహకుఁడై హద్దుమీరి ప్రజలపాలిటి మారకుఁడై వారినివేధం గుల స్వేచ్ఛమయి హింసించిగాని విడుచునా? యింతకును కర్తవ్య మిదమిద్ధమని నిరూపింప నామనస్సున కింతమాత్రమును శక్యమగుట లేదు. "ముందుబోయిన నుయ్యి వెనుకబోయిన గొయ్యి" యనున ట్లున్నది నాగతి. సేనాని జయసేనా! యీవిషయమున నీయుద్దేశ మునుకూడ వినకోరెదము.

జయ—మహాప్రభూ! మంత్రియగు బుద్ధిసాగరుఁడు చెప్పిన దం తయు నిక్కువము. ప్రజలు తండోపతండములుగ భవదీయ సోదర కోపానల జ్వాలలకు శలభమాత్రులైరి. ఎట్టులో యీయుదంతమం తయు దేవరవారిచెవి సోఁకెను. కన్నబిడ్డలవలె ప్రేమించుచుండిన నీయనుంగుబిడ్డలప్రజల క్రూరసేనుని దుర్వారకోపానల జ్వాలల కాహుతులసేయ నిచ్ఛగింతువే?

ఉదయ—మంత్రీ బుద్ధిసాగరా! సేనానీ జయసేనా! మీర లిద్దరు నాతమ్ముని కృత్యములన్నియు దుర్మార్గములుగనే యెంచుచు న్నారు. ఇంతవరకు చారులవలన వినుటయేకాని మాక్రూరసేనునిచే నిజముగా పరిభవింపఁబడినవారెవ్వరు నాకడకు వచ్చి మొఱపెట్టుకొని యుండలేదు గదా! కాన వాఁడేమయిన చక్కఁబడెనేమో యని తలంతును.

బుద్ధి—ప్రభువరేణ్యా! దుష్కర్ముఁడగు క్రూరసేనుఁడు చక్కఁ బడుననుట కలలోని మాట. ఇంతకును క్రూరసేనుఁడు దేవర సోదరు డగుటచే ప్రజ లాతని యపరాధముల నింతదనుక నోర్చిపట్టియుండిరి. ఇంక భరింపఁజాలకుండనున్నారు. వారినోటనుండియే నేఁడో రేపో దేవర యీసంగతి యంతయు వినఁగలరని యూహించుచున్నవాఁడ.

ఉదయ—జయా నా! నాతమ్ముడు క్రూరసేనుడు రాజశాసనముప్రకారము శిక్షింపబడిన దుర్ముఖ దుస్సుఖులతో కూడియున్నాడని వింటిని. అది యెంతవఱకు సత్యమో!

జయ—భూపాలోత్తమా! వివేక ధురీణా! మహాత్ములగు దుర్ముఖదుస్సుఖులు క్రూరసేనునకు గాఢ చెలికాండ్రు. అతని బహిః ప్రాణములు. క్రూరసేను డేకారణముచేతనో గాని తనసహాచరులగు దుర్ముఖ దుస్సుఖుల సైన్యమును గొప్ప ప్రోత్సహించుచున్నట్లు తెలియవచ్చె. దేవర యనుగ్రహించిన సేనల క్రూర మగు దుండగములు మితిమీరినను గదా యని చింతించుచున్నాను!

ఉదయ—ఏమిటి! దుర్ముఖ దుస్సుఖులు నిజముగా వాని సహాచరులా? రాజద్రోహులతో గూడి చెలికాండ్రము చేయుచున్నాడా నా తమ్ముడు? [illegible]! కానిమ్ము దుర్ముఖ దుస్సుఖ క్రూరసేనుల కేపు కొలువును [illegible] మాటాడగాక! జయ నా! [illegible] మాన [illegible] నిమ్ము.

జయ—చిత్తము.

[సేవకుడు ప్రవేశించును]

సేవ—దేవా! [illegible] మహేశ్వర శాస్త్రి ప్రాకారము కడ వేచియున్నవారు. [illegible] లోపల ప్రవేశపెట్టెద.

ఉద—[illegible] శాస్త్రులు గారిని ప్రవేశపెట్టుము.

[సేవకుడు నిష్క్రమించును]

మహేశ్వరశాస్త్రి ప్రవేశించును.

[ఉదయనను బుద్ధిసాగరు జయ [illegible] లు లేచి సమస్కరింతురు.]

మహే—దీర్ఘాయురస్తు.

ఉద—ఆచార్యోత్తమా! ఇటు యుచితాసనం బలంకరింపుడు.

(మహేశ్వరశాస్త్రి కూర్చుండును ఉదయసేనాదులుకూడ కూర్చుందురు)

ఉదయ—గురువరేణ్యా! నేడేల మీ ముఖారవిందము కమలి యున్నది.

మహే—(దుఃఖమును దిగమ్రింగుకొనుచు) రాజా! ఉదయసేనా యేమనివిన్నవింతును? పూర్వకాలమునుండియు మీకు పూజనీయులమై మీమన్ననలందుచువచ్చి నేటి కక్కటకటా! చెప్ప నోరురాకున్నది అయ్యో! నిర్వార పరిభవానలజ్వాలా పరిప్లుతులమైతిమి. ఏమిగతి! ప్రభువా! యేమి యీ నిరాదరణ.

(ఏడ్చుచున్నాడు)

ఉదయ—(తత్తరపాటుతో లేచి) ఉపాధ్యాయశిఖామణీ! ఏమి పరాభవముకలిగినది. పూజనీయులగు మిమ్మవమానపరచిన యా దురాత్ముని నాలుక ఖండింపకలదా.

(కోపమున కన్నుల జేవురింప) సద్బ్రాహ్మణులగు మిమ్ము హింసించి మనయొక్క కోపానలజ్వాలలనా బలిగానెంచిన యా శలభమేది? జెప్పుడు.

మహే—రాజోత్తమా! ఏమని వివరింతును. చెప్పనోరాకున్నది. సంగతియంతయు మనవిచేసెద. సావధానుడవై విని ప్రతిక్రియ చేయుము. లేదేని నాభార్యాపిల్లలతో యేయడవులకో పోయి ప్రాణము కాపాడుకుందును. అంతా సంఘమరణములనొందుదుము.

బుద్ధి—గురుసత్తమా! మీకుజరిగిన పరిభవము వినవేడెదము. శాంతింపుడు చెప్పుడు.

మహే—మంత్రిబుద్ధిసాగరా! దేవా ఉదయసేనా! మీకుకాక మాకష్టచరిత్రమును విని ప్రతిక్రియ చేయువారెవ్వరు గలరు. (రాజునుద్దేశించి) రాజా నీకంటె నాకుదిక్కెవ్వరు "నావిష్ణుః పృథ్వీపతిః" యనిరి కాదే. చెప్పెద నాలకింపుడు. నాకు సుశీలుడను కుమారుడొకడు

మదనరేఖయను కుమార్తెయు గలరు. క్రిందటి సంవత్సరము నాయనుంగు కుమార్తె మదనరేఖను నా మేనల్లునకు శశిభూషణున కిచ్చి పరిణయము కావించితిని. ఆమె పుష్పవతియైనది. కావున నామె నత్తింటికి పంపుటకు నేను, కుమారుడు సుశీలుడు జామాతయగు శశిభూషణుడును బయలుదేరితిమి. ఆమె నొక యందలమున గూర్చుండ నియమించి వెనుక బండ్లపై మేము పోవుచుంటిమి. పతుని వచ్చుచుండ. ఇంతలో దుర్మార్గులతోఁగూడి క్రూరసేన డాయంలముపై బడి నా కన్న కుమార్తె, మదనరేఖను బయటకు లాగెను. వెనుకనున్న మేమది కాంచి విడిపించుటకు బోతిమి కాని యాతడు నాకుమారిని కాలునరికి శశిభూషణు నామకూతాత్రావశిష్టుని జేసి నన్ను కారుకూతలను గూసె—పాపమ్మేసృష్టినుండెనోగాని నన్ను ప్రాణములతో వదలె. "చావుదప్పి కన్నులొట్టవోయిన చన్నము" అప్రతిష్టను కాబోలీ పాపజీవములు నన్ను వదలకవినావు. హాహాతవిధీ! దేవా నీతమ్ము డయిసంతమాత్రమున పరిణతియగు నానుంగు పుత్రివల్లు చేయుట గాడియే! దేవా! తామిల్లు పేర్చపహించిన మమ్మెల్లు బ్రతుకగలము. హా! అనుంగుపుత్రీ! అనాథవై వెతయెవలు చుంటివో కదా. కటకటా నీ యువిమాభరణముల దోచుకొనియు నిన్ను విడువడయ్యెను గదా!

ఉదయసేనాదులు దుఃఖింతురు.

ఉదయ—హా! పాపీ కృతఘ్నా! గురుద్రోహీ! యెంతటి రాక్షసకృత్య మొనరించితివి. రాజవంశమున బుట్టినందులకు శిష్టరక్షణయు దుష్టశిక్షణమును మనకు కర్తవ్యములు గాని పామందునివలె గురుకూర్మి తనయను కామించుట క్షత్రధర్మమా! ఏమి కండకావరము. ఇంకను ధర్మమున చెవికోసికొను మీయన్న జీవించియున్నాడను సంగతి యేమరియుంటివా?

ఉ॥ హా! కలుషాత్మ క్రూరనిను నమ్మిక ముద్దుల తమ్ముడంచు నా
యంకమునందు బెట్టుకొని నందుల కిట్టుల నీతిబాసి మీ
నాంకుని బాటవై యరగె నాతినిదోచియు భర్త జంపియుం
బోకకి యనాథ యాగురువు పుత్రిని పట్టదలంచితే ఖలా!

కానిమ్ము నీమదంబిదె యణగించెద. మంత్రి బుద్ధిసాగరా! సేనానీ జయసేనా! ఇంతదనుక నీవిషపన్నగమును నాహృదయమున దాచి యుంచితి. అప్పుడే విషజ్వాలలచే నాహృదయము భస్మీభూతంబు నొందుచున్నది. కావున తక్షణమాత్ర క్రూరసేనాధముని తీసికొనిపోయి చెరసాలయందుంచుడు. రేపటియుదయమున తమ్ముడగుకాదు కాదు పాపాత్ముడగు క్రూరసేనుని తగురీతిదండించెద. నేటికింతటితో కొలువుచాలింతము.

ద్వితీయరంగము.

[క్రూరసేనుడు, దుర్ముఖుడు, దుస్సుఖుడు ప్రవేశింతురు.]

క్రూర — దుర్ముఖా! నీవుకదా నాకు చెలికాడవు! నీవునా యండనుండ నాయన్న ఉగ్రసేనుడు, సేనాని జయసేనుడు, మంద బుద్ధియగు బుద్ధిసాగరుడు నన్నేమిచేయగలరు. ఇక నేనేమిచేసిన నేమి.

సీ. పరకాంతలందరు భావింపభార్యలు
వారితల్లుల భార్యవరునగందు
ఇతరులద్రవ్యమంచెంచి చూడక నేను
మనదిగాభావించి మనలుచుందు
కల్లుత్రాగుట దోషకారియన్వారల
కండలుఖండించి వండితిందు

గృహదాహమున్ను గూర్చిన తోషంబు
పసిపాపలనుజంప పరగవిందు

గీ. గురులు, ద్రోహాలు గానగురులవిత్త
మెల్లయేనగ్రై కొనియది చల్లగాను
నెచ్చపెట్టుదు కిల్లుకై పొచ్చుపోయి
మీకుసగిమిత్తు రండయ్య మిత్రులార !

దుర్ముఖ—రాజోత్తమా క్రూరసేనా! దుర్ముఖుడును దుస్సహను నీకుగారాబు చెలికాండ్రై ప్రియుగాసి సేనాని జయసేనుడుగాని సేయుడుగాని బుద్ధిసాగరుడుగాని సిద్ధిసాగరుడుగాని నీకాలిగోటికైనైన తాకి ప్రాణములతో నిలుతురేమో చూచెదగాక. జయసేనుని మదీయకరవాలమున కెరచేసెద.

దుస్సహ—మందబుద్ధియగు బుద్ధిసాగరుని జంప యిదె చూడుడు నాకరవాలము చేతనుండక వేగిరపడుచున్నది.

క్రూర—సఖా దుర్ముఖా ! నీమాటకును క్రియకును భేదమెన్నడైన గలదే. నీవు నాకు మదనరేఖను తెచ్చుటకు నాయకుడవైనందులకు పారితోషకముగా నిదే యీరత్నహారమును తీసుకొనుము (మెడయందువేయును)

దుర్ము—దేవర దాతృత్వమును వేనోళ్ళ కొనియాడవలయు.

క్రూర—దుస్సహా! యిదె యీవరాల పేరును బహుమతిగా తీసుకొనుము.

దుస్స—చిత్తము.

(మత్తుచే తూలుచు పేరడు ప్రవేశించును.)

పేర—యే యే యే యు వ రాజు గా రండీ ఆ ఆడండీ.

క్రూర—ఎవడురావాడు ?

పేరి—ఆ ఆ ఆపండి బాబు ఏమిట్లో నాకు రాదండి బాబు ఆ ఆ అదేనండి.

దుష్మ—ఎవడురా? జయసేనుడా?

పేరి—ఆ! అదేనండి. బాబు అదేనండి.

దుష్మ—ఏమిచేసినాడురా?

పేరి—నాను తాగానని నన్ను చితగగొట్టి యింక మేలినోరితో చెప్పావైనా కలిసియున్నానంటే డొక్క చీల్చుత్తాడంట బాబో! చంపుత్తాడుబాబో రచ్చించండి రచ్చించండి. (యని యేడ్చును)

దుష్మ—ఓరీ బేలవా? ఏడ్చెద వెందులకు? వానిరోజులు దగ్గరకువచ్చినవి వానిని యువరాజుగారు దక్కబెట్టుదురులే.

కాత్రక—ఇదిగో యీ వేయివరాలు తీసుకొనిపోయి నీయిష్టము వచ్చినట్లుత్రాగుము. ఎప్పుడైన నీకు లీకవచ్చిన తక్షణము తెలియచేసితి వేని వానికుత్తుక కోసెద. (చేతవరాలు నుంచగా పేరడునిష్క్రమించును.) ఓరీ జయసేనా! నన్నవమానించినవారిని శిక్షించెదవుగా? ఏమి నీకొవ్వు.

గీ॥ కాత్రక జయసేన నీవెంతకొవ్వితివిర
భటుని నను జేరినంత నీవు పరిభవించి
పంపుదువె నీవు కానిమ్ము ఫలము నీకు
కానపడునట్లు జేసెద గాలుపురిని.

దుష్మ—దేవా! యింతవరకు దిక్కుమాలిన సురాదేవ్యసన వాసనవలన చెప్పవలసిన యుదంతము చెప్పమరచితి. ఒక్కదుర్వార్త వినవచ్చినది.

గీ॥ నేడు నీయన్న దేవరా నిన్ను బలిమి
చెరనుబెట్టగ శాసించె చెనటియంచు

రాజునాజ్ఞను పాలింప రాగలండు.
మనలశిక్షింప జయసేను డనగనెంటి.
కావున మనమప్రమత్తులమై యుండవలయు.

క్రూర—ఏమేమీ? మాయన్న ఉదయసేనుడే ఇట్లాజ్ఞాపించెనా? వారును క్రూరసేనాలలజ్వాలమును రేపి యాత్మహత్య గావించుకొనుటకుగాబోలు నీ విప్రయత్నము.

దుస్స—చిత్తము వెర్రివాడు తనయాగ్రహమునకు పాత్రుడైన యుడిదార్పులు తానె సిద్ధపరచుకొనుచున్నాడు.

దుస్స—అయ్యో! ఎంతపనికల్పతము సంభవించినది. ఇంతవఱకును మహారాజునకు మనము చేయు కృష్ణ్యకృత్యములు తెలియ లేవనియే తలంచితిని. ఇంతటిలో నన్నియు తెలిసె. (ఆలోచన నభినయించుచున్నాడు.) ఎంతవరకు పాపములు దాగగలవు. ఎప్పటికైన బయల్పడక మానవు. పాపకృత్యములకు ప్రతిఫలమనుభవించకతీఱదుగదా. అక్కటక్కటా. నాకు శిక్ష విధింపబడినగాని నా పాపములు కొన్నాళ్ళ విఱపింతురోగదా. సఖులారా ఎట్లైనను నాతడు రాజుగదా. రాజులలచిన దెబ్బలకు యేమికొదువ మన సన్నాహముపైనుంచి యీ బలపన్నరణమును తప్పించుకొందము.

క్రూర—ఛీ దుస్సఖా! ఏమంటివి? నిర్వక్ర పరాక్రమోపేతుడగు క్రూరసేనుని యండనుండి యబలవలెనె యిట్లు వాపోవజెల్లునా? నాయన్నము తిని తుదకు నన్నే విడువజూచితివా? ఇంతటివరకు నీవు పల్కినవీరాలాపము లేమాయెను? అంతటి యనదవేని గాజులదొడిగించుకొని రాణివాసముల కూర్చునియుండుము! ఏమి భీరుత్వము అంతకుం దీసి పోయి మా పరువుకూడ మాపితివి. కేవల కరవాల మాత్రసహాయుడై దుర్నిరీక్ష్యుడగు యీ క్రూరసేను డుదయసేనుని తన కరవాలమునకు ప్రథమ కబళముగావించి నీ భీతిమాన్పవాడు.

(పోబోవును.)

దుర్ము—దేవా! తామింతకోపించిన మీ భృత్యుడగు దుస్సఖుడేమిచేయగలవాఁడు? ముదలయ్యేనేని యీ దుర్ముఖసేవకుడు దేవ భామినియగు బంధనుగూడ తమకు చేర్పగలవాఁడు. దుస్సఖుడు భయముచే నొకానొకప్పుడు వెనుకంజవేసెను తన పౌరుషమును నిలువబెట్టుకొనక మానడు.

దుస్స—మహారాజా! నేను గాజులదొడిగించుకొని మూల కూర్చుండునంత పిరికిపందను గాను, లోకన్యాయము ననుసరించి ప్రభువుగారికి సమయోచితవాక్యధోరణిని తెల్పితిని. ఈరాత్రియే నే మున్ను తమకు చెప్పిన ప్రకారము బుద్ధిసాగరుని మస్తకము దేవరయెదుట పెట్టిన అప్పుడు నన్ను పిలువవలదు. ఇక నేను పోయెదను. నా ప్రతాపమును కార్యానంతరమున శ్లాఘించెదరుగాక. (పోబోవును)

క్రూర—[ఒక్క చిరునవ్వునవ్వి] దుస్సఖా నీవు వేరుగా జెప్పవలయునా? నీవెంత చెప్పిన నంతయు జేయగలవాడవు. దుర్ముఖా నీవీ రాత్రియే జయసేనున కెట్లయిన యముని సదనము జూపుము. నేనా భ్రాతృద్రోహియగు సుజయసేనుని తుదముట్టించెద. మీరు మీకార్యములఁ జక్కబెట్టుకొని వచ్చినంతనే యిరువురు శిరోపాలునకు మంత్రులుగాగలవారు. పొండు.

(దుర్ముఖ దుస్సఖులు నిష్క్రమింతురు.)

క్రూర—ఆహా! యేమి వింతగానున్నది. పాడుమనస్సెంత చంచలము [ఊరకుండి] నేను జంపునదెవరిని? నా సహోదరుడగు సుజానా? చిన్నతనంబునుండియు ఆనతిగారాబమున నన్ను పెంచి పెద్దవానిని చేసిన పితృతుల్యుండగు నా జ్యేష్ఠభ్రాతనా! ఛీ! మనసా!

మారుదారిబట్టకుము. నేను స హరించునది నన్ను వంటయింటి వంచే
లనిమెంచి కారాగారమున బడద్రోయి చంపిన ఘాతృద్రోహిని. ఇందు
[illegible] నెల్లు ఎందాక సహింతును? మాన్యముగా [illegible] కొనుట రాజధర్మముగాదా!
ఔరా! [illegible] వినాశకాలే విపరీతబుద్ధి యనునట్లు అధర్మమార్గ
ప్రవర్తకుడై కౌరవితో తల గోకికొనునా? [illegible]! తుచ్ఛులగు
జయసేన బుద్ధిసాగరు లున్నవి కొన్నియు లేనివి కొన్నియు గల్పించి
నాపై గొండెములు చెప్పిన చెప్పుదురుగాక. అవంధ్యవిక్రముడగు
నీ కుమారసేను [illegible] చుట పులిమీసముల బట్టి యుయ్యెలలూగు
టయని యెంచుము. [illegible]
రకుమార ప్రజ్ఞావిశేషము [illegible] చచ్చు జయసేనుడును [illegible] ప్రలోభి
యగు బుద్ధిసాగరుడునా నీకుమారసేనునకు [illegible]
కానిమ్ము. దానికి ప్రతిఫలము పొందెదరు.

తే. గీ. [illegible] పేతసను [illegible]
[illegible]
[illegible]
రాజ్యల [illegible].

[illegible]
దిక్కులేని నీ భార్య [illegible] నాకా [illegible] నను [illegible]
నాకు [illegible] తెమ్ము. [illegible] నిన్ను
వెంబడింతురని నమ్ముము. అంతటితో నీ [illegible] ములపని వెల్లడియగును.
నీకొక్కింత [illegible] నీ కన్నకుమారుని [illegible] మన
నియ్యవుగదా [illegible] నీ [illegible] ! [illegible]
నాహృదయమునకు శాంతి! అప్పుడుకదా నాయుంత [illegible] మునకు హాయి!
(అని ముందునకు నడచును) [స్వ] ఆహా యేమి యీ హృదయ దౌర్బ
ల్యము ? అన్ననే తండ్రిగాను వదిననే తల్లిగాను భావించి బుద్ధితో

నుండుమని చెప్పిపోయిన నాతండ్రి కడపటివాక్యములనే మంటగలుపు
దునా? నాయీ పాడుకులముతోనా నాయన్న పేరును స్మరించుట? ఆహా
నాదినెంత రాతిగుండె! (ప్రకాశ)

అన్నా! [illegible] యన్నా! నీవే యెంతయు గలవు. దుష్కార్యములు
మాని సన్మార్గానుసారివై ప్రజలకన్న బిడ్డలవలెఁ జూచుచువారి
కష్టములు నీ కష్టములుగ చూచుకొనుచుంటి గదా నీ వంతబోధ
[illegible] ఆహా ఎంతటి కులద్రోహి నా మీవరి పై సంస్థాపించినయితిని? అంత
నైపను మానుని పంపుటకు కదా యింతటి తక్కిన మంటిని,

ఉ. భాగ్యమునందు నన్ను [illegible] లించి [illegible] లన
[illegible] డించి [illegible] లఘు [illegible]
విద్యలన్నియు నేర్పి విద్యాంసులన్ నన్ను
సన్నుతించు [illegible] యిన్నా [illegible]
[illegible] న్ను [illegible] రాగ [illegible]
మేలు [illegible] దెల్పు వే [illegible]
[illegible] రి యన్న [illegible]
[illegible] నాదు చేసి [illegible]

గీ. [illegible]
చంపఁ జూచిన నాయట్టి [illegible]
బ్రతికియుండిన భూమికి బరువుగా [illegible]
[illegible] భ్రాతృజ [illegible] నే కుందఁబోనే.

ఆహా! నాయదృష్టమేమనవచ్చును ఇంతటియును హృదయవిదారక
ముగు నా భ్రాతృవధ నాచే జేయుంపజేసందులకు దయామయుడగు నీశ్వ
రుని కనేకవందన సహస్రములు. [నిమీలిత నేత్రుఁడై సమాధిస్మరించు
చున్నాడు.] ఏమేమీ! చేతబడనున్న రాజ్యమును కాలదన్నుకొన
జూచుచున్న నాయట్టి యవివేకి యీ ప్రపంచమున వేరొకడుండబోడు.

పాపమా! అన్ననుజంపిన పాపముని ప్రజలు భావించువవన్నితను వీర కృత్యములుకావె! వీరుడనగు నేను భీరువువలెపలుకజనునా!

సీ. అన్నజంపుట పాపమందు మా సుగ్రీవు
డధికభక్తుడటంచు ననిరెకాదె
పరభామలనుగూడ పాపమేయందుమా
పాపాత్ముడే కృష్ణ పావనుండు
పరులసొమ్ములుదిన్న నరకంబెయుందురు
పాండవులకులేదె పాపమింత
భ్రాతృద్రోహముకూడ పంబెయుందుమా
అలవిభీషణుకున్న యట్టియఘము


గీ. యిట్టి క్రియలన్ని చేతకానట్టివారు
పాపమంచును పల్కుట పాడిగాని
విక్రమోపేతుడైనట్టి వీరవరుడు
వెంచివెనుకంజవేయుట వెరగుకాదె!

కావున యెట్లయిన సుదయసేనుని తుదముట్టించి రాజ్యమును గొనుట నా విధాయకకృత్యము కావున ర్యాపాంతరమున నవతిపురి ప్రవేశించి అన్నకు నవతిపురినుండి నవతికుపురికి దారిజూపెద! ఇంతలో నామిత్రులు దుర్ముఖ సుషేణుడు బుద్ధిసాగర జయసేనులంపినట్టి రాగలరు. రేపటినుండి నాకష్టములు గట్టెక్కినవని తలపవచ్చును. రేపే చారుమతి నాకుభార్యకాగలదు. అంతిపురమున దిమ్మభ్రాంతి నుఖరిమో యీ వెర్రియాలోచనములేల.

[నిష్క్రమించును]

ప్రథమాంకము సంపూర్ణము.






ఓం

కనకతార



ద్వితీయాంకము.



[ప్రవేశము విషాదమున నుదయసేనుఁడు]

ఉదయ—అక్కటకటా! క్షాత్రధర్మమా! నీమూలమున నెంతటి ఘోరమును చేయసాహసించితిని! నాముద్దుల నమ్ముఁడగు కుమారసేనుని బాల్యంబునుండియు నాయంకతలమున పెరిగిన యనుంగు సుకుమారుని మన్మథాకారుని నాచే కారాగారమున ద్రోయఁజేసితివి కదా! అయ్యయ్యో! నాతండ్రి తానుచనిపోవుచు నీతమ్ముని నీజ్యేష్ఠపుత్త్రునిగా పెంచుకొనుమనిగాదే ప్రాణములువిడిచెను! పితృవాక్యోల్లంఘన మెట్లు చేయుదును. ఏమిచేయుదును? నానుదుటివ్రాత తప్పింప నెవరితరము? పితృవాక్య పరిపాలనార్థము ద్రోహకారియగు తమ్ముని విడువ జెల్లునా! నే నే యిట్టి మహాకార్యముల కొడిగట్టినయెడల యథా రాజాతథాప్రజా యనునట్లు స్మదీయ పురవాసులందరు చెనటులై నరకమునకు పోదురు కాదె? ఆ పాపము నాకు చుట్టుకొనుకదా? హా! హతవిధీ!

గీ. క్రూరసేనునివిడిచిన ఘోరముగను
ప్రజలహింసించు తప్పక పాపమయ్యొ
సేనలూచుచు విడిచిన నెవరుగలుగు
కంచియే చేను మేసిన గలదెదిక్కు

కావున నెట్లయినను క్రూరసేనుని శిక్షింపక విడువరాదు. వానికి మరణశిక్షయే విధింపవలయు. అయ్యో! ఎట్లు!

గీ. క్రూరసేనుని చంపించి కొలువులోన
నేలబలమొగమొత్తి పాలన కీర్తిచేయు
తీసుకొనిపొమ్ము నన్నిక దేవదేవ
మరణశిక్షను విధియించి మనగలేను

శివదయాళూ! కారుణ్యనిధీ! ఆర్తబాంధవా! ఉదయమున నాతమ్మునకు గాచే మరణశిక్ష శాసింపఁగానే పూర్వమే నన్ను నీయందు జేర్చుకొనుము. తమ్ముడా! క్రూరసేనా! చిన్నతనమునుండియు పెంచి నిన్నెట్లురితికుకు ఏలుచేసి కాపుదుము ఎంతటి దుష్కార్యమునకు ఒడి గట్టసాహసించితివి. హా! హృదయము చీలిపోవుచున్నదే! హా తమ్ముడా!

(సేవకుఁడు ప్రవేశించును.)

సేవ— దేవా! ఎవ్వరో యోగియఁట. దేశదేశములు తిరిగి దేవర దర్శనార్థమై వచ్చియున్నాడు. సెలవయ్యెనేని లోన ప్రవేశపెట్టుదును.

ఉదయ— ఆహా! నాపుణ్యమూ యని యాపద్బాంధవుఁడు నన్నీ యాపత్సముద్రమునుండి దరిచేర్ప నీ యోగిపుంగవుని రూపంబున వచ్చియుండనోపు. సేవకా! తడయక లోన బ్రవేశపెట్టుము. జాగేలచేసితివి.

సేవ— ప్రభూ! నిశాసమయమునందు పరుల లోన బ్రవేశపెట్ట వద్దనికదా మంత్రి బుద్ధిసాగరుని యాజ్ఞ.

ఉదయ—ఓరి వెఱ్ఱివాడా! యోగిపుంగవునకు దర్శనమియ్యక నిరాకరించుట యెంతటిపాపము? మాఱుమాటాడక తత్క్షణము లోన ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము [నిష్క్రమించును.]

క్రూరసేనుడు యోగివేషమున లోనబ్రవేశించును.

ఉదయ—(లేచి) యతిపుంగవా! నమస్కారము ఈయుచితాసనము నధివసించి సేవకుడొసంగు సపర్యలచేకొన బ్రార్థించుచున్నాడ.

యతి—ఉదయసేనా! పూజనీయుడవగు నీచే పూజలొందు మహాభాగ్యము మాపూర్వజన్మసుకృతమునగదా లభించినది. (స్వగతము) ఏమి నాయన్న మర్యాద?

ఉదయ—యతీంద్రా యిట్టి యర్ధరాత్రమున నెచటికిపోవుచున్నారు? ఇంతటి చిన్నతనముననేగృహస్థాశ్రమమును వీడిసన్యసించితిరి? ఈసేవకుడు తమకెటులసాయపడగలడో తెలియచేయవేడెద.

యతి—

సీ. ఇది నానివాసంబు యదికాదనగనేల
నెల్లచోటులమాకు నిల్లెయగుట
సంతానములుమాకు వింతగానుండును
ప్రజలెల్ల ప్రియులౌట పావనాత్మ
ఎచటికిబోయెదు వెచటనుండి యటన్న
ఇచటి కిచటికిగా కెచ్చటికగు
నడురేయి యనునీదు నుడిమాకు చిత్రంబు
తనుమేడ జ్ఞానుల తనువులకును

గీ. కాంచనేదియు నేను నిష్కాముకుండ
జేరుదే సజ్జనుల సమితిచెంతనేను.

నీదుభక్తియె నన్నిటకీడ్చి తెచ్చె
నేప్రశ్రమదేరి యేగెద నెల్లియెటకో.

ఉదయమున నేయిచ్చటినుండి మరియొందుయెడకు బోయెద. ఇట్టి యర్ధరాత్రమున తలదాచుకొనుటకు నీవు నెలవొసంగినందుల కెంతయు కృతజ్ఞుడ. ఏలనో కాని మీమోముతమ్మునుకులించుకొని యున్నది. యతులమనమునకు తెల్పిన నెల్లవారకము నుపేనీవిచారమును బాపి కృతార్థుడనై పోవువాడ ! నీబోటిసజ్జనుల పనులు చక్కపెట్టుట కిదా అస్మదాదులను విని.

ఉదయ—దేవా! యేమని తెల్పుదును? నాసోదరుడగు కూర్మసేనుడు దుర్మార్గుడై ప్రజలహింసించుకాలమున వాని చెరనుంచ నాజ్ఞయిచ్చితి. అప్పటినుండియు నామనస్సున చింతాదేవి తాండవమాడుచున్నది.

యతి—ఏమీ తమ్ముని చెరనుంచనెంచితివా ? అట్టి ఘోరమున కెట్లు బూనితివి.

ఉదయ—యతీంద్రా! తమ్ముడని ప్రేమపేవులావురించుచున్నవి. అయ్యో! హంతకుడు దుర్మార్గుడునగు నాకూర్మసేనాధముని నాకు తమ్ముడని చెప్పకొనుటకుకూడ నోరాడకున్నది. దేవా! యేమని చెప్పుదు? మదనరేఖయను గురుతనయ నాతడు పరిభవించెగదా! శిక్షాస్మృతి ననుసరించి యాతనికి రేపు మరణశిక్ష విధింపవలసియున్నది. ధర్మభార మొకవైపునను భ్రాతృభావ మొకవైపునను నన్ను బాధించుచున్నవి? ఏమిచేయువాడ.

యతి—(స్వగతము) దుర్మార్గుడా నాకు మరణశిక్షవిధించుటకు నీవింకను బ్రదికియుంటివిగదా! (ప్రకాశముగా) మీయనస్సాక్షి యొప్పకొననిదానిని నీవేల చేయవలయు? తక్షణ మాతని విడువుము,

ఉదయ—[స్వగత] ఏమీ యీతడు ధర్మపరాయణుడని యెంచితి నే? నా భ్రాతృపక్షపాతిగా దోచుచున్నది. ఇస్సీ! పాడు మనస్సా! ఇంతలోనే వేయిశంకలా? యతుల నిట్లు భావింపఁజెల్లునా ఇతడు నామేలును గూర్చియే యిట్లనియుండును [ప్రకాశ] దేవా భ్రాతృవాత్సల్య మొక మూలఁద్రోసి ధర్మమును జేపట్ట సాహసించితిని. కావున నేదైన మంత్రోపదేశము చేసితిరేని నామనస్సున ధర్మచింత సుస్థిరముగా నాటుకొనగలదు.

యతి—ఓయీ! నేను నీయొద్దనుండ నీకేల ధర్మసందేహము. (స్వగతము) దురాత్ముడు నాకుమరణశిక్షించ విధించునా? చూచెదగాక! నేడే యీతని నాకరవాలమున కేంద్రజేసెద. (ప్రకాశ) ప్రభువ తనయా! యింక నీవూరట జెంది విశ్రమింపుము చాల జాగాయెను. నేను ధ్యాననిష్ఠం బదిలపరచుకొని నిన్ను లేపి మంత్రోపదేశమును చేయుదును. సామ్మ. ఇచటి నాయునికి యెవరితోడను జెప్పకుము. వారు నాదర్శనమునకు వచ్చి నాదృష్టిని మరల్చుదురు. ఉదయమయిన నే బోవలయు.

ఉదయ—చిత్తము (స్వ) ఇతనిచర్యలు కొంచెము సంశయాస్పదములుగా నున్నవి. ఎవరికిని జెప్ప వద్దనుచున్నాడేమి? ఏమైన నీనిమూలమున హాని వాటిల్లదు గదా! ఇదితమ్ముని మాయకాదు కదా! ఛీ మనస్సా! ఇంతటిలోనవే వేయిశంకలా! ఇతడు నామేలు కోరిగాదే మంత్రోపదేశము చేయ దలంచుట. కొంచెముసేపు విశ్రాంతి తీసుకొన నిద్రించెదగాక. (నిద్రించును.)

యతి—జపమాలను త్రిప్పును.

తెరపడును.

ద్వితీయాంకము-ద్వితీయరంగము.

ప్రవేశము యిరువురుపౌరులు.

వీరయ్య—ఏమోయి రామానభాన్లు ! ఏమిటీ ఘోరం మన రాజు ఉదయసేనుని ఎవరో చంపేసారట. పౌరావాళ్లు పారాయిస్తూనే వున్నారట. ఏమైనా యీసంగతి తెలిసిందా ?

రామయ్య—తెలియకేమోయి. ఆమాత్రం తెలుసుకోలేక పోతానూ ? ఎవరో సన్యాసి ఒకడు వచ్చాడట. అర్ధరాత్రివేళ పడుకోడానికి కొద్దిగా జాగా యిమ్మంటే రాజు లోపల పడుకోమన్నాడట. తెల్లవారి లేచి చూచేటప్పటికి రాజు చచ్చున్నాడట.

వీరయ్య ఓరీ! నీటక్కరులు తగలెయ్య. ఇంతేనా నీకు తెలిసింది. బుద్ధిసాగరుడు, ఉదయసేనుడు జయసేనుడు ఒకేసారి చచ్చారు. ఇదంతా చూస్తే పాపాత్ముడు క్రూరసేనుడు చేశాడేమో ! ఏమోయేమిటి అంతేజరిగుంటుంది. అదిగో రాజుగారి సేవకుడెవడో వస్తున్నాడు. వాడితో ఈసంగతి ప్రసంగిద్దాము రా.

రామయ్య—ఏమి. ఓహో ! అతడేమేమిటో అంటున్నాడు. (సమీపించి) కంచుడా! యేమనుచున్నావు

కంచు—అన్నలార! యేమున్న సేమిలాభము. కటకటా ! ఎంతటి కష్టము సంభవించినది.

సీ. కన్నబిడ్డలవోలె గారాజపురుష పిన
ప్రజలపాలించెడి పావనాత్ము
తప్పుచేసినగాని దండించకుగ్రత
నార్తిచింతించెడు నలఘుచరితు
పరకాంతగనినంత భావంబునందున
తల్లిగాడలతోయు ధర్మమూర్తి

బీదసాదల కెల్ల భేదబుద్ధియె లేక
ధర్మంబు దయచేయు మర్మరహితు
గీ. దేవదేవుని భక్తుని దివ్యమతిని
నలఘుసుజ్ఞానినలచిదానందుచరితు
కరుణ యిసుమంత లేక యాకర్పూరసేను
యక్కటక్కట వధియించె ననెదు దేమి ?

వీరయ్య—ఏమిటోయి! చాలాచిత్రంగా ఉందే. వెర్రిదద్దమ్మ ల్లా పహారువాళ్లేమి చేస్తున్నారోయి? మళ్లీ ఆయతి

రామయ్య — యతియేమిట్రా ? నీకు మతిపోయిందా యేమిటి. కర్పూరసేనుడు. చేసాడు లేకపోతే రాజును రాజనగరిలోనే చంపగలిగిన గుండెలు తీసిన ఎవడోయి ? అందుకు? ఆయనకు వేరు శత్రు వేసి. వేలుమడిచి చెప్పు. ఏమన్నా కాక

వీరయ్య—వాడేయతి కాదు—కాదు. అప్పు కర్పూరసేనుడు మళ్లీవచ్చేటప్పుడు పట్టుకో లేకపోయారూ !

కంచుకి—పెరులారా ! యతివేషమున నుండుటచే మాకన్ను లు తప్పించుకొని పోయినాడు. తదనంతరము పెనసహచరులతో గూడి సింహాసనము నాక్రమించినాడు. ఇంతకును పరమానాధ్వీమ తల్లియగు చారుమతీదేవికిని కుమార్తలగు కనకసేనా తారాదేవులకును వా డేయిక్క ట్టులు తెచ్చిపెట్టునోగదా ! యని భయపడుచున్నాము. కర్పూరసేనుడు తానే రాజునని ప్రకటించియున్నాడు కదా ! సేవకుడనగు నేను జాగు జేసిన నన్ను పనినుండి తొలగించును. కాననే వైళంబ పోవలయు.

రామయ్య—పొమ్మన్నా. రాజుచావుమాట దేవుడెరుగును. వెళ్ళ కపోతే గంజినీళ్లులేక నీవుచస్తావు.

(కంచుకి నిష్క్రమించును.)

వీరయ్య—ఏడవలేకపోయారు. ఇన్నాళ్ళనుంచి ఉదయసేనమహారాజు డబ్బుతిన్నారు. అలావాడుచావగానే యిలావీళ్ళు యీపాపిష్టుణ్ణి కొలుస్తున్నారు. నేనయితేమరి.

రామయ్య—ఏమిచేస్తావేమిటి నీ మొఖం? అక్కడికెడితే వీపుచట్లిస్తారు.

వీరయ్య—ఓరిపరికిపందా! నీకేమి తెలుసునురా నాప్రతాపం నాకు దేవతలన్నాకూడా భయంలేదు. ఒకసారి యేంచేశానో యెరుగుదువా? ఒకరోజున మాయింట్లో చంద్రగ్రహిణి వచ్చింది.

రామయ్య—(నవ్వి) భ! మీయింట్లో చంద్రగ్రహిణియేమిట్రా?

వీరయ్య—ఓరి తెలివితక్కువవాడా (నవ్వుచు) నీకేమి నేచెప్పే సమాసాలు అర్థంకావటంలేదన్నమాట. అనగా చంద్రగ్రహిణి అంటే చంద్రః=చంద్రుని గ్రహిణి=పారాణివలె ఎఱ్ఱగా ఉండడమని లోపించి గ్రహణి [illegible] ఇత్యాదులగు ణివార్థాంకములూహ్యాంబులు కాదూ ఊహించానే యీప్రయోగం ప్రయోగించాను.

రామయ్య—ఆహా! చంద్రగ్రహణమా చంపేశావురా బాబూ! ఏంచేశావు యేమిటి ఆవేళ.

వీరయ్య—మావాళ్ళంతా నన్ను చంద్రగ్రహణి కాదు కాదు చంద్రగ్రహణము పట్టేటప్పుడు ఏమితినకూడదన్నారు. దేవుడికి కోపమువచ్చి శిక్షిస్తాడన్నారు. ఆవేళ దేవుడు నన్నేమిచేస్తాడో చూద్దాముగదా అని ఒకవందబొబ్బట్లు తినేశాను. ఆదెబ్బతోటి నన్నేమిచేయడానికి దేవుడికి సామర్థ్యములేక నాకడుపులో ప్రవేశించి నాపేగుల నులిపివేయడం ప్రారంభించాడు.

రా—సరిసరి చంద్రగ్రహణమునాడు నీకు రక్తగ్రహణం పట్టలేదుగదా?

వీరయ్య—వినుమరి సొంతాగా. అమాబోగా దొరికాతురా అని మర్నాడువాడికి తిండిలేకుండాచేసి నేను లంకణమున్నాను. ఇంత ప్రతాపము గలిగిననేనక్కడుంటేనా ?

రామ—ఏమి చేస్తావు.

వీరయ్య—వశీకరణమంత్రం జపిస్తూ నశ్యంజల్లేవాణ్ణి.

రామ—సరేరా నీప్రతాపము అకార్ర నేనునిడికే చెపుదా మువద.

వీరయ్య—ఏట్టిదిరోయి ఏమినా (ఏడ్చుచు) ఒద్దుబాబు వద్దు. నేనేమిచేయలేనుబాబు. ఊరికేఅన్నాను ఆయనగారికి తెలిసిం దంటే నాభార్యపూర్వవువాసిని ఉయిపోతుంది. మళ్ళీదానిమూఖం నేనుచూడలేను.

రామయ్య—(నవ్వుచు) చెప్పనులే. ఊరికేఅన్నాను. నీలాంటి పిరికిపందలుండుటచేతనే మహారాజు క్రుగ్గిపోయినందుకు ప్రతిక్రియ చేయలేకపోయాము. సరే ఎప్పటికైనా వాడిపాపము బ్రద్దలవకమా నదులేరా పోదము.

(నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

(ప్రవేశము విచారగస్తురాలై చారుమతి.)

చారు—హా! ప్రియా, ఉదయసేనా! ఎంతటిదుర్మరణమునకు పాలయితివి. పాపిష్టిక్రూరసేనుని తమ్ముడనినమ్మికొలచినందుల కిదియా ప్రతి ఫలము? పామునకు పాలుపోసిపెంచినను దానినైజగుణము విడుచునా? నిశ్వాసమయమున నలభ్యమగు దేవర దర్శనము వాని కేలకలుగచేయ వలయు? నానుదుటివ్రాత యిట్టులున్నది. నిన్నేమనవలయును? నిన్ను బాసియొక్క నిముసమీప్రాణసఖజీవించి యుండగలదా? నీవు పల్కినవ

ల్కులన్నియు ముల్కులు వ్రాలె నాహృదయమును వేధించుచున్నవి కదా? హృదయేశా! ప్రాణనాథా! అయో!

సీ. తోయ్యలినీవు నా తోడునీడయటంచు
కరుణబల్కినమాట మరచినావొ
కనకసేనానిన్ను కనకంపుగద్దియ
నెక్కింతునానను నుడియెరుకలేదో
తల్లిరావే తార తారహారములిచ్చి
యత్రింటికంపు దంచనుటమరపొ
ధర్మంబు నాల్గు పాదంబులనడిపించ
శపథమిచ్చినపల్కు స్మృతినిలేదె
గీ. తమ్ముడని ప్రేమసుతునట్లు దయను బెంచి
కాచి పోషించినందుకు. కరుణలేక
భ్రాతృద్రోహంబు సేసిన పాపముఖగుణ
మూడజాలక స్వర్గంబు వొచ్చితకట
పోతివేనాథ! మమువీడి పుణ్యగతికి

తల్లీ! మాతండ్రి యేడని యడుగు నీకుర్రని కనకసేను నెట్లూరడింపగలను? తార దుఃఖమునకు దరిదాపులేదుగదా? ఇట్టిపాపిష్టి బ్రదుకుటకన్న రజ్జు విషాగ్నిజ్వాలల ప్రాణములు విడుచుట మేలుకాదే! ఇంక నేజీవించుట దుర్భరము. దుస్సహము జీవింపజాల! జీవింపజాల. నానాథుని వీడి యొక్కనిముషమైన జీవింపజాల. నాథా! ప్రాణముల త్యజించి నిన్ను కలుసుకొన వచ్చుచున్నదాఁను (కొంతసేపుండి) అయ్యో! యీ ప్రాణములభాసి చచ్చుటకే సిద్ధపడియుంటినేని నాడేయేల చావనయితిని? నేనుకూడ చనిపోయిన యెడల నాయనుంగు నిసువులగు తారాకనకసేనుల కాచిరక్షించువారు లేరనుకారణమునగదా! హా! పాపాత్ముడగు క్రూరసేనుని మూలమున నెంతటికష్టములు సంభ

వించినవి. ఆదురాత్మున కెన్నటికైన దయామయుఁడగు పరమాత్ముఁడు తగిన దండనవిధించకా!

(క్రూరసేనుఁడు ప్రవేశించును.)

క్రూర—ప్రేయసీ యేమనుచుంటివి తమ్ముని కారాగారమునకు పడద్రోయ నెంచిన పాపాత్మునకు తగినశిక్షయయినది. నాకు నీసాంగత్యదండన విధించబడినది. దయామయుఁడగు యీశ్వరుఁడు నిన్ను నాకు గూర్ప నెంచినాఁడు. తడవేలరమ్ము.

చారు—కృతఘ్నుఁడా? తల్లిపాలద్రాగి రొమ్ముగుద్దు నీయట్టి పాపాత్ముని భూలోకమున బుట్టించిన యా విధినేమనవలయు? తండ్రి చనిపోయినప్పటినుండియు ఫలము నేమాత్రమును కోరక పెంచిపెద్దమనిని చేసి నందున కిదియా నీసహోదరునకు చేయుమన్ననలు? కూళవై యర్ధరాత్రమున ప్రచ్ఛన్నవేషమున నన్నుజంపి రాజ్యమునాక్రమించుకొనినావు అందులకు తగినశాస్తి కాకమానదులే.

క్రూర—ప్రేయసీ, శత్రువుల జంపుటవీరోచితధర్మము కాదె!

చారు—ఛీ దుర్మార్గుఁడా! ప్రేయసీయను నీనాలుక తుండతుండలు కాగలదు. ప్రేలకుము. అర్ధరాత్రమున నిరాయుధుని చంపుటఅసహాయశూరత్వమగును! తుచ్ఛుఁడా.

క్రూర—తన్వీ! యేలయిట్లనెదవు? నిష్పాండవము చేసి కీర్తిగడించి యశ్వత్థామ యేమిచేసెను. అట్టులే నేనును చేసితిని. అశ్వత్థామకన్నా నా యెక్కువయేమి? మాఁగఁడు క్రూరనారాచములనా మేను వేధించుచున్నాఁడు. తాళజాల. నీకృపావీక్షణముల నాపై ప్రసరించి సంతోషసాగరమున దేల్చుము.

చారు—ఛీ! దురాత్మా, ప్రేలకుము. అన్నభార్యమాతృస్వరూపిణి కాదె!

క్రూర—ఏమైనకానిమ్ము. నన్నడ్డుపెట్టువారెవ్వరు? అబలవు నీవేమిచేయగలవు?

చారు—పాపాత్ముడా! కాంతల నేమిగాతలంచితివి? తలచుకొన్న నెంతటికార్యమైన నవలీలచేయువారలు కాంతలనినమ్ముము. కాంత ప్రభావమును గానక ప్రేలకుము.

సీ. కాంత ప్రభావంబు గాంచజాలక బంధు
 రాకృతి గూలెను రావణుండు
కాంతప్రభావంబు గాంచజాలకయింద్రు
 డాజన్మదుఃఖంబు ననుభవించె
కాంతప్రభావంబు గాంచజాలక సింహ
 బలుడు ఘోరపుమృతివాతబడెను
కాంతప్రభావంబు గాంచజాలక వని
 పాడుకీచకుండు భస్మమయ్యె

తే. గీ. కాంతశక్తి స్వరూపిణి ఖలుడెవండు
కాంతనవమానపరచిన కతనచేత
శక్తితలగొట్టి చంపితి శరణుగోరు
కాంతలకు మేలుగూర్చును ఖలుడవినుము.

అబలలను సాధ్వీమతల్లుల పాతివ్రత్యమహిమ యేమంటగలసెనని తలంచితి.

సీ. బ్రహ్మాదులను దాను పసిపాపలుగజేసి
 యనసూయమించెనం చనగవినమె
అబలయౌ సావిత్రి యమదేవు మెప్పించి
 పతిని బునర్జీవు బడయలేదె
అవమానమును జేయ నలసాధ్వి పార్వతి
 దక్షుని యాగంబుధ్వంస మవదె

మునిజేవ్రునకు తిండి మోదముతో నందియ్య
నదిలోనరుంధతి నడచిపోదె
తే. గీ. యిన్నిటను జూడ నేశక్తి యిమిడియుండె
వారలనుగాచుచుండె నాపాతివ్రత్య
మహిమనాకును తోడయియుంటగల్గు
క్రూరుడానీవు నన్నిటుగలియజూడ.

క్రూర— సఖి! నీమెట్టవేదాంతములు ల నిక కట్టిపెట్టుము. నాకాలి గోర్కైనన గడల్ప బ్రహ్మాదులకుకూడ సహాశక్యము గాదుగదా. అబల వగు నీవేమిచేయగలవు. నీమేలుకోరితివేని నన్నుచేపట్టి యఖండ విక్రమోపేతుడగు క్రూరసేనునకు రాణివై సుఖంబుండుము. లేదేని మదీయ కరవాలమున కాహుతివై యమలోకదుఃఖముల ననుభవింపుము.

చారు— ఛీ దుర్మార్గుడా! నీయట్టి పాపాత్ములు గలయీపాడు లోకము కంటె నాయమలోకమే వేయిరెట్లు మేలు. చారుమతి యట్టి యకృత్యమున కెన్నటికిని యొప్పుకొనదని రూఢిగా నమ్ముము.

క్రూర— లేకున్న నిష్కారణముగ బలవన్మరణమున కొప్పుకొనునుగాబోలు.

చారు— యీ తుచ్ఛమగు ప్రాణము బుద్బుదప్రాయమగు శరీరమును విడచిధర్మమార్గానుసారిణియైపోయినజంకుసంతటిభీకరాకారాదీ చారుమతి. నీయిష్టమువచ్చినట్లు నన్నుజంపుము. జంకను—పాషండుడా యింక నేనీయెదుట నుండజాలను. తొలగిచనుము.

క్రూర— ఎటుల ప్రేలుచున్నదానవు? నిన్ను జంపినమాత్రమున నాకోపముపశమించునా. ముందు తారాశశాంకసేనుల నిదే పరిమార్చెద జూడుము. నీయాశ లంతటితో నడుగంటగలవు.

చారు— హా! హతవిధీ! ఏపాపమెరుగని తారాశశాంకసేనుల జంపిన నీకేమిలాభము. క్రూరసేనా! దయయుంచి నన్నుమాత్రముజం

పి వారిని విడువుము. వారేకాయగూరలనే దిని జీవించగిలరు. పసిపాపలను జంపుట రాజధర్మమా !

క్రూర— ఆహా ! ఎట్టి రాజధర్మమును బోధించుచున్నావు. కనకసేనుని చేతికిదొరికినప్పుడు చంపకవిడచిన వాడు పెద్దవాడై శత్రుశేషముంచుట రాజధైర్య మెట్లగును.

చారు— ఓయూమయూ క్రూరసేనా. పిల్లవాడెప్పుడో పెద్దవాడై నిన్ను సంహరించునని కదా నీభయము తారాకనకసేనుల తీసుకొని పోయి నేనెచటికైనబోయి బిచ్చమెత్తుక జీవించగలను. వానికీరాజ్యమేల? కావున మమ్ము జంపదలపెట్టక విడిచితివేని నీకెంతయు కృతజ్ఞురాల నీకాళ్లపై బడి వేడుకొందును. వారలనుమా తల్లిము రక్షింపుము.

క్రూర— (స్వగత) కనక సేనుని చంపుదునన్నంతనే యింతవరకును తనపాతివ్రత్యమే తన్ను కాపాడుగలదని ధీరవచనములు పలకునీమె భీరయై నాకాళ్లబడి ప్రాణిమూలుకోను యాచుచున్నది. ఈమె నాకీవిధముగనైన చిక్కునేమో చూచెదగాక. (ప్రకాశ)

ప్రేయసీ నీవునాకాళ్ల బడుటయేమి ? నేనీకాళ్ల బడగలవాడ నీవునన్ను పరిణయమాడితివేని నేను కనకసేనుని యువరాజ్యాభిషిక్తుని చేసెద. నన్ను పరిణయమాడుమనను నొక్కముక్కపై నీ తనయుని ప్రాణము లాధారపడినవని నమ్ముము. ఒప్పకుంటివేని వానిని చిత్రవధగావించెద.

చారు— పాపాత్ముడా ! అట్లన్నటికిని జరుగదని తలంపుము

క్రూర— అట్లయిన క్రూరసేనుడు తనమాట నిలుపుకొనునని తలంచుము. ఎవరక్కడ ?

సేవ— దేవా యేమిసెలవు ?

క్రూర— తక్షణముపోయి తారా కనకసేనుల నిటు తోడితెమ్ము.

సేవ— చిత్తము. [నిష్క్రమించును]

[సేవకుడు కనక సేనుని తారను తీసుకొనివచ్చి ప్రవేశించును]

సేవ— మహాప్రభూ !. మీయాజ్ఞానుసారము తారాకనక సేను లనిదె తోడితెచ్చితిని [తారాకనక సేనుల జూపును]

క్రూర— సరేపొమ్మ.

[సేవకుడు నిష్క్రమించును]

తార— అమ్మా నాన్నగారు చనిపోవుటవలనగదా మనకిట్టి కష్టములు వాప్తమాయె. [అని తల్లిపై బడి యేడ్చును]

కనక— ఏడ్చుచు] నాతండ్రిని జంపినందులకు బగ దీర్చుకొనక క్రూరసేనా నిన్నెప్పటికి నీకనక సేనుడు విడువడని తలచుము. పరోా ముఖవిష కుంభమువగునా నీకు కరవాలమే ప్రాయశ్చితము చేయ గలదు.

క్రూర— [నవ్వి] నీవా నను చంపువాడవు. ఇట్టిబీరములుపల్కి యే నీతండ్రి యుదయసేనాధముడు చచ్చె. నీకును వానిగతియె సంభ వించు [చారుమతినుద్దేశించి] చారుమతీ ! యీకుర్రల నెందుకు బిల్వ పంపితినో యెరుగుదువా ! వీరల చూచినైన నీమనస్సును మరల్చు కొందువా ?

చారు—(కనకసేనునొడియందుంచుకొని తారతలచేత నవరిం చుచు) అమ్మా! తారా నాకోమలమగుతనువల్లి యెంత శోషించియు న్నదే! నిన్నుచూచినప్పటినుండియు నామనస్సు దుఃఖాగ్నిజ్వాలల భస్మీభూతంబగుచున్నది. (కనక సేనునిముద్దిడుకొని) తండ్రీ మిమ్ములనై నకంటబడనీయడాయెగా? ఇంతకాలము దనుక యీపాపిష్టి క్రూరసేనుడు తండ్రీ! యెప్పటికైన చచ్చిన మీతండ్రికిని చావనున్న యీతల్లికిని యింత తిలోదకములొసంగుదువని యనుకొనుచుంటి. ఆయాశకూడ నేటి తోదీరె. మనసుంగరమీక్రూరునికి జిక్కితిమి. బిడ్డలారా యేమిగతి.

(కనకసేనుడు తార చారుమతి యొండొరులపైబడి యేడ్చుచుందురు.)

క్రూర—చారుమతీ! యీబొల్లియేడ్పులుమాని నేనుచెప్పినప్రకారము నన్ను పరిణయమూడెదవా? భీష్మించికూర్చుందువా?

చారు—(ఏడ్పుడిగి) పాపిష్టుడా! సూర్యచంద్రులుగతులు తప్పినను చారుమతి దుష్టపథమునుబట్టదని తలంచుము.

క్రూర—ఛీ దుర్మార్గురాలా! ఎంతచెప్పినను వినక మొండిపట్టు దలపట్టుటకు సాహసించుచున్నావా? కానిమ్ము దానికి ఫలముపొందగలవు. సేవకా?

(సేవకుడుప్రవేశించును)

సేవ—ఏమిసెలవు?

క్రూర—తత్క్షణమీ తారాకనకసేనుల తీసికొనిపోయి తలారులకునాయాజ్ఞగాజెప్పి వీరిశిరముల ఖండించి గుర్తుగా వీరి చెరియొకకన్నునుమాకు జూపుమనుము ఆకండ్లజూచినగాని నాకండ్లకుపండుగుకానేరదు.

చారు—(కనకసేనుని తారను రెండుచేతుల గవుగలించుకొని) వలదు వలదు. దురాత్మా! ఏపాపమెరుగని పసిలజంప నీకేమిప్రయోజనము? కావలసినయెడల నన్నుజంపుము. వీరినివిడువజాలను.

క్రూర—విడువజాలవా? నేవిడిపించెదచూడుము.

(తారాకనకసేనులలొక్కొకకాలునునొకచేయియుబట్టుకొనిబరబరలాగును)

తార—అమ్మా! నాకాలువిరిగిపోవుచున్నదే (యేడ్చును)

కన—తల్లీ నాచేయి నొప్పిపెట్టుచున్నది.


క్రూర—సేవకా! వీరలతీసికొనిపోయి నేజెప్పినప్రకారము వీరలజంపింపుము. (సేవకుడు తారాకనకసేనులతో నిష్క్రమించును) చారుమతీ! నామాటవినుము. సరియైన దారికివచ్చితివా నిన్నునారాణిగాచేసుకొందును. లేదా నిన్ను బలిమిని యవమానపరచి సంతోషసాగరమునదేలెద నీకువారముదినములు గడువిచ్చితిని నీవుచచ్చుటయో!


లేక మహారాణివై ప్రజలనేలుటయో! విచారించుకొని నాకుదెల్పుము.

చారు—పుత్రా కనకసేనా! తల్లీ తారా! నాకన్నులయెదుటనే మీ కెట్టికష్టములు సంభవించినవి యిక నీప్రాణముల భరింపజాలను హా పుత్రా అమ్మా తారా మూర్ఛనొందును)

(క్రూరసేనుడు నిష్క్రమించును)

(తెరపడును)





శ్రీరస్తు.

కనకతార



తృతీయాంకము.

—:)o(:—

అరణ్యమున సంకెళ్లతో తారాకనకసేనులు తలారులు ప్రవేశింతురు.

తార—తమ్ముడా! కనకసేనా! నీపాదములెంత బొబ్బలెక్కుచున్నవో కదా! కటకటా! హంసతూలికాతల్పంబులనుండి కాలుదింపక నతిగారాబమున పెరుగునీవు కఠినాపాషాణముల కరకుదనమున కోర్చుకొనవలసిన వాడవయితివిగదా! అక్కటకటకటా. విధిచెప్పుటే నేమని తలంతును.

కనక—అక్కా! తమ్ముడనని నన్నిట్లోదార్చుచుం జెడవుకాని నిట్టికడగండ్ల నెప్పుడైన నీవుమాత్రమనుభవించి యుంటివే! కానిమ్ము దయామయుడగు యీశ్వరుడు తనునమ్మి కొలచిన భక్తుల కావకయుపేక్ష చేయునా? మనల నొకదరి జేర్చగలడనియే నానమ్మకము.

1వతలారి—ఆదరిని చేర్చకేమి? వధ్యశిలదరిని చేర్చి మీకష్టముల నింతటితో నంతమొందించగలడు. మాటలాడుకొనుచు పెండ్లివారి నడకల నడచుచున్నారు. పెండ్లికాదిది. పెద్దపెండ్లి. నడువుడు నడువుడు. (యని మెడబట్టుకొని గెంటును.)

కనకసేనుడు తార పడుదురు,

కనక—(లేచి) కోపము ఛీ పాపాత్ములారా! రాజకుమారు
లమగు మమ్మిట్లు త్రోసెదరా? కానిండు మీకండకావరమునకు తగిన
ప్రాయశ్చిత్తము చేసెద. ఏదీనాకొక్క కరవాలమునిచ్చి మీరలొక్క
రొక్కరు నాతో సంగ్రామము చేసి నిలువుడు. చూచెదగాక.

2వతలారి—బాలకా! యింక నీప్రతాపములకట్టిపెట్టుము. నీకు
మాతో సరిసంగ్రామము కావలయునుగా? యిదిగో తీసుకొనుమని
(యొక్క త్రోపు త్రోయును)

(కనకసేనుడు పడును.)

తార—తమ్ముడా! తమ్ముడా (యని కనకసేనునిపైబడి యే
డ్చుచుండును.)

(వారల నీడ్చుకొనిపోయి తలారులు వధ్యశిల సమీపింతురు.)

తార—(తలారుల కాళ్ళపైబడి) అన్నలారా! దిక్కులేని
మమ్ముల సంహరింపజూచెదరు. కావలయునేని మా మేని యాభరణ
ముల తీసికొనియైన మమ్ము విడువుడు. మేము మరల యీ రాజ్యము
న తలచూపక యే యరణ్యములనో కాలము గడుపుచు యుండే కాయ
గసరులనో యేరుకొని జీవింపగలము.

1వ తలారి—రాజాజ్ఞ నుల్లంఘించిన మాకిక బ్రదుకుపై నాశ
నున్న.

తార—(1వతలారినుద్దేశించి) అన్నా! అల్లారుముద్దుగా హంస
తూలికా తల్పముల నుండి కాలుద్రింపిన నెక్కడ తన యనుంగుబిడ్డ
ల పాదములు కందునేమో యని చింతించు తండ్రి గతించి
చిననాడే మాభోగపరంపరలకు స్వస్తిచెప్పబడియె. తండ్రిపోయి
దుఃఖానలమున మ్రగ్గుచున్న మాకు "పులిమీద పుట్ర" యన్నట్లు
తల్లినిగూడ దూరము చేసినాడవు గదా! హా! పాపాత్మా! క్రూరసేన

తమ్ముఁడా కనకసేనా ! మన మకాలమరణమున మఱ్ఱిగ్గితిమని తెలుసుకొని మనయమ్మ జీవించునా ! అమ్మా అమ్మా(యనిమూర్ఛ జెందును)

కనక—అమ్మా(యనిమూర్ఛనొందును)

1వ తలారి—ఓరీ కారుణ్యకా తల్లిదండ్రుల గోల్పోయి తల్లడ ముందుచుండిన యీపసిపాపల జంపి యేమి మూటకట్టుకొన తలంచి నాఁడా పాపాత్ముఁడు క్రూరసేనుడు! వీరినిచంప నాహృదయ మియ్యకొనుట లేదు. రాజాజ్ఞనైన నుల్లంఘించి వీరల విడువవలెనని నామనస్సు ప్రేరేపించుచున్నది. నీయుద్దేశ మేమి ?

2వ తలారి—అవునవును. (కొంతసేపాలోచించి) ఏమేమి తలారులమగు మనము దుర్మార్గులగు రాజద్రోహులజంపుట విధాయక కృత్యము కాదె. కావున రాజద్రోహులగు వీరల చంపిన మాత్రము మనకేమి పాపను?

1వ తలారి—ఓరి! తారా కనకసేనులు రాజద్రోహులా ?

2వ తలారి—ఏలకారు ?

1వ తలారి—ఎటులెట్లు

2వ తలారి—ఈకనకసేను డుదయసేనుని కుమారుడు గదా ! వీడెప్పటికైన పెద్దవాడయి తనతండ్రిని జంపిన పగతీర్చుకొనక మానఁడుగదా ! అప్పుడు వీడు రాచద్రోహి యగునుకాదె. రాజ్యమును నిష్కంటకముగా భావించవలెనన్న జ్ఞాతి యొకడడ్డు కదా !

1వ తలారి—ఓరీ నీవా క్రూరసేనాధమునకు తగినబంటువు. ముందెప్పుడో వీడు పెరిగిపెద్దవాడయి రాజద్రోహి యగునని కదా నీయూహ. అందుచేకదా వీడు దండనార్హుఁడు. భ్రాతృద్రోహి యగు క్రూరసేనుడు రాజద్రోహి యగునని యన్నకుమారుని చంపజూచునా! ఆహా యేమి యాశ్చర్యము.

2వ తలారి—ఎదియెట్లున్న రాజాజ్ఞ నుల్లఘించ రాదు.

కనకసేనుడు తార మూర్ఛ తేరుదురు

కన—అక్కా! తారా మనము బ్రతికిమాత్రము చేయునదే మున్నది. తల్లిదండ్రుల గోల్పోయిన తనయులకు సౌఖ్యములు కూడ కలుగునా? వినశ్వరమును హేయమును బుద్బుదప్రాయమునగు నీశరీరమును విడిచి సూక్ష్మశరీరమున తండ్రియండ జేరి సౌఖ్యంబుం దుదము. నీవేల దుఃఖించెదవు. ఇటు చూడుము,

సీ. తండ్రిగోల్పోతిమి తల్లియుబోవుగా
చనినచూతుము వారిస్వర్గమందు
అచ్చటతలిదండ్రు లఖిలసుఖంబుల
నిత్తురేమున్నది యిచటమనకు
ఇహముకంటెను పరంబెక్కుడుగాదె యా
పరమునేనందించు పరమపితయు
ఎంతతక్కువకాల మంతతక్కువపాప
మగుజీవికాదిపై మమతమనకు

గీ. పాపములుపోవునని చింతచేయనేల
పోదమిప్పుడుమనకేల పుణ్యగతికి
నుట్టిగట్టుకు నాపాపినుండినిమ్ము
ద్రోగుచేయునుపాపంబు పొందుహాని.

తార—తమ్ముడా! కనకసేనా! మరణింతుమను చింతనాకా వంతయులేదు. కాని పుత్రుడుద్భవించినందులకు తండ్రికిదిలోకముల నొసంగుట కదాతనయునికన్నందులకు ఫలము. తండ్రియాత్మను సంతోషపెట్టజాలక బోతిమేయని చింతించుచుంటిని.

1వతలారి—కుర్రా! కనకసేనా! అమ్మాయీతారా! నేటితో మీయాయువుల చెల్లనున్నవి. నాచేతితో సుకుమారులగు మిమ్ము చంపజాలను. కార్మికుడే మిమ్మువధింపగలవాడు. మీరలు మీతుది

ప్రార్థనముల దయామయుడగు సర్వేశ్వరునకు నర్పించి సద్గతికి పోవుదు.

2వవెలారి—కానిమ్ము. మీ ప్రార్థనములు కయిదునిమి షములు గడువు సంగితి.

కనక—సచ్చిదానంద స్వరూపమున జగజ్జేగీయమానుండవై యాశ్రితజన కల్పతరువవనంబరగు చిదానందా! నీకిదె నాకడసారి నమస్కారములుగైకొనుము. (ఏడ్చుచు నమస్కరించును.)

సీ. ఆశ్రితజనరక్ష యఖిలలోక శరణ్య
సచ్చిదానందుండ శరణుశరణు
కల్పాంతమగుదాక కలియుగమునఁ కెప్డు
మానివిల్పెడితండ్రి శరణుశరణు
ప్రపంచమె నీవని ధ్యానించువారల
సాక్షిభూతుఁడవెదేవ శరణుశరణు
భద్రేభరాజంబు భయముపాపినతండ్రి
సరసిజనేత్రుఁడ శరణుశరణు
తే. గీ॥ ఆర్తి చింతించువాంఛాళి కభయమిచ్చు
కరుణామూర్తివి దేవరా! శరణుశరణు
శరణుశరణంబు మిమ్ము నేఁ జనక నెపు
కరుణనిస్సేర్చి మమ్మేల కావుమయ్య.

తండ్రీ! జగన్నాటక సూత్రధారివై జగములనెల్ల సృష్టించి సత్వరజస్తమోగుణంబుల వానియందావిర్భవింపజేసి యేమియు నెరుగనివాని క్రియ తటస్థమాత్రుఁడవై యూరకుండి తుదకు వారివారిక్రియల ననుసరించి శిక్షించుచుండువు కాదే! "నీవు నేను" యను భేదమెంతమాత్రము ను లేక సన్మార్గమున సంచరించు మునిపుంగవులను భవదీయసాక్షాత్కార సంతోషితస్వాంతులజేసి కైవల్యపదంబు నొసంగుదువు కాదే! బాలుడను. నీపదధ్యానైకమాత్ర తత్పరుడను నగునేను భవదీయ

యాజ్ఞానువర్తినైయుండే నీచరణారవిందముల సేవింపవచ్చుచున్నవాడ!
ఈదీనుననుగ్రహించి నీకరాలంబము నిమ్ము. ఈదీనుననుగ్రహించి నీకృ
పామృతమును వీనిపై గురియింపుము. తండ్రీ యాపద్బాంధవా! సృష్టి
స్థితిలయకారకా! దీనదయాళూ! నీవిదే నాకడసారివందనముల నందికొని
యీదీనునకే దారి జూపెదవో జూపి రక్షింపుము. రక్షింపుము. రక్షిం
పుము.

(నిమీలితనేత్రుడై నమస్కరించి మౌనము వహించియుండును.)

తారా—తండ్రీ! శరణాగతవత్సలా! ఆశ్రితపక్షపాతీ!

సీ. జగముల నిర్మించి జనుని భావంబున
యెరుగనశక్యుండౌ యీశుడెవడు?
కాలవిషంబును కంఠమందున దాల్చి
అమృతమితరులకిచ్చు యలఘుడెవడు
క్రూరులై దానవుల్ కూర్చెడికష్టముల్
తొలగిపోజేసెడి ధీరుడెవండు
సంసారపెన్నిలో సమసిపోవగనున్న
పశువులదరి జేర్చు ప్రభు వెవండు

గీ. రాతిలోనికి ప్రకాశమాతతముగ
నెవ్వడాసగుచు పెంచునో యెరుగబడక
యట్టి సజ్ఞానిచిదానందు డచ్యుతుండు
కరుణమముకాచి రక్షింప మరచునొక్కొ!

దేవా! మూర్ఖులగుమానవులీసత్కార్యమును నేజేసితి వాడు
చేయలేకపోయినాడని బీరములుపల్కుదురు. తామునిమిత్తమాత్రుల
మని యెరుంగరుకదా! రాజ్యలోభంబున బంధుస్నేహంబును పారద్రో
లితండ్రినికూడ జంపిరాజ్యమును చేకొని పాపమారాజ్యమును వారితో

మూటకట్టుకొని పోవుదుమని కొందరవివేకులు తలంతురు. కన్నులతేల వేసినతరువాత వారికేమి కావలయును.

ఆర్యజనశరణ్యుడవగు నిన్నుభక్తిసేవించిన పుణ్యాత్ములకి హాపరంబులమేలు చేకూరుకాదె! తండ్రీభవదీయ చరణారవిందములకిదేప్రణామిల్లెద! మాతాపితల బాల్యముననే గోల్పోయిన పాపిష్టియని యెంచక కాచిరక్షింపుము దేవా! నిన్నేనమ్మి యున్నదాన! అనాధనాథా! నీట ముంచినను పాలముంచిన నీకేను రాలు నీ పదములబడినది. తండ్రీ తండ్రీ జగన్మయా! కావుము కావుము.

(మోకరిలపడి మ్రొక్కును. కినక సేనుడిట్టులే కావించును)

1వ తలారి—ఆహా! యేమి వీరితత్వవిచారణ! ఈబాలుడుమరల ప్రహ్లాదుడే ఈయమసావిత్రియపరావతారము గా నోపు లేకున్న యీ కసుగాయలకేమి! వేదాంతధర్మచింత యేమి ? ఆహా! మరణాంతరమున దుర్మార్గులమగు మాకేగతి కలుగగలదు. అహా! ఉపరంభములై దైవచింత యినుమంతయు లేని నాబోటిదుర్మార్గులగతి యేమి! యముని చేనినుపస్తంభముల కౌగల్ప పెట్టుటయే కదా! తగినపండువ యిప్పటికైన దయామయుడగు యీశ్వరుడు నన్నీ యజ్ఞానాంధకారమునుండి బయటికి తీసుకొనివచ్చుచున్నాడు. (2వ తలారివైపునకుతిరిగి) తమ్ముడా వీరియందలి యమానుషతేజము నన్నాక్రమించినది యిక వీరలజంపి నేను దుర్గతికి పోవుటకు వెరచుచున్నాను. కాన నీయిచ్చవచ్చినటుల కావింపుము. నే బోయెదను.

2వ తలారి—అన్నా! నిజముగ వీరు దేవతస్వరూపులు. కానియెడల యింతటి చిన్నదనమున నింతటితత్వవిచారణ వీరలకుండబోదు. వీరలనెంతమాత్రము హింసించినను దయామయుడగు యీశ్వరుడూరకొనడు. ఒక్కసందేహము మాత్రము మనమును వేధించుచున్నది వీరల చంపక విడచి మనమెట్లు క్రూరసేనుని బొంగడగలము.

1వ తలారి—తమ్మన్నడా. కానిమ్ము. యిట్లుచేయుదము మనమే లవీరలజంపి పాపము కట్టుకొనవలయు. ఈయరణ్యమున విడిచిపోతి మేని యేశార్దూలములచేతినో వీరుభక్షింపబడుదురు గాన రాజునకప్పితార్ధ మును మనకుపాపవిముక్తియుకూడ కలుగగలవు.

2వ తలారి—కానిమ్ము! అట్లేచేయుదము. ఏదైనమృగమును జంపి దానికండ్లను కుమారసేనునకు గుర్తుగానిత్తము.

(తారాకనకసేనులు సమాధినుండి లేతురు.)

తారా—ఓయీ! తలారీ! జాగేల నన్ను తక్షణము జంపుము.

కన—అక్క చావును నాకన్నార చూడక పూర్వమే నన్ను ముందు చంపుము.

తార—తమ్ముడా! నిన్ను మొదట చంపుట న్యాయముకాదు. పెద్దదానిని నన్నుచంపికాని నిన్నుచంపుటకు నేనొప్పుకొనను.

కన—వలదు వలదు. తారా! నీవేలచావవలయు? నేనేముం దు స్వర్గమునకుబోదు ఓరీతలారీ! ఏలయట్లుచూచెదవు. ముందు నన్ను సంహారింపుము.

తార—నన్ను నన్ను. (కనకసేనుని కడ్డుగానిలుచును.)

1వతలారి—(స్వ) నిజముగా వీరుదేవతలుకానియెడల మరణ మన్న వీరికింతసంతోషమా! వీరలనేజంపజాలను. [ప్రకాశముగా] తారాకనకసేనులారా! ఏపాపమెరుగని మిమ్ముచంపి మేముపాతకము నకొడిగట్టుకొనలేము. మీరింతటినుండి యీపాండ్యమండలముమాత్ర ముమరలరాకుండ యేమూలనో తలదాచుకొని జీవింపుడు. పొండు.

[నిష్క్రమింతురు.]

(ప్రవేశము చారుమతి)

చారు—ఎట్లులెట్టులో యాదుర్మార్గుని బారినుండితప్పించుకొ నుటకు నాసేనియాభరణములు దాసికిలంచమిచ్చి దానివేషమున నీయ

రణ్యమును చేరితినిగదా? మానముకాపాడుకొనుట మగువకుపరమధర్మము. హా! ప్రియతనూభవ! కనకసేనా! నిన్నాక్రూరాత్ములు తలకొట్టదలచినప్పుడు "అమ్మా అమ్మా" యని యెంతగాయంగలార్చితివొకదా. కటకటా! నీయమ్మబ్రదికియుండియు జీవచ్ఛవమువొలె నిన్ను రక్షింతజాలకపోయెనుగదా? తల్లీతారా! యేధరణీపాలునో నీకుపరిణయముగావించి వైభవంబున పరిణయమహోత్సవము చేయదలంచినతింత్రిడియోగతించె. మిమ్ముకాలమరణపు పొట్టబెట్టి మీపాపిష్టి తల్లియింకను జీవించియున్నది అయ్యో! భర్తనుగోల్పోయినను నాడె మరణింపక మీకువేరుదిక్కులేదనుగ కారణమునగదా నింతదనుక జీవించియుంటిని. పాపాత్మురాలనగు నేనెట్లుమీకుదిక్కయితిని. నన్నువీడిపోవునప్పుడైన నొక్కడసారికౌగిలిచేర్చికొని మీమోముల ముద్దిడుకొను భాగ్యముగూడలేకపోయెనుగదా? అయ్యయ్యో యిట్టి దుర్భరశోకము నెట్లుపనయింపనగును పాడుదైవమా? నాకింక యెన్నియిడుమల వ్రాసితివి. ఇకనన్నెత్తికొనిపోవరాదా? ఛీ పాడుదైవమా నీకికబలవన్మృతియేగతి. నేటితో నన్నువీడుము. అయ్యో యేమినావ్యర్థాలపములు.

సీ. ప్రేయసీంయునినన్ను ప్రేమారబిల్చెడి
భర్తయా నన్నిట బాసిచనియె
అమ్మనిన్విడచినే నాటలకైనను
పోజాలననియెడిపుత్రుడీల్గె
తల్లిరోనన్నునీ తల్పంబుపందున
జేర్చుకొమ్మను తారచల్లిపోయె
క్రూరుడై పాపిష్టి క్రూరసేనుడునన్ను
పట్టచూచెడునింత పాపమనక

తే॥ గీ॥ యిట్టికష్టంబులన్నియు నెటులోర్చి.
పాడు ప్రాణముపై గల్గు భ్రాంతిచేత
కోరివచ్చితి తలదాచుకొనగ నడవి
నీచ మనమెట్లు చావగానిచ్చు నన్ను

ఇంకను యెన్నియిక్కట్లు పాలుగావలయునో. ఆహా! ఆపసిబిడ్డలనుద్ధరింతుననిగదా జీవించితి ఏమిచేయగల్గితిని? ఇంకను బ్రదుకుపైనాస యేల? ఇంకనురిబెట్టుకొని జీవముల బాయుదుగాక. అయ్యో! ఆత్మహత్యచేసుకొనిన రౌరవాదినరకములను బోదురని పెద్దలు చెప్పుదురు గదా? తెలిసియుకూడ యిటులచేయనగునా? ఎచ్చటనో తలదాచుకొని బ్రతికియున్నంతవరకు నాహరిని స్మరించుచు మేనుబాయుట మేలుకాదె? ఎటులజీవింతును? ఎవరునన్నురక్షింపగలరు? [ఆలోచన నభినయించి] ఛీపాడుమనస్సా! వెనవారిని బట్టుచున్నావా? ఎందరెందరు సతీమణులు తమభర్తలతో సహగమనము చేసిమరణింపలేదు? వారలకందరికిని నరకములే కలిగినవా? సాధ్వీమతల్లుల జీవనముల నాదర్శకముగా గొనునే నేలసంశయింపవలయు? బ్రదికియుంటినేని మరల నేదుష్టునిచేతనో పరిభవింపబడుటయేకదా? కానిమ్ము. నాకు మరణమే శరణముకాగలదు. జాగేలచేయవలయు [చెట్టునకురిబెట్టుకొనును] దయానిధీ! లక్ష్మీవల్లభా ఎన్నిజన్మములకయిన నన్ను నా ప్రాణనాథుడగు సుదయసేనునికే భార్యగాచేసి కరుణించుము. నా యనుంగు పుత్రులగు తారాశశాంకసేనులనే నాకుమరల బిడ్డలగానిమ్ము దేవదేవా! ఆపద్బాంధవా! శరణాగతబిరుదాంకా! రక్షింపుము రక్షింపుము రక్షింపుము.

(ఉరిపోసుకొనుటకు సంసిద్ధురాలయియుండును)

[విజయపాలుడు తన సహచరులతో ప్రవేశించును.)

విజయ—సేవకా ! మదీయ యీప్సితమునకనువుగా వచ్చుచున్న యీ యేకలమును జూచితే ? దీనినిప్పుడ నొక్కసునిశితశరమున గ్రుక్కఁకగించి భవానికి సమర్పింపగలను ఆహా ! యెంతటి సుదినము? ఎంతకాలమునుండియో ప్రయత్నించుచుండ నేటికి "వెదకబోయిన తీగె కాలికితగిలినట్లు వచ్చుచున్నదిగదా ? దీనినే నీచైత్రమున భవానికి సమర్పించితి[illegible] నాకును నారా[illegible]సకును గూడ మేలుచేకూరగలదు. కానిమ్ము ([illegible]) సేవకా యిటు యిటు. యీమూల దాగుకొనుము పందిమొదటబడి బ్రతుకుదువా ? మూర్ఖుడా ! యేల ముందునకు పోవుదువు.

సేవ—దేవా! క్షమింపుము. ఎంతబలిసియున్న దానవరాహము! ప్రభూ దీనినర్పించితిమేని మనకు కాళి సుప్రసన్నురాలు కాగలదు, తడవేల దానిపైబడి చీల్చిచెండాడుడు.

విజయ—(బాణమును ప్రయోగించుట నభినయించి) ! ఆహా ! మదీయబాణఘాతమున నావరాహము కూలినది. సేవకా ? నీవుపోయి యాయేకలమును జాగ్రత్తపెట్టుము. తల్లి భవానికి సమర్పింతము. నేనిదే యరణ్యాంతర్భాగములకు బోయి సంజాళ్ళకువలయు మృగముల జంపి తీసుకొనివచ్చెద.

సేవకు—చిత్తము. [నిష్క్రమించును.]

విజయ—[ముందునకు బోవుటనభినయించుచు ముందునకు జేరి పారిచూచుచు] ఓహో ! వాకీవిపినభాగమున నొక కుసుమకోమలిదృష్టిగోచరంబగుచున్నదిగదా. ఇట్టి కీకారణ్యమున నెప్పుడును మనుష్యసంచారమును నేను చూచియుండలేదు. ఈ మానినీమణి యెట్లీ కాననప్రదేశమును ప్రవేశింపగలిగె. కాదు కాదు. ఈమె మనుష్యభామిని కాదు. వనదేవతయైయుండనోపు. కానిమ్ము. ముందు

నను బోయిచూచెద [తత్తరపాటుతో] అయ్యో యేమి నిజముగా మనుష్యాంగన యురిపెట్టుకొని చావనుంకించుచున్నది. ఇట్టి యబలామణిని కాచి రక్షించుటకన్న వేరొకసుకృతమున్నదా ? ఎట్లులైన నామె నోదార్చి రక్షింపవలయు ననిసిన యూపడతిమీను వాయు(పరుగు పరుగున బోయి యూమెను సమీపించును.)

(చారుమతి మెడనురియందు పూర్చిలాగుకొనుటకు సంసిద్ధురాలై యుండును.)

(విజయపాలుడు ప్రవేశించును.)

విజయ—తల్లీ ! యేలయిట్లాత్మహత్య కావించుకొనజూచెదవు. నీకేదైన కష్టము సంప్రాప్తించినయెడల నీభ్రాతృతుల్యుండగు నీవిజయపాలుడు నిన్ను రక్షింపగలడు. అక్కా ! నీవు మరణించినయెడల నేనిదే నాకరవాలమున పొడుచుకొని మరణింపగలను. (అనికరవాలమును పైకితీసి చారుమతిపాదముల వ్రాలును.

చారు—అయ్యో ! నీవునిజముగా నాయిను జడవే కానిదుఃఖము చే తపించుచున్న యూ పాపిష్టినుద్ధరింపజూడకుము. నేనుమరణించుట తప్ప నాకు వేరుగతిలేదు భర్తయూ మరణించెను. ముక్కుపచ్చలారని నాముద్దుబిడ్డలూ క్రూరసేనునిచే వధింపబడిరి. ఇకనేనేల యూపాడుజీవముల విడువరాదు.

విజయ—అక్కా ! భయమువలదు. దీనులపాలిటి కల్పతరువనంబరగు దేవదేవుడే వారలరక్షింపగలడు. నీవుమరణించుటజూచి నేజీవింపజాలను. నన్ను కావదలతువేని నావెంటవచ్చి నాబిల్లలను పెంచి పెద్దవారలచేయుము. లేదేని నన్నునీతోడ నేకొనిపొమ్ము. ఆత్మహత్యకింకొక నరహత్యతోడగును.

చారు—(స్వగతమున) ఏమిదైవగతి. చచ్చుటకుసిద్ధపడియున్న నన్ను మరలజీవింపజేయుటకు పరమాత్మునకేదియో విశేషకారణము

న్నది. ఈతనిమాటలు నాబిడ్డలక్షేమమును సూచించుచున్నవి. అయ్యో ! యింకెక్కడిబిడ్డలు. నే ప్రాణములుబాసితినా నాతో యీతడుగూడ మ్రగ్గుటనిశ్చయము. ఈతడుచచ్చెనేని యీతనిభార్యాపుత్రులు వీనికొఱకు దుఃఖించుచు ప్రాణములువీడుదురు. ఆపాపముగూడ నన్నుజుట్టుకొనును. ఏమిచేయుదును. వీనివెంటపోకతప్పదుగదా. కానీ యిట్లనెదగాక (ప్రకాశముగ) అయ్యా ! నేనుచచ్చిన నీవేలచావవలయు ? నాకై దుఃఖించువారలెవ్వరును లేరు దారాపుత్రాదులవీడి మరణింపనుంకించుట నీకు ధర్మమా ? నాకు నాబిడ్డలయాశ లేదుగదా ?

విజయ—[స్వగత] ఆహా ! మంచియుపాయము దొరికినది. ఈవిధముగనే యీయమను రక్షింపవలయు. [ప్రకాశ] అమ్మా నీమరణమునకు పరితపించు వారలెవ్వరును లేరా ? అట్టి మాటలాడవద్దు. నీకున్న వారందఱును కలరు.

చారు—లేరు——(ముఖమున నాశ కనుపించును)

విజయ—ఇక్కడవారెవరును పరితపింపరని తలచుచుంటివా ?

చారు—నేను నీకెట్లక్కఱకగుదు ?

విజయ—అనాథవగుటచేతనే యక్కఱవు. నీవు మరణింపదలంచుట యుచితము గాదు. సాధ్వీమతల్లీ! నీపాదధూళిచే నాగృహమును పవిత్రము చేయుము రమ్ము.

చారు—(ఊరకుండును)

విజయ—అక్కా ! సంశయమేల రమ్ము. నాగృహమున నీకు తగిన సౌకర్యములు దొరకవనియా నీ సంశయము.

చారు—అది యెన్నటికిని కాదు.

విజయ—అట్లయిన సంశయమేల. రమ్ము.

[నిష్క్రమింతురు]

తారా కనక సేనుల పునః ప్రవేశము.

కనక—అక్కా చూచితే! ఈశ్వరుడు దయామయుడను, యాశ్రితజన కల్పతరువును ననుట కిదియె దృష్టాంతము కదా! తను నమ్మికొలుచు భక్తుల కెన్నికకైన కష్టములు రానిచ్చునా? ఆపద్బాంధవుడగు దయామయుని కరుణాతిరేకమున "పులినోట బడియు" తప్పించుకొనగలిగితిమి కదా! కరుణామయుడగు దేవదేవునకు మరియు కృతజ్ఞతాభివందనముల నిదె యర్పించుచున్నవాడ.

తార—తమ్ముడా! నీవనునది నిశ్చయము. ప్రథమమున తండ్రిని గోల్పోయితిమి. తరువాత తల్లినుండి కూడ తరుమబడితిమి. తుదకు వధ్యశిలను జేరి మరణింప సంసిద్ధులమై యుండ మనల కాపాడి బ్రోచిన యానిర్వ్యాజపరోపకార పారీణుడగు ఆచానందునకు మదీయవందన సహస్రములు. దేవా! తల్లిదండ్రుల గోల్పోయినను భవదీయ కృపాతిరేకమున ప్రాణముల బాయకుండ కాచి రక్షించితివి. అనవరతము మమ్మీ కష్టపరంపరల నుండి దరిచేర్చి రక్షింపుము.

కనక—తప్పక రక్షించును ఇక మనకు భయముండదు.

తార—సోదరా! ఆ భయశార్దూల క్రూరమృగాకర్ణసంచలిత మగు నీకారడవిని మనము ప్రాణములతో బ్రతికి జీవింపగల మనియే నా సీయాశయము చూడుము.

సీ. హృదయ విదారక హేతువై కనుపట్టు
భూతిలక్రియ దోచుభూరుహములు
ప్రళయకాలమునాటి కాళికారూపంబు
దలపింపచేయుకాంతారసీమ
శార్దూలరావంబు శ్రవణంబుసోకిన
గ్రుంగుకుపై యాశను గొరదోలు

త్రాగను నీరంబు తినగ తిండియు లేక
 మలమల మాడును మనుజుఁడిచట

గీ. నిచటఁ బోయిన మృత్యువు నెదుట నిలచి
 ప్రేమి గిచేస్సికొన చూచు తనమృత్యుగహ్వ
 రమున జొచ్చి వెలుపలకు రావ గాన
 మరణమే కాక మనకిఁక శరణము లేదు.

కనక—సోదరీ! ఇంతకుపూర్వము సహించితిమి మనమిట్టులేకదా చింతించుచుంటిమి. తుదకు సపమాతలారుల మనసు కరగి కాదే మనలవిడిచిపెట్టిరి. కానిమ్ము ముందునకుబోయి పాంథులు నడచుమార్గమే దైనను గనిపెట్టి నావాంఛితిబోని యేపురమైన జేరితిమని నేను సైన్యమున ప్రవేశించి నిన్ను పోషింపగలను. పద పోదము (కొంత దూరము నడచి) అక్కా! యీ నేరేడుఫలములఁ గొన్నిటిని భుజించి యింత నీరము త్రాగితిమేని నేటికి మన క్షుద్బాధ నివారించగలదు.

(నేరేడుఫలముల గొనివచ్చును ఇద్దఱుతిందురు.)

తార—క్షుద్బాధ నివారించినది గాని తమ్ముఁడా? మిక్కుటమగు దాహమగుచున్నది యీచుట్టుపట్ల నెచ్చటనైన కాసారమున్నదేమో చూచిరమ్ము. ఒక్కింత జలము త్రాగనిచో నా మేనప్రాణములుండవు

కనక—అక్కా! యిచ్చటనే కూర్చుండియుండుము. నేఁబోయి జలముల నిమిషములోఁ గొనితెత్తును.

తార—తమ్ముఁడా! జాగ్రత్తసుమా! శార్దూలాదిక్రూరమృగములకిరవైన యీ ఘోరారణ్యమున నెట్లు ప్రాణములు దక్కించుకొనిరాగలవో యని సంశయించుచున్నదాన.

కనక—అక్కా! యేమియు భయములేదు. నీవిచ్చటనే కూర్చుండియుండుము. ఎచ్చటికిని కదలవలదు. కరవాలము నాచేతి నున్నంతవరకు శార్దూలములుగాని గేర్దూలములుగాని నాయెడకు రా వెరచును.

నీవు మాత్రము మిచ్చటనుండి యొక్కయడుగైన కదలవలదు. జాగ్రత్త. నేబోయివచ్చెద.

నిష్క్రమించుచున్నాడు.

తెరపడును.

ప్రవేశము అగ్గిరాముడు జయరాముడు మైరాముడు అను
ముగ్గురు దొంగలు.

అగ్గి—ఓరే జయన్నా! నేఁటాల్రి యీయేల మేమెదప మొగం చూచాంరా. టికిగురు ఒక్కడిబుర్రకాయేనా తెగయ్యాలేదు.

జయ—అగ్గన్నా! ఇవి పపిష్టిరోజులా నాయనా! తల్లిసిగగొయ్య నంటవనిన్న దాన్తనన్న చెక్కాపొద్దున్నుచి సాయంత్రందాకా అదేసరదా ఒడిగుం. తరివాత బోడగుంపు కొబ్బరిపుచ్చెల్లాగ నరికేసాము రాబాబు.

మైరా—ఓరీ! జయన్నా ఏటి ప్రతాపలు పలుకుతారు. నాసంగతి తెల్దూ

లొట్టిడి కల్లుతాగానలో కానజయించినే ఎదిగదీ మజా
పట్టుకోకుండాను పరుగెత్తుతాన్రోరి
తలచుకొన్నానంటే తలలు నరికేసినే
దారిపోయేవారిదోచుంటాను

జయ—ఓరి నీతస్సా చెక్కా నీవేపాటోరి అంతబలముకలోడివి. నాసంగతి ఎరుగవు కావ్రోను,

కోటగోడలుదాటి కోశాగారస్సి నే
దోచు కెచ్చి యోరిదొరగారికిత్తాను
కనబడినవారిని కదుమెలకువగి దెచ్చి
తల్లికి బలియిత్తు తమ్ముడ ఉసర!

అగ్గి—ఒరేజయన్నా ! మాబాగా గావకముచేసినావురా. ఒక్రేయి. యీయేలరాత్రి దానితస్సాచెక్కా మనయిలయేల్పు మారమ్మ నాకల్లోకొచ్చి "ఒరేబకేఽగ్గనా" నువ్వునాకీయేల యేక్నైని మంచి అందంకలదాన్ని బలిచ్చినావంటే నిన్నునేను రాజునుచేసేత్తానంది కనుక ఆఅమ్మోర్నొక్కసారి పారిధించి ఎక్కడైనా నెలికి ఒకమంచి షోకైన చిన్నదాన్ని బలెట్టేద్దారి.

జయ—అవునండి దొరగాడు. అలాగేసెద్దారండి.

అగ్గి—ఒరే మనఅమ్మోర్ను మంచిమహత్తముగల తల్లిరా. ఒరే పాడండ్రా

అర్ధరాతరమనకి అమ్మవారుతల్లి
కాచిరచ్చిత్తుంది కన్యబిడ్డన్ని

(అందరుపాడుదురు.)

మనముకోరాగానే మారమ్మతావచ్చి
ధనముగుమ్మరించు దైవంబుబాతి

[అందరుపాడి చిందులుతొక్కుదురు,]

మైరా—ఔనోరి అగ్గన్నా జయన్నా.
మారమ్మమ పాలిదైవంబురో.
ఓరేయి ఇంకెందుకురా ఆలోసించడం పిల్లల్లాగ అమ్మోర్నుపాదాలు కొలల్సిందే.

అగ్గి—ఒరేయి—. ఊరుకోండూరి కోంద్రా ఎక్కడో మనిసి అల్కుడు తగులుతోంది.

జయ—దొరగారు పసిపట్టడంలో దొడ్డబైరవం

మైరా—కాదంట్రామరి. అందుచేతనేమరి మానకుపబ్బువైనాడు.

(దొంగలుదాగుకొందురు.)

తారప్రవేశించును.

తార—అక్కటక్కటా! నీరములదేబోయిన తమ్ముడు కనక నేనుడింకనురాడయ్యె. ఏదుష్టమృగముల వాతనోబడియుండడుకద! అయ్యో! ఏమనితలంతును?

సీ. ఆటలాడైనను అక్కసన్నిడువని
తమ్ముడునేడేల తడసెరాక?
ఒక్కకంచంబున నక్కతోడనె కాని
కుడువననెడి తమ్ముడెడనుండె?
తండ్రిగోల్పోయిన తల్లినిపీడిన
తారభయముబాపు తమ్ముడేడి?
అక్కనీవిటనుండు నడవికిబోయి నే
నీరుతెత్తును తమ్ముడరిగెనటకు?
గీ॥ కటకటాయేమి రాడయ్యెకాననమున
దారిశాసియు నక్కనుచేరలేక
ప్రాణములువీడకాబోలు పాపమయయొ
తారయేనానిమృతికిల కారణంబు!

కట్టా! తమ్ముడా! నేనేనీమృత్యువునకు కారకురాలనయితినిగదా! నాపాపిష్టిపిపాసతీర్చుటకుకదా నిన్నునీరు తేబంపితిని? అయ్యో! నేను కూడనీతోడనెవచ్చితినేని నిన్ను రక్షించుకొనజాలియుందును గదా! అయ్యో! తల్లిని తండ్రిని తుదకు సహోదరునిగూడ గోల్పోయి నేను జీవించియేమిలాభము? (కొంచెముసేపుండి) అమంగళము శాంతించు గాక! నాసోదరున కేయాపదయు సంభవించియుండదు. బాలుడగుటచే మార్గముతప్పి పరిభ్రమించు చుండనోపు. నేబోయి వానిని కలిసికొందును. ఓహో! ఇచ్చట మనుష్యులయడుగులజాడ కనబడుచున్నది.

ముంచునకుబోయి తీసికొని వారినిం గలిసికొని కనకసేనునియందంత మర యుదుగాక ! (అని పొంచుకొనచుండును.)

(అగ్నిరాముడు, జయరాముడు, మైరాముడు బంధువులతో ప్రవేశింతురు)

అగ్ని—ఎవరు నీవు. నీపేరేమి ?

జయరా—ఓహో !

తార—[స్వగతము] వీరు దొంగలు కారు గదా ! వీరి వైఖరి చూచిన యట్లుగానే యగుపడుచున్నది. మాయోపాయమున వీరి చరిత్ర తెలిసికొందు గాక. అన్నలారా ! మీరేమి చేయుచుందురు ?

మైరా—అమ్మా! మేము కాయస్థులము. ఈఅడవిలో కట్టెల గొట్టుకొని, వాటినమ్ముకొని జీవించుచుందుము.

తార—అయ్యో! మీకెచ్చట నైన నావలె నేయుండు బాలుడు కనంబడియెనా ?

జయ—అవును నీవలె యుండెను.

మైరా—ఇదే మార్గము.

అగ్ని—నిజము.

తార—అన్నలారా! అతడు నాతమ్ముడు. ఎట్లైన నన్ను నన్ను వానికడకు గొంపోవుడు. మీకు యీనగలన్నియు నొసంగెదను.

అగ్ని—[అనుచరులకు సంజ్ఞచేయును.]

జయ—అమ్మా! మేము పోవలయును. ఈతడు నీకు మార్గము జూపగలడు. ఏవినగలు.

(తార నగల నిచ్చును)

అగ్ని—(వెనుకకు తగ్గి) ఏవిరా ! అమ్మోరికి నైవేద్యం యివ్వాల. రెండుకుండల కల్లు, మేకపోతు తీసుక్రా. ఇంతట్లో అమ్మాయి పని పట్టి బలి యిస్తాను.

[నిష్క్రమింతురు]

కాళికాలయము.

(ప్రవేశము. అగ్గిరాముడు తార.)

తార — అయ్యో! ఇచటనే కదా! నాతమ్ముడు పడియుండె నని చెప్పితిరి. తమ్ముడా! తమ్ముడా! (పిలుచును)

అగ్గి— ఇంకెక్కడి తమ్ముడూ! ఎక్కడ నచ్చాడో! ఏపులో మింగేసుంటుంది.

తార—హాతమ్ముడా! నా కడనారి యాశ గూడ నిరర్థక మయ్యె గదా! అయ్యో! పాడు దాహము. ఇందుకొరకే గదా నిన్నంపితిని. ఏదుష్టమృగము వాతబడితివో. ఓయీ! నన్నిప్పటికి గొనికొని పోవు చున్నావు.

అగ్గి—చంపుటకు.

తార—ఓయీ! నన్ను చంప నీకేమి లాభము గలుగును? కలయునేని నా యీ యాభరణముల నన్నిటిని గొనికొనుము.

అగ్గి— నాకేవేమీ అక్కర్లేదు. నినుబట్టె మ్యాల. నాకు శాన పబ్బున్నాది. తెలుసునా? నడు. అమ్మోరికి మొక్కు.

తార—అయ్యో కష్టములపై కష్టములు కలుగుచున్నవి. కట కటా! ఎటుల సైరింతును? తండ్రి చనిపోయిన నాటినుండియు నాగతి యిట్లే యున్నది కదా. దేవదేవా! తలారుల బారినుండి రక్షించి నావు. ఈయాపదనుండి నన్నెట్లు సముద్ధరింతువో తెలియదు.

సీ. అల్లారు ముద్దుగా నకట పెంచినతండ్రి
పాపిష్టినౌ నను బాసిపోయె
తండ్రిబోయినగాని ధైర్యంబుచే తల్లి
ప్రేమ పెంచగ నామె పాయవలసె
తల్లివిడిచిన గూడ తమ్ముడే దిక్కను
కనక సేనుడు కూడ కానరాడు

కనకసేనునిజూడ కాననంబున కేక
సంభవింపగనుండె చావు నేడు

గీ. అక్కటక్కట విధిని నేమనగవలయు
బట్టతలవాడు తా నిటని కట్టెచేర
పాముపడి తల బ్రద్దలై పగిదినాకు
కలుగనున్నది దైవమా! కరుణలేదె ?

కటకటా ! నామృతికి నేనే కారకురాలనైతి గదా ? అయ్యో! అయ్యో ! (అని మూర్ఛిల్లును)

(తేరుకొని) అన్నలారా ! ఆసంగతి మునుముందే నుడివియుండినచో నచటనే ప్రాణముల బాపియుందును కదా ?

లగ్గి—ఇప్పుడైతే మాత్రమేం ? ఆగితే పడుతుంది.

తార—దుర్మార్గా! ఏమని పలికితివి?

అగ్గి—ఏం ?

తార — దారి తొలగుము. నేబోయెదను.

అగ్గి—అబ్బో! యేసాలు దొంగరాముడు దగ్గరనా యేంటి ?

తార.—[స్వగత] అయ్యో! ఈతడు దొంగయా ? దురదృష్ట వంతురాల నగు నాకెట్టి మోసములు సంభవించుచున్నవి ? (ప్రకాశముగా) ఓరీ! దొంగా! పాంథుడ వని నమ్మితిని కాని పయోముఖ విషకుంభమని యెరుంగను. కానిమ్ము. నీదుర్మార్గమా జగన్మాత యే కన్నులార వీక్షించి నీవంశ నాశనము చేయగలదు. పాపిష్టుడా! హేయమగు యీశరీరమును నరకెదవుగాని యంతరాత్మను నీవేమి యుచేయజాలవని నమ్ముము. తల్లీజగన్మాతా ! కాళీ ! నీవునాశరీరమే యాహారముగా కోరెదవేని నేనిచ్చుటకు వెనుదీయుదానను గాను. ఓరిదుష్టుడా ! నీవుచేయ దలంచినదంతయు చేయుము. సంసిద్ధురాలనై యున్నదానను.

అగ్గి—సరే ! నీనోటమ్మాట నీవుసత్తానంటున్నావులెక్క, నాకెందుకాలోచన. ఒక్కయేటేసేసి అమ్మోర్కిన్నైవేద్యముచేసి యింతకల్లుత్రాగి సుఖంగాఅమ్మోరెదుట పాటపాడుకుంటూ కూకుంటాము. కాని అమ్మోరుతల్లి ! నువ్వుకోరినప్రకారము బలెట్టేత్తున్నా ! నామాటనిలుపుకుంటున్నా నీమాటనిలుపుకొని సన్నేలాగురాజును సేత్తవో సూత్తాకదా (ఖడ్గమునుపైకెత్తి తారనుజంప నుంకించును.)

విజయసేనుడు ప్రవేశము.

విజయ—

ఉ॥ ఓరిదురాత్మ నీవిటులనూరకయీలలితాంగి జంపగా
గోరియుపాంధువోలె కడుకూర్మినటించియు ఘాతకుండవై
ఘోరముగాను నీవునిటకోమలిజంపగసాహసించితే
వీరకులావతంస మగువీరుడువచ్చెను కాచుకొమ్మికన్.

పాషండుడా! యీయరణ్యమున నోరెరుంగని యీయబలామణిని చంపదలంచుటకు నీకెట్లుమనస్సొప్పినది. కోమలంబగు నామానినీమణి ముఖమునుచూచి యెట్టిదుర్మార్గునకైన కరుణారసముపొంగి పారలివచ్చునుగదా. మూర్ఖుడా ! ఈమెనుజంపి నీవేమిమూటకట్టుకొనదలచితివి. కాలమాసన్నమగుచే కాలుడుకన్నుగీటునాయేమి ? హంతకా ! నిన్నిదే యమునిమందిరమున కతిథినిగావించెదచూడుము. విజయసేనునేమిగా తలంచితివి. కాంతామణీ! నీకొక్కింతయైన యాపదలు కలుగనేరవు. నామేనప్రాణములున్నంతవరకు నీకడకెవ్వడును రానేరడు. ఇటురమ్మా. (తారనుదగ్గరకు చేర్చుకొనును.)

అగ్గి—ఓరీ ! ఎవడవురానీవు. అగ్గిరావుణ్ణి యెరుగవకావోను. జాగ్రత్త. అమ్మోరుతల్లికిబలిచ్చే దాన్నికాపాడుతావే! చూద్దాము. ఉండు. ఇదిగో మాజయరాముడు మైరాముడు వచ్చేకనీపనిపట్టా.

విజయ—ఓరీ ! తుచ్ఛుడా! జయరాముడేమి చేయగలడు వైరాముడేమి చేయగలడు. చూడుము నాహస్తలాఘవము. (అగ్గిరాముని తల నరకును, అగ్గిరాముడు పడును)

తార—ఆపద్బాంధవా! ఈ కష్టములను కాపాడుటకు వచ్చిన యా శ్రీహరివే నీవై యుండవలెను గాని కేవలమనుష్యమాత్రుడవు కావు. నీకిదే నా కృతజ్ఞతాభివందనములు.

విజయ—లలితాంగీ! నే విజయసేనుడను వాడను. కళింగదేశాధిపతిని. నీ వెవ్వరివి? నీ వెట్లు వీరికి చిక్కితివి? విపులముగా చెప్పుము

తార—అయ్యా! నేను పాండ్యదేశాధిపుడగు ఉగ్రసేనుని కుమార్తెను. కొన్నాళ్ళకు నా పినతండ్రి నాతండ్రిని చంపి తల్లిని నన్ను నరణ్యమున బంపెను. కాని తలారులు దయార్ద్రమున మమ్ము విడిచిరి. నా తల్లి కొంతసేపునకు నాకు దాహము తెత్తునని చెప్పి యీయరణ్యమున పులిచేత భక్షింపబడెను, ఆమెను వెదకుచు వచ్చుచున్న నాకీగతి సంప్రాప్తమయ్యెను, దైవానుగ్రహమువలన మీదాక్షిణ్యమునను ప్రాణము కాపాడబడెను, ఇదియే యీ దురదృష్టవంతురాలి చరిత్రము.

విజయ—ఓ కోమలాంగీ భయము లేదు సమయమిచ్చట మాటలాడుచు మోసముపాటిల్లును ఏ క్షణమైనను వైరులు మనల ముట్టడించగలరు రమ్ము పోదము.

విజయసేనుడు తార నిష్క్రమింతురు.

చేత నీరముల నొద్దనుంచుకొని కనకసేనుడు ప్రవేశించును.

కనక—అమ్మయ్యా! ఇంత నీరు త్రాగగనే ప్రాణములు తేరి వచ్చినవి. ఆహా! ప్రాణులకు ముఖ్యముగా కావలసిన అన్నపానీయములు కదా. అత్యావశ్యకములగు నా రెండే కదా యీయరణ్యమున కరవు ఏకందమూలములనో తిని యింత నీరము త్రాగి నిమాయాలాగున నే ప్రాణముల

నిలుపగలము. ఒకటిరెండు రోజులిట్లు కాలము గడిపితిమేని తుదకే పట్టణ
మో చేరుదుము అచ్చట నేరాజసేవయందు ప్రవేశించితినేని అక్క
తారకే కష్టములు రాకుండ కాపాడగలుగుదును. పాపము అబలయగుటచే
నడవినినడువజాలక యెంతయిబ్బందులబడినది. కంటకములచే నిండియు
న్నయీ ఘోరారణ్యమున నడచుటచే నామె మృదుపాదము లెంతనొ
చ్చినవో కదా! కటకటా నాసహోదరి మోము సూర్యాతపమునకోర్వక
యెంతకమలియున్నదో కదా. ఇంతయాననేల? నాశరీరమే యలసిపోయినది.
నే నేముందునకడుగిడజాలనిదుస్థలమునున్నాను ఒక్కింతసేపు యీ
చెట్టునీడ కూర్చుండి శ్రమదీర్చుకొని పోయెదగాక (చెట్టుక్రిందకూర్చుండి)
అయ్యో! అక్కకు నీరుతెచ్చుటకు బోయి యీవెను బాహాము కేకపూ
ర్వమే యేనెట్లాయాసము తీర్చుకొని సుఖంబుండగలను. ఛీ! పాడుశరీరమా!
తమ్ముడే ప్రాణమనుకొను తారాసహోదరిని పిపాసపాలుగావించి
శ్రమదీర్చుకొనను చెల్లునా? వలదు నడువుము నడువుము (మెల్లమెల్లగా
నడచుచుని) ఆహా! సమీపించితిని. ఇదుగో యీరసాలసాలము దీనిప్ర
క్కనున్నదే జంబూవృక్షము. దానిక్రిందనే కదా నేవచ్చువరకు నుండుమ
నినే జెప్పినది. నేరేడుచెట్టును సమీపించును. ఏదీ! అక్కయేదీ! యీ నే
రేడుచెట్టు వద్దనే కదా మేము ఫలముల దింటిమి. ఇంతటిలో నామె
యేమయి యుండునోపు. భయమయిన నేపొదయందయిన దాగి యున్న
దా యేల? అక్కా తారా! అక్కా అక్కా- ఏమి జవాబు లేదు.
[దుఃఖము] కటకటా అక్క యేమాయెను. పాపాత్ముడగు
నీ క్రూరసేనుని విడచి అక్క యెటు బోయెను. తల్లిదం
డ్రులుచని పోయినను కడుగారాబమున ముద్దుతమ్ముని చూచు
మదీయ సహోదరి యేమయినదో కదా. నేనింతవరకు తడసితినని
నన్ను వెదకుటకు పోయియుండదుకదా. ఏవన్యమృగమో యామెను
భక్షించి యుండదు కదా. ఇంతకును నేనే కదా కారకుడను. త్వరగా

తిరిగిరాక నెమ్మదిగా వచ్చి ననాయట్టి మందమతికి సుగుణాలవాల యగు తార యెట్లు దక్కగలదు. కటకటా యెట్టులో యిరువురము బ్రతికితిమి కదా యని తలంచితిని గాని యింతలోనే యామె మృత్యు వాత బడునని యెరుంగను గదా! ఛీ పాపిష్ట దైవమా! గోరుచుట్టుపై రోకలి పోటన్నట్లు తల్లిదండ్రుల నోల్పోయిన నాకే యీకష్టముల తెచ్చి పెట్టవలయునా. పాపిష్టివిధాతా! యింతకన్న నన్నేమి చేయ గలవు.

సీ. బాల్యంబునుండి నాబాగు గోరెడు తండ్రి
కూరిసేనుడు జంపె క్రూరుడగుచు
అన్నజంపియు కసి నకట వీడక మమ్ము
కాననంబున జంప ననిపెగాదె
మమ్ముచూడగ లేమి మాతల్లిజీవముల్
బాసెను కాబోలు పాపమయ్యొ
పానీయములనేను పడతి తారకు దేవ
వెడలి యుండగనామె విడచెజీవ

గీ. ఇన్నికష్టంబులన్నియు నెవడుకూర్చి
వెతలపెట్టగ చూచెడు నతడెచూడ
దిక్కునాకని తలచి యాదేవదేవు
విడుచువాడను ప్రాణముల్ విధిదలంచి

నిర్భాగ్యుడనగు నేనేల యింక యీపాడు దేహమును విడువరాదు. యీనదియందు పడి ప్రాణత్యాగము కావించెద. అక్కా తారా! భయము వలదు. నీవెను వెంటనే వచ్చుచున్నవాడ. (సమీపమున నున్న నదియందు దుముకును

తృతీయాంకము సంపూర్ణము.



శ్రీరస్తు.

కనకతార



చతుర్థాంకము.

—:)o(:—

ప్రథమరంగము.

ప్రవేశము మాలతి, మంజరి, చారుమతి

మంజరి—అమ్మా ! చారుమతీ, నీకేమియు కష్ట లోపములు కలుగుచుండుట లేదుగదా. నిన్ను చూచి నప్పటినుండియు. నాయనుంగు శిశువగు రాముడు నిన్నే "అమ్మా అమ్మా" యని పిల్చుచున్నాడు. కావున నీవే వాని తల్లివై వాని యన్నపానీయముల యందు శ్రద్ధవహించి కాచుచుండుము. బాలుడు దుడుకుతనమున నేమైన యన్న కోపగించుకొనకుము.

మాలతి—అక్కా చారుమతీ ! నాబిడ్డలకూడ నటులే చూడుము.

చారు—అమ్మా ! మంజరీ ! మాలతీ ! నాకేమియు లోపము కలుగుటలేదు. మీబిడ్డల చూచినప్పటి నుండియు నాయనుంగు శిశువులగు తారా కనకసేనుల మఱచి సుఖంబున నున్నదానను. ఇందులకు మీకనేక కృతజ్ఞతాభివందనములు. కాని నామనస్సున నొక్కయంశము మాత్రము బాధించుచున్నది.

మంజరి—అమ్మా! ఈనిర్భాగ్యురాలగు మంజరి మూలమున నీకేదైన బాధకల్గిన తత్క్షణ మీమెను మ దలించి కాపాడుము.

మాలతి—నీకెప్పుడు నేదో యొకసంశయము బాధించుచునే యుండును. ఆమంజరికిని నాకును సరిపడినది.

చారు—మీకు కోపము వచ్చినను సరే. మంజరీ మాలతులారా యిటు వినుడు. మీరలిద్దరు విజయపాలుని భార్యలు. ఇద్దరు నన్యోన్యముగా నక్కచెల్లెండ్ర వ్రీతె మెలగవలయునని నాఆశయము. కాని నాయాశయు మెన్నటికిని ఫలించునని తలంచుటకైనను వీలుకాకున్నది. మాలతీ! మంజరిమాట యన్న నీవు కసరికొట్టుదువు. మీరలిద్ద రన్యోన్యము మైత్రి లేకుండ నిటుల తగువులాడుకొనుచుండిన మీభర్తయగు విజయపాలుడు రాజకార్య నిమగ్నుడగుటయేకాక భార్యాకలహ నివారకుడు కావలసివచ్చును. కావున నాతనిమనస్సు పాడుచేయక యన్యోన్యముగా నుండుడు. దిక్కులేక మా పంచ చేరియున్న నీవా మమ్ము నిమంత్రించుటయని యనవలదు. మీభర్త విజయపాలుని యాదేశానుసారము నానే మీకీ హితోప దేశమును చేసితిని.

మంజరి—చారుమతీ! నీవనునది సత్యము. నేనింతటినుండి మాలతినేమియు ననను. గృహకార్యము లనేకములు చేసికొనవలయును. కావున పోదము. [నిష్క్రమింతురు]

మాలతి—ఓహో! ఏమి? యింటతిని యింటివాసములు లెక్కపెట్టు యీదుర్మార్గురాలగు చారుమతి యసందర్భప్రలాపములు. నేను మాలతియేమన్న కసరికొట్టుదునట. తానట న్యాయాన్యాయ విచక్షణ చేయుజాణయట. నాసవతి యగు మంజరియన్న నీమె కెక్కువయిష్టము. దీని కేయననేల? నానాధుడగు విజయపాలుడు సయితము మంజరికి కుమారుడు కలిగినప్పటి నుండియు ననేకవిధముగా చూ

చుచుండు. ఈపాపని కడతేర్చితినేని యాతడు నాబిడ్డల యందును నాయందును మాత్రమే మమతగలిగియుండును. వీనిని చంపి వీని నగల నాచారుమతి గదియందు పడవేసితినా ! దానితో నామెను రాజసేవకులు దొంగనెంచి శిక్షింతురు. అప్పుడామె తుళ్ళిపాటు నోం దగలదు. ఆహా! యీఉపాయముచే నా రెంపుపిట్టలు ? కేవలలో పడును. పిల్లనియండు మంజరి చారుమతియే రక్షించుకొని యేమరుపాటున నున్నది. యిదిగో వీరిట్టులే వచ్చుచున్నారు వీనికి విషముగల మిఠాయి యొండ నిచ్చితినేని వీడా చారుమతి గతియందే మరణించ గలడు. నాథర్తకూడ ఊరలేదు. ఇదియే మంచిసమయము.

రాముడు ప్రవేశించును

రాము—అమ్మా ఆపెద్దామ్మేది ?

మాలతి—రామా యిటురా

రాముడు వచ్చును.

మాలతి—నీకు మిఠాయి కావలయునా

రాముడు—ఊఁ (యని తలనూపును.)

మాలతి—ఇదిగో యీమిఠాయి తిను [విషముగల మిఠాయి చేతియందు పెట్టును. వాడుతినును.]

రాము—అబ్బా ఛా చేదుగా ఉంది. అని యటనుండి వెడలి (పోయి చారుమతి గదియందు పడి మరణించును)

చారు—(ప్రవేశించి) యేమి ! రాముడింతవర కెప్పుడు నిద్రిం చియుండలేదు. పాఠశాలకు బోవు వేళకావచ్చినది. కావున తప్పక లేపవలయును. రామా! రామా !

రాము—(పలుకడు)

చారు—ఏమి ఎన్ని పిలచినను పలుకకుండ నున్నాడు. (దగ్గరకు చేరి రాముని శరీరముపై చేయివైచి) ఆహా ! ఏమి వీని శరీరము

మంచువలె నింతచల్లగా నున్నది. (ముక్కువద్ద చెయ్యిపెట్టి) ఓహో యేమి శ్వాసకూడ వచ్చుచున్నట్లు కనుపించదు. అయ్యో! యేమి నేడీతని ముఖమింత వికృతముగా కనుపించుచున్నది. రామా రామా యేల పలుకవు? అయ్యో యిక పలుకట యేమి. యీతడు మరణించి యుండునోపు. కటకటా! నాపాత్మురాలకు నేట ప్రవేశించినను కష్టములే కలుగుచున్నవి కదా. అక్కటా! నామందదృష్టమేమందును? నాపిల్లలు లేకపోయినను యీరాముడే నన్ను అమ్మా! అమ్మా! యని పిలచి యెంతమమకారము చూపువాడు. అయ్యో నేటితో నాకును యీతనికిని ఋణము లరినదిగదా, కటకటా యెట్లు మరల సాధ్వియ తల్లియగు మంజరి ముఖముచూడగలను. (యేడ్చును)

మంజరి ప్రవేశము

మంజరి—(తనలో) నేడు చారుమతి బేలవలె యిట్లేడ్చుటకు కారణమేమయి యుండునోపు. తప్పిపోయిన పిల్లలకై దృష్టి సారినదా. లేక భర్తకై యేడ్చుచున్నదా? కాదు కాదు యీమధ్య నామె యిట్లెన్నడు యేడ్చియుండలేదు. ఏమి చెపుదునా? నాయెడమ కన్నదరుచున్నది. దీనానాథా! యేకష్టములు రాకుండ నన్ను కాపాడుము. (మంజరి చారుమతి గది ప్రవేశించి) అమ్మా చారుమతి! యేలయిట్లా క్రందనము చేసెదవు. కష్టములెన్నటికిని కలకాలము కాపురముండవు కదా. పిల్లవాడగు నారాముని మోము చూచియైన నూరడిల్లుము,

చారు—హా! యింకెక్కడి రాముడు? రాముని నాపొట్టపెట్టుకొంటిని.

మంజరి—(రాముని పైబడి) హా! అనుంగు పుత్రా! నన్నీదుఃఖసముద్రమునందుంచి తాతను జూడపోయితివా? (తండ్రీ!) యని యేడ్చును.

మాలతి ప్రవేశము

మాలతి—యేమి దారుణము? యింతవర కాడుకొనుచున్న

రాముడేల చావవలయును. ఇంతకును దుర్మార్గురాలగు నాచారుమతి ధనాశనే చేసి యుండనోపు సేవకా! తత్క్షణముపోయి రాణిగారి కీ వార్త తెలియచేయుము

సేవకుడు—చిత్తము.

నిష్క్రమించును

తెరపడును.

(ప్రవేశము యిద్దరు పౌరులు)

సోమేశ్వరశాస్త్రి రామావధాన్లు.

సోమే—ఒరేయి రామావధాన్లు ? చూచేవి! రా ! అదృష్టమంటే ఆకురాల్చిడిదిరా.

ఏమూలనుంచి వచ్చాడో కాని సక్క త్రోవతొక్కవచ్చాడు రాజ యూడు. ఏమిటి మనమెప్పుడు ఏదోశ్రార్ధాలు పెట్టించడంపెండాకూళ్ళు తినడంగానీ, ఏనీ, మనకెప్పుడైనా ఆగతిపట్టిందా.

రామ—పత్తం. ఎవడెంత పూర్వజన్మలో చేసుకొంటూ వాడికంత యీజన్మలో కలుగుతుంది. మనవాళ్ళెందరుమనపూర్వజన్మ లోశ్రార్ధాలుపెట్టి చారు మనము వాళ్ళకెట్టిస్తున్నాము. మళ్ళీజన్మ లోమనకివాళ్ళుపెతారు ఇంతే.

సోమ—ఏడిశావు ! అప్రాచ్యుడా! మనము మళ్ళీ వీళ్ళ శ్రా ర్ధాలుపెట్టాలనే పెట్టిస్తున్నానా యేమిటి? ఓరి వెర్రిబద్దమ్మా! అపరక ర్మఎపుడు నీచేతిలో పడ్డానరే ఉన్నది లేనట్టు లేనిదివున్నట్టు క్రియకిమా త్రము అబ్బోయీ బ్రాహ్మణుడు మాబాగా మంత్రము చెపుతాడ నుకోడానికి మాలమాదిగ యీంచిర చచ్చురవాళ్ళకి సహితము 4, 5 సార్లు „ఉపవీతి„ఉపవీతి" అనేస్తాను. ఆదెబ్బతోటి నాకంతామంత్రము చెప్తున్నానని వాళ్ళనుకుంటారు. అరటికాయలువిస్తరాకులు యీవే శకుదిరాయికాయిరదా నేను సంతోషిస్తాను.

రాము—అందరికీ ఉపవీతి చెప్పితే వాళ్ళకెబంధ్యాలేవి.

సోమే—వేపకాయంత వెర్రి అందరికీ ఉంటుదన్నమాట యదార్ధము. చూడు యీరోజుల్లో అందరుకూడా కోమటిబేమ్మలు తెలగాబేమ్మలుకమ్మబేమ్మలు కాపుబేమ్మలు పల్లెబేమ్మలు బోగంబేమ్మలు అంటూ దెబ్బలాడుకుంటున్నారు వాళ్ళందఱికి యీసంగతి చెప్పకపోతే ఓరీ బాపనోడా తవ్విడు బియ్యం పట్టుకుపోయి ధంజంమాట సెప్పావుగావే మిరా అని తన్నారు. చూడు మహాకవిపమన్నట్లో

"ఎప్పటి కప్పటి ప్రస్తుత
మప్పటికామాటలాడ యన్యులమనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ."

రాము—నువ్వు ధన్యుడవేకాని యింతకీ మనరాజుగారి పట్టాభిషేకమట. యీవేళ వెడితే నాలుగుడబ్బులు దొరుకుతాయిపద.

తెరలో

ఇందుమూలంగా సమస్తమైన పజలకు తెలియసేసే దేమనగా కనకసేనుడుగారు సదిని యీడాబ్బినందుకు ఆరిశక్తికి మెచ్చుకొని మంత్రిగారి పతిజ్ఞప్రకారము యీయేల పట్టాభిషేకం కర్తరుగనుక ప్రజలందరు రావల్సిందోహోయి.

(డప్పుకొట్టుచు నిష్క్రమించును.)

సోమే—భేష్! ఇవేళ కుండలాలు ధరించుకోవాలి. ధంజాలుతో మాలి పాతశాలువా పయికి తీయాలి. చాలాపనుంది. ఏమైనా ఓకాసు సొమ్ము సంపాదించాలి పదపద.

[నిష్క్రమింతురు.]

ద్వితీయరంగము.

ప్రవేశము కనకసేనుడు సుమంత్రుడు వీరసేనుడు మహామ్మదు.

కనక—సచివాగ్రణీ! సుమంత్రా! నేడు విచారణచేయవలసిన నేరమెద్దియో సవిస్తరముగా తెలియచేయుము.

సుమం—ప్రభూ కనకసేనా! విజయపాలుని కుమారుని చారుమతియను దాసి ధనలోభమున విషమిచ్చి చంపినది. నేడు దేవరయెదుట దానిని విచారించవలయును.

కనక—కానిమ్ము.

సుమంత్రుడు—వీరసేనా! కాగితములనిట తెమ్ము (కాగితములు చూచి తలయూపి) మహమ్మద్! మంజరిని ప్రవేశపెట్టుము.

మహ—మంజరీబీబీ! మంజరీ బీబీ! (విషాదమున మంజరి ప్రవేశించును.)

మహ—లోపల్కి నడుతల్లీ. మన్కీ-యీ యేల యిసారణ సేస్తారు.

సుమం—వీరాసేనా! ప్రమాణము చేయించుము.

వీర సేను—దేవుని యెదుట ప్రమాణము చేసి

మం—దేవుని యెదుట ప్రమాణము చేసి

వీర—నిజము చెపుతాను.

మం—అట్లనును

వీర—అబద్ధము చెప్పను

మం—అబద్ధము చెప్పను.

సుమం—అమ్మ నీ పేరేమి.

మం—మంజరి.

సుమం—భర్త.

మం—విజయపాలుడు.

సుమం—నీవయస్సు.

మం—ఇరువదియైదు.

సుమం—ఎన్నిగంటలకు నీకుమారునకు విషమిచ్చినది దాసి.

మం—అయ్యా! దాసి విషమిచ్చుట నే చూడలేదు. రాత్రి 8 గంటలకు నాకుమారుడు మరణించెను. వానిని వైద్యాలయమున కప్పుడే తీసుకొనిపోయిరి.

సుమం—దాసి యేవిషమిచ్చినదని నీకెవరు చెప్పిరి.

మం—నాసవతి మాలతి చూచినది.

కన మీ యింటియందెంతకాలమునుండి యీ దాసి పని చేయుచున్నది.

మం—సుమారొక వత్సరమునుండి.

కన.—ఎప్పుడయిన నీబిడ్డనేమయిన నీమె కసరుచుండెడిదా.

మంజరి—లేదు.

కనక—సుమంత్రా! మాలతిని బిలువుము.

మహమద్—మాలతీ! మాలతీ!

మాలతి ప్రవేశించును.

సుమం—ప్రమాణముచేయుము.

విజయ—దేవునియెదుట ప్రమాణముచేసి నిజముచెపుతాను అబద్ధముచెప్పను.

మాలతి—[అట్లనును.]

సుమం—పేరు.

మాలతి—మాలతి.

సుమం—భర్తపేరు.

మాలతి—విజయపాలుడు.

సుమం—వయస్సు ?

మాలతి—యిరువది.

సుమం—నీకెందరుపిల్లలు ?

మాలతి—యిద్దరు.

కనక—నీపిల్లలుయీమెకుమారుడుకలసియే భోజనముచేతురా?

మాలతి—లేదు.

కనక—యీమెకుమారునికి యెవరు విషమిచ్చిరి ?

మాలతి—చారుమతియను దాసి.

కనక—ఆమెవిషమిచ్చుట నీవుచూచితివా ?

మాలతి—చూడలేదు.

కనక—అట్లైన నీకెట్లు తెలిసినది.

మాలతి—రామావధానియను బ్రాహ్మణుడు చూచి చెప్పి నాడు.

కనక—నిదర్శనములేమైన దొరకినవా ?

మాలతి—ఆ దొరికినవి.

కనక—ఏమిటి ?

మాలతి—నేను వెళ్ళిచూచుసరికి కుర్రవాడు దొంగలుకక్కు చున్నాడు. చేతమిఠాయుండకలదు.

కనక—మిఠాయిలో విషముకలదేమో పరీక్షించితివా ?

మాలతి—ఆ.

కనక—ఆదాసిఫీని కేల విషము పెట్టవలయును ?

మాలతి—ధనలోభమున.

కనక—కుర్రవానినిజంపిన ధనమెట్లువచ్చును ?

మాలతి—మేసియాభరణములు తీసుకొనును.

కనక—ఏమైనపోయినవా ?

మాలతి—పోయినవి. వస్తువులన్నియు నీమెపెట్టియందు కనుగొనబడినవి.

కనక—ఎవరుచూచిరి ?

మాలతి—నేను.

కనక—దొంగ యెవ్వటికైన వస్తువులతనపెట్టె యిందేయుంచుకొను నమ్మకమున్నదానికు ?

మాలతి—ఆమె దొంగిలించినట్లెవరికి తెలియును. నమ్మకముగానుండుటచే నీమెనెవ్వరు అనుమానించజాలరు. అందుచేనీమె తనపెట్టియందే వానిని దాచియుండనోపు

కనక—(పెదవివిరచి) సరే పొమ్మా. రామావధానినిపిలువుము.

రామావధాని ప్రవేశించును.

సుమం—ప్రమాణము చేయుమను.

వీర—దేవునియెదుట

రామ—దేవునియెగుట

వీర—ప్రమాణము చేసి

రామ—ప్రమాణముచేసి

వీర—నిజము చెప్పుతాను

రామ—నిజము చెప్పుతాను.

వీర—అబద్ధము చెప్పను

రామ—అబద్ధము చెప్పను.

సుమం—పేరు

రామ—శ్రాద్ధాల రామావధాని.

మహా—అరేశాద్దాలబామ్మణ సాచ్చానికివచ్చాడు.

సుమం—వృత్తి ?

రామ—అయ్యా! నాకొక్కవృత్తి అని యేలాచెప్పగలను. ముష్టెత్తుకోడంఒటి,. శ్రాద్దాపెట్టించడం రెండు.

మహా—దొంగసాచ్చకాల్కిమూడు.

రామా—ఛీ దుర్మార్గుడా. యీమధ్యని దొంగసాక్ష్యాలు ఎప్పుడూ చెప్పటంలేదు. ఏదో కోరడంచేతవచ్చును.

కనక—నీవెప్పుడైన విజయపాలునింటికి విందుకు పోవుచుం దువా ?

రామా—“భవతి బిక్షాందేహి” అనటానికి వెడతాను.

కనక—మంజరీమాలతుల కొండొరుల్పై యెట్టిప్రేమగలదు?

రామా—సహజముగా సవతులకుండవలసిన ప్రేమ.

కనక—సరే నిన్నటిదినమున నీవెన్నిగంటలకు విజయపాలుని యింటికి పోయినావు ?

రామా—సరిగా పది న్నరకు.

కనక—అప్పుడీకుర్రవాడు నీకగపడినాడా ?

రామా—అగపడకే నాదగ్గరకుకూడావచ్చాడు.

కనక—ఏలావున్నాడు.

రామా—మామూలుగానే వున్నాడు.

కనక—అయితే ! చారుమతి మిఠాయుండకుర్రవాడికి యివ్వ డం చూచావానువ్వు.

రామా—ఆ నాకళ్ళారాచూచాను.

కనక—అప్పుడెవ్వరితోనైనా చెప్పావా ?

రామా—మాలతిగారితోటి చెప్పాను.

కనక—మిఠాయిలో విషమున్నదని నీకప్పుడు తెలుసునా ?

రామా—తెలియదు.

కనక—అయితేదేమెందుకు చెప్పావు ?

రామా—తరువాత చెప్పాను. యింతట్లో చచ్చాడుచచ్చాడు అనేసరికి యిదుమూలంగానే చచ్చాడని వెళ్ళిచెప్పేశాను.

కనక—సరే. సుమంత్రా! వీనిసాక్ష్యము వింటిమిక దా. ముద్దాయియగు చారుమతిని పిలువనంపుము.

చారుమతి ప్రవేశించును.

సుమం—పేరు

చారు—చారుమతి.

భర్త పేరు—చెప్పను.

సుమం—ఊరు

చారు—చెప్పస్థితిలో లేను.

కనక—నీవు విజయపాలుని కుమారుని చంపినట్లనేక నిదర్శనములు కనబడుచున్నవి. ఒకటి వానినగలు నీపెట్టెయందుండుట. రెండు నీవు విషముగల మిఠాయియుంచెను పిల్లవానికిచ్చుచున్నప్పుడు రామావధానిచూచి మాలతితో చెప్పినాడు నీవేమైన చెప్పుకొనదలంచినయెడల చెప్పుకొనుము.

చారు—(స్వగత) ఆహా! యేమి యీమోసదోనైపుణి! యీతడు నిజముగా నాకుమారుడగు కనకసేనుని బోలియున్నది. వీనిని జూచినప్పటినుండియు యీతడే కనకసేనుడాయని మనస్సున సందియముగలుగుచున్నది. మనకు యేల యీభ్రాంతి? నాకుమారుడప్పుడే వధింపబడినాడు. అతడు రాజుకూడయగునని యేనా నీయాశయము. (ప్రకాశ) ప్రభూ! నేనాతనికి మిఠాయినీయలేదు. అప్పటికి నేను నాదుఃఖచరిత్రమును దలంచుకొనుచు గదియందుపవ్వళించియుంటి యింకేమియునెరుంగ.

కనక—(స్వగత) ఈమె సరిగానాతల్లినిబోలియున్నది. కాదు కాదు. నాతల్లియిట్టి బాలఘాతకురాలుకాదు. (ప్రకాశ) అట్లైన యెవ్వరుచంపిరందువు?

చారు—నేనేమిచెప్పగలను. దైవమేయెరుంగు.

కనక—కొంచెమయిన ననుమానములేదా.

చారు — లేదు.

[వైద్యుడు రామునితో ప్రవేశించును.]

వైద్యుడు—ప్రభూ ! యీతడుబ్రతికినాడు. దేవరవీనిని విచారింపవచ్చునని త్వరితముగానిటకు తోడ్తెచ్చితి.

కనక—సరే. అబ్బాయీ నువ్వునిన్న మిఠాయితిన్నావా ?

రాము వద్దు. వెధవమిఠాయి.

కనక—మిఠాయి యెవరెట్టారు. చారుమతేనా ?

రాము — ఛీ చాలుమతియెప్పుడూ తియ్యమిఠాయే వెడుతుంది.

కనక—మరియెవరు పెట్టినారు ?

రాము—చిన్నమ్మ.

(మాలతిపోబోవును.)

కనక—మాలతీ ! ఆగుము. అన్యాయముగానీమెపై నీలానిందమోపజూచితివా ? సచివాగ్రణీ సుమంత్రీ ! వేరుసాక్ష్యమేల. ఈతని మాటలవలన నేనిజము ధృడపడుచున్నది. కావున నీమెను కారాగారమునుంచుము.

(మాలతిని తీసుకొనిపోవుదురు.)

కనక—అమ్మా ! చారుమతీ! నిందనుండి విముక్తురాలవయితివి. నీనిజవృత్తాంతమును చెప్పితివేని నీకేమైనసహాయము చేయగలుగుదును.

చారు—నాజీవితచరిత్రము నేలదాచవలయు. రాజా వినుము. నేపాండ్యదేశాధిపుడగు నుదయసేనుని భార్యను. క్రూరసేనుడు తనఅన్న ఉదయసేనునిజంపి నన్నవమానపరుపదలంచుటచే నేయరణ్యమునకు బోయి యెట్టులో వీనిగృహమునుచేరితిని. నాఅనుంగుబిడ్డలగు కాకనకసేనుల నాతడుజంపించెను. నాపిల్లలునన్నువీడిపోయిరి. (దుఃఖించును)

కనక—హాతల్లీ ! చారుమతీ (తల్లిపాదములపై బడును.)

చారు—హాకుమారా ! కనకసేనా (కౌగిలించుకొనును)

కనకసేనుడు కొంతసేపుండి.]

చారు—అబ్బాయీ ! కనకసేనా ! తలారులుమిమ్ము ఖండించలేదా!

కనక—మమ్మువిడిచిపుచ్చిరి.

చారు—తార యేది ?

కనక—ఆమెదొకదారి నాదొకదారియయినది. ఆమెను వెదకించుచున్నాను. ఆమెకొసపడగలదు. సచివాగ్రణీ సుమంత్రా! నేపాండ్య దేశాధీశుని పుత్రుడ. కావున నారాజ్యమును నేనుగైకొనవలయు. తత్క్షణము భ్రాతృఘాతకుడగు నాక్రూరసేనునిపై దండెత్తిపోవువాడ సేనలనాయత్తపరచుము.

సుమం—చిత్తము. (నిష్క్రమింతురు.)

తెరపడును.

ప్రవేశము-వీరయ్య రామయ్య.

రామయ్య—చూశావురా, వీరయ్య ! నేనప్పుడన్నట్లు యిప్పటికి క్రూరసేనుడి పాపముబద్దలయింది. కనకసేనుడి అదృష్టంఫలించింది,

వీరయ్య—అయితేక్రూరసేనుడు కనకసేనుడు యుద్ధంచేశాడు.

రామయ్య—అబ్బే ప్రజలంతా యెదురుతిరిగడం చంపదలచుకొన్న అన్నకుమారుడేమళ్ళీ తననుచంపడానికి రావడంచూచి క్రూరసేనుడు ఆత్మహత్యచేసుకొన్నాడు.

వీరయ్య - మంచిబాగానే చచ్చాడు. మళ్ళీమళ్ళీచావకుండా.

రామ—చూశావా ? దైవఘటనపోయిన తారకూడా విజయసేనుడుతోటియీవాళకే యిక్కడికివచ్చింది. దేవుడు యీలాగకూరుస్తాడు.

వీర—అవును. నిజమే. మళ్ళీమనకెంత న్యాయందొరుకుతుంది.

రామ—నీకీవేళభోజనంకూడా దొరుకుతుంది. కాని క్రిందటిసారిలాగ చంద్రగ్రహిణికాని పట్టించకు.

వీర—ఏదోలఘుప్రుగా నేవేస్తా. పదపోదాము. ఇంతకీ యెన్నికష్టాలువచ్చినా న్యాయమేతుదకు నెగ్గుతుంది.

సంపూర్ణము.



అనుబంధములు.

వి. యస్. పి. రావుగారు వ్రాసినవి.

మంత్రి బుద్ధిసాగరుడు ప్రవేశించి పాడును.

1. కమాచ్-ఆది.

ఎటులోర్చు తరునో యీప్రజలకష్టముల్ రాజా
కనకకర్కోటసేనుడకట్టా క్రూరముగహింసించుప్రజల ॥ఎ॥
వర్ణింపగ అలవికాదు వినినవ్యధకలుగున్
పాపభీతిలేకయతడు ప్రజలన్ బాధించున్ ॥ఎ॥

2. కనకసేనుడు-తార.

అసావేరి-రూపక.

కనక——కనుమానాసోదరి కనులు బాష్పరుద్ధములు గా ॥క॥

ఎటులజేసె క్రూరసేను డేగతిమన మెందుబోదు ॥క॥

తార——క్రూరుడైన క్రూరసేను బారినుండిపాటితెచ్చి

దైవకృపవలనసె జీవంబులతో నుంటిమి ॥క్రూ॥

కనక——అకటకటా మనపజనని అనుపమానదుఃఖమందు

ఆహా! సోదరీ! యీవన మందునెటుల నేగుదము ॥అక॥

తార——అన్నపానాదులు లేక అల్లాడుచునుంటిమకట

యేమియును దోచదాయె యోచింపుము సోదరా ॥అ॥

3. అడవిలో-తార.

భాగేశ్వరి-ఆది.

ఆహా! ఎటులసైతునే ? నన్నవియోగము ॥ఆ॥

అడవిని నీరము తెత్తు ? సంకటకుబోయెనో

అధికదుఃఖమది జనించె ? అన్నవేళకు రామిగ ॥ఆ॥

ఈభాకరఘూకసూకరకరాళవ్యాళాస్వితభయాకులగహగభా.

ఈవిచారాతిశయమున్న రిగిమిగి గంభునక

ఎచటికేగె నా సోదరు

డేమిసేతు నేనిటగ ॥ఆహా॥

షరా:——రెండవకూర్పున జాలననుబంధములు చేర్చబడును. అవకాశము లేమింజేసి యెక్కువపాటలు చేర్పలేదు.

శ్రీ చింతామణిముద్రాక్షరశాల:——రాజమండ్రి.

పూర్వకవుల పద్యకావ్యములు.

శాంకవిజయము	1	0
ప్రభావతీ ప్రద్యుమ్నము	1	0
ల్హణీయము	1	0
మొల్ల రామాయణము	1	0
చంపూ రామాయణము	1	0
వైజయంతీవిలాసము	1	0
విజయవిలాసము	0	12
శృంగారనైషధము	1	0
పారిజాతాపహరణము	0	12

జొన్నలగడ్డ వేంకట రాధాకృష్ణయ్యగారి గ్రంథములు

1.	మోహినీమనోరమ ౧౩౨ పుటలు	1	0
2.	అరేబియన్ నైట్సు ౧భాగం ౨౫౬ పుటలు	1	8
	[2, 3 భాగములు తయారగుచున్నవి]		
3.	నిరూపకుడు- దొంగ ౧౨౦ పుటలు	1	0
4.	చోరాగ్రేసర చక్రవర్తి (అచ్చగుచున్నది)	1	0
5.	నవీన కథామంజరి- చిన్నకథల సంపుటము	1	12
6.	మాలతీ వసంతులు (చిన్నకథ)	0	4
7.	మనోరంజని „	0	4

మావద్ద లభించు యితర గ్రంథములు

అహల్య	1	4
భయంకర నారీపిశాచి 5వ కూర్పు	1	0
ఎడ్డీపోలో 2వ కూర్పు	1	0

చతురిక	1	0
పాతాళగృహము	1	0
దొంగరాముడు	0	10
ప్రతాపదార్జన్యము 2వ కూర్పు	1	0
సరోజిని	1	0
కాళిదాసు చి॥ల॥	1	4
సురానంద	1	0
వలపులరాణి	1	0
సోనారాణి	1	0
టోపీదాసు	0	6
గజదొంగ	1	0
సతీసర్దర్బా	1	0
ప్రణయమహిమ	1	0
చిత్రలేఖ	0	10
ద్రోణప్రతిజ్ఞ	0	12
భయంకరబడాచోర్	1	0
నర్తనశాల	1	4
సాత్రాజితీయము బా॥ల॥	1	0

ఇంకను జ్యోతిష వైద్య గ్రంథములు, నవలలు, నాటకములు, ప్రబంధములు మావద్ద దొరకును.

వలయువారు:—

జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్య.
'వసంతా' బుక్కుడిపో: రాజమండ్రి,
తూర్పుగోదావరి.